ప్రజల కోసం.. ప్రకృతి కోసం.. సామాన్యుని గొంతుకగా.. సామాజిక సమరంగా..

# ధర్మఘంటి

TELTEL/2012/47103

జాతీయ తెలుగు దిన పత్రిక

నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 300 | ఎడిటర్ : మేడే శాంతికుమార్ | సోమవారం 26 జనవరి 2026 | పేజీలు : 12 | వెల : 3

Circulated by: Nalgonda, Hyderabad, Warangal, Ranga Reddy, Medak, Khammam, Adilabad, Nizamabad, Mahabub Nagar, Karimnagar

## సరికొత్త రికార్డుల దిశగా దూసుకెళుతున్న వెండి!

వెండి ధరలు దూసుకెళుతున్నాయి. పెట్టుబడిదారుల ఆసక్తిని ఆకర్షిస్తూ ఈ తెల్లని లోహం సరికొత్త రికార్డులను తాకుతోంది. ఈ జనవరి నెలలోనే ఇప్పటివరకు 22 శాతం మేర వెండి ధర పెరిగింది. ప్రధాన పెట్టుబడి సాధనాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తోంది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ. 3 లక్షల మైలురాయికి అత్యంత చేరువలో ఉంది.గత శుక్రవారం ఎంసీఎక్స్‌లో కిలో వెండి ధర రూ. 2,87,762 వద్ద ముగిసింది.






## రాజ్యాంగమే జాతీయ స్ఫూర్తి, దేశ ఐక్యతకు పునాది

- 77వ రిపబ్లిక్ డే సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- దేశ ప్రజలమైన మనం స్వదేశంలో, విదేశాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకోబోతున్నామని
- నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ వంటి అంశాలనూ రిపబ్లిక్ డే పరేడ్‌లో హైలైట్ కానున్నాయి.



## దిల్లీలో 77వ రిపబ్లిక్ డే పరేడ్‌కు సర్వం సిద్ధం

- పూర్ణ స్వరాజ్ నుంచి గణతంత్రం వరకు
- భారత్ మహాప్రస్థానం ఇదే!
- ముఖ్య అతిథులుగా విచ్చేయనున్న 10వేల మంది
- 2500 మంది కళా ప్రదర్శనలకు రంగం సిద్ధం- తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో ఆర్మీ విన్యాసాలు

## నోటిఫికేషన్‌కు ముందే పోరు

## నువ్వా నేనా అంటున్న పార్టీలు

- నోటిఫికేషన్‌కు ముందే పురపోరుకు సిద్ధమైన కాంగ్రెస్, బీఆర్ఎస్
- పుర పోరులో గెలుపు తమదనే ధీమా వ్యక్తం చేస్తున్న పార్టీలు
- గత 10 ఏళ్లలో చేయని అభివృద్ధిని 2 సంవత్సరాల్లోనే చేసామన్న కాంగ్రెస్
- మున్సిపాలిటీ, కార్పోరేషన్‌కి సీనియర్ నాయకుడికి ఇన్‌ఛార్జిగా బాధ్యతలు
- వార్డుకు 5 లేదా ఆరుగురు అభ్యర్థులు



రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు పార్టీలన్నీ సిద్ధమవుతున్నాయి. ప్రత్యర్థి పార్టీలను ఎలా మట్టుబెట్టాలో ప్రణాళికలు రచిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ, అభిప్రాయాలు సేకరిస్తున్నాయి. గెలుపు గుర్రాల ఎంపికను చేపట్టేందుకు పార్టీలోని సీనియర్ నేతలకు బాధ్యతలను అప్పగిస్తున్నాయి. పుర పోరులో అన్నింటా గెలుపు తమదేనంటూ ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే పురపోరుకు పార్టీలన్నీ సిద్ధమయ్యాయి. తప్పకుండా అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని విజయ బావుటా ఎగరేస్తామని ధీమా వ్యక్తం - మిగతా3లో



## కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని దోచుకున్నారు

- "దోచుకున్నది పంచుకోవడంలో ఏర్పడిన విభేదాల కారణంగానే కేసీఆర్ కుటుంబం విచ్ఛిన్నమైంది
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ డూప్ ఫైట్లు నిర్వహించుకుంటున్నాయి
- సింగరేణి సంస్థను గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటోంది


## జాగృతి పార్టీలో చేరండి..

- జాగృతిలో చేరితే మంచి పోస్ట్ ఇస్తా
- మహేశ్ గౌడ్‌కు కవిత ఆఫర్ కాంగ్రెస్ ఓడిపోయే పార్టీ
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- రానున్న ఎన్నికల్లో జాగృతి గెలువబోతుంది
- తనను బద్నాం చేసే పనిలో మహేశ్ గౌడ్ ఉన్నారు
- తాను కాంగ్రెస్‌లో చేరతానని మహేశ్ కుమార్ గౌడ్‌కు కల వచ్చిందా?



## కుటుంబ బంధాలే దేశానికి పునాది

- మోదీని ఆకట్టుకున్న యూఏఈ 'ఇయర్ ఆఫ్ ద ఫ్యామిలీ' కాన్సెప్ట్
- యూఏఈ 'ఫ్యామిలీ ఇయర్' కార్యక్రమాన్ని ప్రశంసించిన ప్రధాని మోదీ
- ఇది భారత కుటుంబ వ్యవస్థతో సమానమని వ్యాఖ్య
- మన్ కీ బాత్‌లో గుజరాత్‌లోని చందంకి గ్రామ ప్రస్తావన
- గ్రామంలోని సామూహిక వంటగది వల్లే ఇళ్లలో వంట చేయరని వెల్లడి



## సింగరేణి స్కామ్‌లో సీఎం రేవంత్ సూత్రధారి

- హరీశ్ రావు సంచలన ఆరోపణలు
- సింగరేణిలో భారీ అవినీతి జరిగిందన్న హరీశ్ రావు
- సీఎం రేవంత్ సూత్రధారని, ఆయన బావమరిది లబ్ధిదారుడు
- సైట్ విజిట్ సర్టిఫికెట్ టెండర్లను రద్దు చేసి, సీబీఐ విచారణ జరపాలి
- సింగరేణి లాభాలను దాచిపెట్టి కార్మికుల బోనస్ తగ్గించారని విమర్శ
- అవినీతిపై కేంద్రం మౌనం వీడాలని, బీజేపీ-కాంగ్రెస్ కుమ్మక్కయ్యాయి
- సైట్ విజిట్ రూల్ పెట్టిన టెండర్లన్నీ రద్దు చేయాలి: హరీశ్ రావు
- ఆ నిబంధన తొలి లబ్దిదారు సృజన్ రెడ్డి అని ఆరోపణ
- బొగ్గు స్కాం బయటపెట్టినందుకు తమపై బురద జల్లుతున్నారు



హైదరాబాద్

సింగరేణి కాలరీస్‌లో భారీ అవినీతి జరిగిందని, దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధనతో జారీ చేసిన టెండర్లన్నింటినీ తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ కుంభకోణంపై జ్యుడీషియల్ లేదా సీబీఐ విచారణ జరపాలని కోరారు. ఈ కుంభకోణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సూత్రధారి అని, ఆయన బావమరిది సృజన్ రెడ్డి ప్రధాన లబ్ధిదారుడని హరీశ్ రావు ఆరోపించారు. నైనీ టెండర్‌ను రద్దు చేయడమే ఇందులో తీవ్ర అక్రమాలు జరిగాయనడానికి నిదర్శనమని అన్నారు. సీఎంకు సన్నిహితులైన కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చేందుకే టెండర్ నిబంధనలను మార్చారని విమర్శించారు. జనవరి 2025లో ఎలాంటి సైట్ విజిట్ నిబంధన లేకుండా అంచనా వ్యయం - మిగతా3లో



## 2026 పోల్స్ కేవలం ఎన్నికలు కాదు

- ప్రజాస్వామ్య యుద్ధం : టీవీకే విజయ్
- మహాబలిపురంలో టీవీకే విజయ్ పార్టీ మీటింగ్
- అధికార పార్టీపై కీలక వ్యాఖ్యలు చేసిన విజయ్



## 'ఓటర్ల దినోత్సవమే నాటకం

- ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న ఈసీ'
- మమత తీవ్ర విమర్శలు
- జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల కమిషన్‌పై మమతా ఫైర్
- బీజేపీ తరపున పనిచేస్తున్న ఈసీ అంటూ ఘాటు ఆరోపణలు
- ప్రతిపక్షాలను బుల్డోజ్ చేస్తూ ప్రజాస్వామ్య పునాదులు ధ్వంసం చేస్తున్నారన్న వ్యాఖ్యలు

## జన సంద్రంగా మేడారం

### సమ్మక్క-సారలమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు

- ఆదివారం సెలవు కావడంతో భారీగా తరలివచ్చిన భక్తులు
- సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలకు తాళాలు వేసిన అధికారులు
- గద్దెల బయట నుంచే మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు
- నీరు కలుషితం కాకుండా క్లోరినేషన్



మేడారం

మేడారం మహాజాతరకు భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఈ నెల 28 నుంచి జాతర ఘనంగా ప్రారంభం అవుతుండటంతో గద్దెలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇవాళ ఆదివారం కావడంతో ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో భక్తులు భారీగా తరలి వస్తున్నారు. జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించి వన దేవతలకు చీర, సారె, పసుపు, కుంకుమలు సమర్పించి బంగారం మొక్కులు చెల్లించుకుంటున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలోనే కాకుండా అడవుల్లో మేకలు, కోళ్లను కోసుకొని చెట్ల కింద విడిది ఏర్పాటు - మిగతా3లో

ధర్మఘంట

## సంపాదకీయం

# ఇండియా ఆపరేషన్ సముద్ర

చంద్రుడి గుట్టు మట్లు తెలుసుకుంది. సూర్యుడి మీద కూడా ప్రయోగాలు చేస్తోంది. అంతరిక్షంలో భారతీయ జెండాలు రెపరెపలాడించింది. నింగి, నేల, అంతరిక్షం.. ఇలా మూడు విభాగాలలో భారత్ తన సత్తాను చూపించింది. ఇకపై నీటిలో కూడా తన సామర్థ్యాన్ని నిరూపించుకోబోతోంది. అంతరిక్ష ప్రయోగాలతో ప్రపంచాన్ని మొత్తం తన వైపు తిప్పుకున్న భారత్.. ఇప్పుడు సముద్రంలో కూడా ప్రయోగాలను మొదలు పెట్టబోతోంది. ఎందుకంటే సముద్రంలో విపరీతమైన ఖనిజాలు.. విలువైన నిక్షేపాలు ఉన్నాయి. ఆ విలువైన నిక్షేపాలను గనుక బయటికి తీస్తే భారత ఆర్థిక ముఖ చిత్రం పూర్తిగా మారిపోతుంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో అతి త్వరలోనే సముద్రయాన్ ప్రాజెక్టుతో సముద్రపు లోపల ఉన్న రహస్యాలను తెలుసుకునేందుకు కీలక ప్రయోగం చేపట్టనుంది.. రెండేళ్ల క్రితమే సముద్రయాన్ ప్రాజెక్టును ఇస్రో అనౌన్స్ చేసింది.. అందుకోసం ప్రత్యేక సబ్ మెరైన్ ను రూపొందించింది. సముద్రయాన్ మిషన్ అనే ప్రయోగం ద్వారా మహా సముద్రాల అన్వేషణలో భాగంగా సముద్రాల లోపల ఉన్న ఖనిజ సంపదను అన్వేషించడానికి భారత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఇస్రో శాస్త్రవేత్తలు మరో అడుగు ముందుకు వేసి మహా సముద్రాలలో ఉన్న ఖనిజ సంపదను కనుగొనేందుకు మత్స్య 6000 అనే సబ్ మెర్సిబుల్ మిషన్ ద్వారా చెన్నై తీరంలోని 5 వేల మీటర్ల లోతులో ప్రయోగాత్మక ప్రయోగాలు చేపట్టారు. ఆ తర్వాత మరింత లోతులో పరిశోధనలు చేపట్టనుంది. మన దేశ పరిశోధకులు సముద్రయాన్ ప్రయోగాన్ని మొదలుపెట్టారు. ఈ ప్రయోగంలో భాగంగా చెన్నై ఆధ్వర్యంలో నాలుగో తరం సబ్ మెరైన్ మత్స్య 600 ను మే నెలలో సముద్ర జలాల్లోకి ప్రవేశపెడతారు. డీప్ ఓషియన్ మిషన్ లో భాగంగా ఈ సబ్ మెరైన్ ను రూపొందించారు. 500 మీటర్ల లోతు వరకు ముగ్గురు ఆక్వా నాట్స్ ఇందులో ప్రయాణిస్తారు. ఒకవేళ కనుక ఈ ప్రయోగం విజయవంతం అయితే అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, జపాన్ సరసన భారత్ నిలుస్తుంది. సముద్ర జలాల్లో విలువైన నిక్షేపాలతో పాటు, అరుదైన ఖనిజాలు కూడా ఉన్నాయి. కాకపోతే వీటిని అన్వేషించడం అంత సులువు కాదు. సముద్ర అంతర్భాగంలో అత్యంత కఠినమైన వాతావరణం ఉంటుంది. సముద్రాలలో నిత్యం జలాలు ఆటుపోట్లకు గురవుతుంటాయి. అంతర్భాగంలో కూడా విపరీతమైన ఒత్తిడి ఉంటుంది. అలాంటప్పుడు అందులో ప్రయోగాలు చేయడం కత్తి మీద సాము లాంటిది. సబ్ మెరైన్ లు కూడా కొన్ని సందర్భాలలో ప్రమాదాలకు గురవుతుంటాయి. ఇన్ని ప్రతికూలతలు ఉన్నాయి కాబట్టి.. సముద్రంలో ప్రయోగాలు చేయడం అంత ఈజీ కాదు. సముద్ర గర్భంలో నిక్షేపాలను బయటకు తీస్తే.. వాటి ద్వారా ఎంతో విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. ప్రయోగం విజయవంతం అయితే 2026 లేదా 2027 చివరిలో మానవ సహిత సముద్రయాన్ ప్రాజెక్ట్ ను ఇస్రో జరుపనుంది. 28 టన్నులు బరువు కలిగిన మత్స్య 6000 అనే సబ్ మెరైన్ మిషన్ ద్వారా ఈ ప్రాజెక్ట్ ను జాతీయ మహా సముద్ర సాంకేతిక సంస్థ ద్వారా ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలాజీ రామకృష్ణన్ పర్యవేక్షణలో సముద్రయాన్ మిషన్ ను పూర్తి చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో మానవ సహిత గా ముగ్గురు శాస్త్రవేత్తలను ఎంపిక చేసి ఇందులో ప్రయాణించనున్నారు. అంతరిక్షంలో పరిశోధనలు చేపట్టే శాస్త్రవేత్తలను ఆస్ట్రోనాట్స్ గా పిలుస్తారు. సముద్రం లోపల పరిశోధనలు చేసే వాళ్లను ఆక్వానాట్స్ గా పిలుస్తారు. ఫ్రాన్స్ సహకారంతో భారత్ సముద్రయాన్ ప్రయోగాన్ని చేపడుతుంది. ఇందులో ముగ్గురు శాస్త్రవేత్తలు సబ్ మెరైన్ లో వెళ్లి పరిశోధన చేస్తారు. అందులో ఇద్దరు భారత కు చెందిన శాస్త్రవేత్తలు ఇప్పటికే పరిశోధనలు మొదలుపెట్టారు. వారిలో జితేంద్ర పాల్ సింగ్, రాజు రమేష్ లు ఇప్పటివరకు 5000 మీటర్ల లోతు వరకు డైవ్ చేసిన భారత్ రికార్డుగా ఈ ప్రయోగం ద్వారా సాధించారు. ఈ సబ్మెర్సిబుల్ 12 గంటల పాటు పనిచేస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో 96 గంటల వరకు కూడా సముద్రంలో ఉండే సామర్థ్యం కలిగి ఉంది. ప్రయోగం ద్వారా సముద్రంలో ఉన్న ఖనిజాలు, ఖనిజ సంపద, మినరల్స్, కోరల్స్ వంటి ఖనిజాలతో పాటుగా సముద్రంలో ఉన్న ఇసుకలో కూడా ఏతరహా ఖనిజాలు ఉన్నాయి.. వాటి ఉపయోగాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. ఈ తరహా ప్రయోగాలను ఇప్పటివరకు అమెరికా, రష్యా, ఫ్రాన్స్, జపాన్, చైనా లాంటి దేశాలు మాత్రమే చేశాయి.. ఇప్పుడు ఇస్రో కూడా ఈ దేశాల సరసన చేరనుంది. ఇస్రో శాస్త్రవేత్తలు ఈ ప్రయోగానికి సంబంధించిన పనుల్లో నిమగ్నమయ్యారు. దీంతో ఇస్రో ఒకవైపు గగన్ యాన్ ద్వారా అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపేందుకు సిద్ధమవుతూనే సముద్రం లోపల శాస్త్రవేత్తల ద్వారా అత్యంత క్లిష్టమైన కీలకమైన ప్రయోగ ప్రక్రియను పూర్తిచేసే దశలో ఉండటం గర్వకారణమని పలువురు పేర్కొంటున్నారు. ఫలితంగా భారత ఆర్థిక ముఖచిత్రం పూర్తిగా మారిపోతుంది. భారత్ అభివృద్ధి చెందిన దేశంలా కాకుండా.. అభివృద్ధి చెందిన దేశంగా రూపాంతరం చెందుతుంది. ఉపాధి కోసం మన దేశ యువత విదేశాలకు వెళ్లకుండా.. ఇక్కడే పనిచేసే పరిస్థితి ఏర్పడుతుంది.

# దేశభక్తిని పొందించిన జనగణమన

భారత జాతీయ గీతంగా జనగణమన 1911లోరవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన, మొదటిసారి పాడిన గీతాన్ని 1950 జనవరి 24న రాజ్యాంగ సభ స్వీకరించిన రోజు. జనగణమన భారత జాతీయగీతం. నోబెల్ బహుమతి గ్రహీత, రవీంద్రనాథ్ టాగోర్ రాసిన బెంగాలీ గీతం లోని మొదటి భాగం ఇది. భారత జాతీయగీతం సంస్కృత పద భూయిష్టమైన బెంగాలీ భాషలో ఉంది. 1911 డిసెంబర్ 27 న కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో మొదటి సారిగా పాడారు. 1912 జనవరి లో ఈ గీతాన్ని "తత్వ భోదిని" అనే పత్రిక "భారత విధాత" అనే పేరుతో ప్రచురించింది. 1950 జనవరి 24 న జాతీయగీతంగా రాజ్యాంగ సభ స్వీకరించింది. ఈ గీతానికి సంగీత బాణీ కూడా ముందుగా ఠాగూర్ సృష్టించారు. బాణీ కనుగుణంగా ఈ గీతాలాపన చేసేందుకు 52 సెకండ్లు పడుతుంది. అప్పుడప్పుడు మొదటి, చివరి పాదాలను మాత్రమే పాడే పద్ధతి కూడా ఉంది. దీనికి 20 సెకండ్లు పడుతుంది. భారతదేశ జాతీయగీతం 'జనగణమన' గీతాన్ని విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ నిజానికి 1911లోనే రాశారు. అదే ఏడాది డిసెంబర్ 27న కోల్‌కతాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో కూడా దానిని ఆలపించారు. ఆ తర్వాత కూడా జాతీయోద్యమం నేపథ్యంలో ఆ గీతాన్ని అనేక సార్లు, అనేక వేదికల మీద ఆలపించారు. అయితే ఇప్పుడు మనం వినే ట్యూన్‌లో కాకుండా, నిర్ధిష్టమైన స్వర కల్పన లేకుండా, ఎవరికి నచ్చిన రాగంలో వాళ్లు పాడుకునే వారు. జనగణమనకు ఆ స్వరాన్ని కట్టింది ఒక ఐరిష్ జాతీయురాలైతే... దానికి వేదికైంది చిత్తూరు జిల్లా మదనపల్లె అనే విషయం చాలా మందికి తెలియని తెలియదు. భారత స్వాతంత్రోద్యమాన్ని బలపరిచిన డాక్టర్ అనీబిసెంట్ మదనపల్లెలో థియోసాఫికల్ కాలేజీని స్థాపించారు. ఐరిష్ జాతీయుడైన ప్రముఖ విద్యావేత్త జేమ్స్ హెన్రీ కజిన్స్ దాని ప్రిన్సిపాల్‌గా ఉండేవారు. లండన్ మ్యూజిక్ కాలేజిలో చదువుకున్న ఆయన భార్య మార్గరెట్ కజిన్స్ అక్కడ సంగీతాన్ని నేర్పించేవారు. 1919లో దక్షిణ భారతదేశ పర్యటనలో ఉన్న రవీంద్రనాథ్ ఠాగూర్ ఒకరోజు బెంగళూరు చేరుకున్నారు. అక్కడ ఉన్నపుడే ఆయనకు మదనపల్లె వాతావరణం, జేమ్స్ కజిన్స్ కవిత్వం అంటే చాలా ఇష్టమైన



ఠాగూర్, కజిన్స్ అక్కడే ఉన్న విషయం తెలుసుకుని, ఆయన విశ్రాంతి కోసం మదనపల్లెలోని థియోసాఫికల్ కాలేజీ చేరుకున్నారు. ఠాగూర్‌కు ప్రశాంత వాతావరణం కలిగిన థియోసాఫికల్ కాలేజీలో ప్రతి బుధవారం భోజనాల తర్వాత విద్యార్థులంతా కలిసి పాటలు పాడేవాళ్లు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఠాగూర్, ఒక కార్యక్రమంలో పాల్గొని, ఆ సందర్భంగా ఆయన స్వయంగా తన గొంతుకతో జనగణమన ఆలపించారు. ఠాగూర్ కంఠస్వరం నుంచి వెలువడిన ఆ పాటకు విద్యార్థులంతా గొంతు కలిపారు. మార్గరేట్ కజిన్స్ కూడా ఆ సమయంలో అక్కడే ఉండి, పాటలోని దేశభక్తిని, జాతీయ భావాన్ని గమనించారు. కానీ అప్పటికి జనగణమనను ఎవరికి వారే తోచిన రీతిలో పాడుకునే వారు. ఎవరూ రాగయుక్తంగా పాడ లేదు. కనుక దానిని తానే స్వరబద్ధం చేయాలని నిర్ణయించు కున్నారు. తెల్లవారి ఆమె ఠాగూర్‌ను కలిసి జనగణమనను స్వరబద్ధం చేయాలన్న తన కోరికను వెలిబుచ్చారు. దీనికి అంగీకరించిన ఠాగూర్, ఆమెకు ఆ పాట అర్థాన్ని వివరించారు. దానికి స్వరం ఎలా ఉంటే బాగుంటుందో సూచించారు. తర్వాత మార్గరేట్ కజిన్స్ తన విద్యార్థినుల సహాయంతో ప్రతి పదానికి అర్థం తెలుసుకుంటూ దానికి. బాణీ సమకూర్చారు. తర్వాత ఠాగూర్‌కు తాను కట్టిన స్వరాన్ని వినిపించారు. కొన్ని చిన్న చిన్న సంగీత పరికరాలతో విద్యార్థులు రాగయుక్తంగా పాడిన జనగణమన గీతాన్ని విన్న ఠాగూర్ ఆమెను ఎంతగానో అభినందించారు. బెంగాల్‌లో పుట్టిన జనగణమన గీతం మదనపల్లెలో స్వరాన్ని సమకూర్చు కున్నది. రవీంద్రనాథ్ ఠాగూర్ మదనపల్లెలో ఉన్న సమయంలోనే ఒక ఉదయాన థియోసాఫికల్ కాలేజీ ప్రాంగణం లోని చెట్టుకింద కూర్చుని జనగణమనను ఆంగ్లం లోనికి అనువదించారు కూడా. ఆ తర్వాత దానిని తన అందమైన చేతిరాతతో రాయడమే కాకుండా, కింది భాగంలో దాని పేరు 'మార్నింగ్ సాంగ్ ఆఫ్ ఇండియా' అని రాశారు. దాని కింద ఫిబ్రవరి 28, 1919 అని రాసి, సంతకం చేసి, మార్గరేట్ కజిన్స్‌కు బహుమానంగా ఇచ్చారు. మదనపల్లె కాలేజీ వదలివెళ్లే ముందు ఠాగూర్ దానిని 'దక్షిణ భారతదేశపు శాంతినికేతన్' అని కీర్తించారు.

నిజానికి జనగణమన దేశభక్తి గేయం. 'జన గణ మన' ఇక నుంచీ మన కొత్త గణతంత్ర రాజ్యానికి జాతీయ గీతమనీ, దీన్ని అంతా గౌరవించి ఆదరించాలనీ 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ ఓ ప్రకటన చేశారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మహోన్నత పాత్ర పోషించిన 'వందేమాతరం' గీతాన్ని కూడా జన గణ మనతో సమానంగా గౌరవించి ఆదరించాలి" అని ఆ రోజున రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. భారతదేశ రాజ్యాంగం ఆర్టికల్ 51ఏలో ఈ గీతాన్ని గౌరవించాలంటూ ప్రజలకు విజ్ఞప్తి చేసిన ప్రస్తావన కనిపిస్తుంది. "ప్రతి పౌరుడూ రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలి. జాతీయ పతాకం, జాతీయ గీతం వంటి రాజ్యాంగ ఆదర్శాలు, లక్ష్యాలు, సంస్థలను గౌరవించాలి" అని ఈ చట్టం పేర్కొంటున్నది. ప్రార్థనగా, కృతజ్ఞతగా పఠించే 52 సెకన్ల ఈ చిన్న గీతానికి ఉన్నంత గుర్తింపు , భారత దేశంలో, ప్రపంచంలో కూడా మరే గీతానికీ లేదు. మన జాతీయ గీతం దేశ సమైక్యతకు సరైన ప్రతీకగా నిలిచింది. జాతీయ గీతం, జాతీయ పతాకం పట్ల గౌరవం, ప్రేమాభిమానాలు ప్రదర్శించడమంటే మాతృభూమిని గౌరవించు కోవడమే అవుతుంది. ఇది ప్రతి ఒక్కరిలో దేశభక్తిని, జాతీయ భావాన్ని నింపడానికి ఉపకరిస్తుంది. జనగణమన పాడినప్పుడు దాని అర్థాన్ని కూడా ఒక్కసారి మననం చేసుకోవాలి. దాని నేపథ్యాన్ని, అర్థాన్ని, ప్రాధాన్యతను గుర్తించి, తర్వాత తరం వారికి చేర్చాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# నిజాం పాలనలో తొలి హిందూ పోలీస్ కమిషనర్

పింగళి వెంకట రామారెడ్డి. నేటి తరానికి చెందిన చాలా మందికి ఎక్కువగా అపరిచితమైన పేరు. భాగ్యనగరం చిత్రపటంపై చెరగని సంతకం ఆయనది. నిజాం ప్రభువుకు విశ్వాస పాత్రులై, హైదరాబాద్ నగరంపై తనదయిన ముద్ర వేసుకుని, ప్రజలకు అనేక రంగాలలో సహాయ సహకారాలు అందించి ప్రజా శ్రేయస్సే ఏకైక లక్ష్యంగా, అంకిత భావంతో సేవచేసి అపారమైన ప్రేమాభి మానలను చూరగొన్న ప్రజాబంధువు ఆయన. నిజాం రాజుల ఏడు తరాల రాజ్య పాలనలో హైదరాబాదు నగర పోలీసు కమిషనర్ (కొత్వాల్) పదవికి నియమితులైన ప్రప్రథమ హిందువుగా చరిత్రలో మిగిలి పోయారాయన. వెంకట రామారెడ్డి (ఆగష్టు 22, 1869 – జనవరి 25, 1953) నిజాం పరిపాలనలో పోలీసు ఉన్నతాధికారి. నిజాం ప్రభువు వద్ద తమకు గల పలుకుబడి వల్ల ఎన్నో సంస్థలను స్థాపించారు. ఎన్నింటికో సాయం అందించారు. విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేశారు. హైదరాబాద్ లో రెడ్డి హాస్టల్ నెలకొల్పారు. ఆయన1869, ఆగష్టు 22 న వనపర్తి జిల్లా కొత్తకొండ మండలం ఒక చిన్న గ్రామంలో జన్మించాడు. తల్లిదండ్రులు కేశవరావు, జారమ్మ. ఆయన పుట్టగానే కొద్ది సమయం లోనే తల్లి మరణించగా, తొమ్మిది సంవత్సరాల పాటు రాయణి పేటలో అమ్మమ్మ కిష్టమ్మ చెంత పోషణలో పెరిగారు. చిన్నప్పుడు ఖాన్గీ (ప్రైవేటు) బడిలో భారత, భాగవతాలు చదివారు. తరువాత నాలుగు సంవత్సరాలు వనపర్తి పాఠశాలలో ఉర్దూ, ఫార్సీభాషను చదువు కున్నారు. తరువాత విలియం వాహబ్ దగ్గర కన్నడ, మరాఠీ భాషలు నేర్చుకున్నారు. నజర్ మహమ్మద్ సహాయంతో 1886లో ముదిగ్లు ఠాణాకు అమీను (సబ్ ఇన్స్‌పెక్టర్) గా నియమితులైనారు. తరువాత నిజాం సొంత ఎస్టేటు వ్యవహారాలలో ప్రత్యేక అధికారిగా కొంత కాలం వ్యవహరించారు. నిజాయితీ, సమర్ధత, విధుల నిర్వహణలో చాకచక్యం కారణంగా అనతికాలంలో పదోన్నతి లభించింది. మహబూబ్‌నగర్, నిజామాబాద్, కరీంనగర్, గుల్బర్గా, అత్రాఫ్ బల్దా (రంగారెడ్డి) జిల్లాలో పోలీసు అధికారిగా విధులు నిర్వహించారు. ఆ తరువాత ఆయన రాజధాని నగరం హైదరాబాద్‌లో నాయెబ్ కొత్వాల్‌గా నియమితులైనారు. అనంతరం కొత్వాల్ (సిటీ పోలీస్ కమిషనర్) అయ్యారు. వేల్సు యువరాజు హైదరాబాదు వచ్చినప్పుడు గట్టి భద్రతా ఏర్పాట్లుచేసి గుర్తింపు పొందారు. 1933 ఏప్రిల్‌లో పదవీ విరమణ చేశారు. వెంకట రామారెడ్డి ఎన్నో సంస్థలను పోషించారు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం వేమనాంధ్ర భాషా నిలయం, బాల సరస్వతి గ్రంథాలయం పురోభివృద్ధికి సహాయం అందించారు. 1946లో జరిగిన 26వ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ మహాసభకు అధ్యక్షత వహించారు. హైదరాబాదులో రెడ్డి విద్యార్థి వసతిగృహం నెలకొల్పారు. తెలంగాణలో విద్యావ్యాప్తిలోనూ, రాజకీయ చైతన్యం నింపడం లోనూ రెడ్డి హాస్టల్ కీలక పాత్ర పోషించింది. హాస్టల్‌ను ప్రారంభిం చేందుకు గద్వాల మహారాణి, వనపర్తి రాజా, పింగళి కోదండరాం రెడ్డి, గోపాలు పేట, దోమకొండ రాజా, జటప్రోలు రాజా తదతరుల నుంచి దాదాపు లక్ష రూపాయల వరకు చందాలు పోగు చేశారు. తొలుత నగరంలో అద్దె ఇంట్లో రెడ్డి హాస్టల్‌ను ప్రారంభించారు. తర్వాత 1918లో ప్రస్తుతం అబిడ్స్‌లో ఉన్న రెడ్డి హాస్టల్ సొంత భవనంలోకి మారింది. మాతృభాషపట్ల జరుగుతున్న నిరాదరణను చూడలేక, 26 మే 1943 బుధవారం రెడ్డి హాస్టల్ గ్రంథాలయంలో నాటి ప్రముఖ పండితులు, భాషాభిమానులు, కవులు, రచయితలు సమావేశం నిర్వహించిన ఫలితంగా తెలుగు భాషా సంస్కృతుల ప్రచారం ప్రధాన లక్ష్యంగా ఒక సంస్థను స్థాపించాలని చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. సంస్థకు 'నిజాం రాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తు' అని పేరు పెట్టారు. పరిషత్తు ద్వితీయ మహాసభ ఓరుగల్లులో 1944 డిసెంబర్ 28, 29, 30 తేదీల్లో వైభవంగా జరగగా, ఉదయ రాజు రాజేశ్వరరావు ఆహ్వాన సంఘానికి అధ్యక్షులు కాగా, కాళోజీ నారాయణరావు కార్యదర్శిగా, మహాసభను రాజాబహద్దూర్ వెంకట రామారెడ్డి ప్రారంభించారు. సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. 1946 మార్చి 15, 16, 17 తేదీల్లో తృతీయ మహాసభలు జరిగాయి. లోకనంది శంకరనారాయణ రావు సభలకు అధ్యక్షత వహించారు. రాజా బహదూర్ వెంకట రామారెడ్డి సభలను ప్రారంభించారు. నారాయణ గూడ ఆంధ్ర బాలికోన్నత పాఠశాలకు చాలా కాలం అధ్యక్షులుగా పనిచేశారు. ఆంధ్ర విద్యాలయ కార్యవర్గానికి మరణించే వరకు అధ్యక్షులుగా ఉన్నారు. 1926లో "గోలకొండ పత్రిక" స్థాపనకు ముఖ్య కారకులయ్యారు. ఆ కాలంలో ఆయన వలన సహాయం పొందని తెలుగు సంస్థ లేదంటే అతిశయోక్తి కాదు. హరిజనోద్ధరణకు ఏర్పడిన సంఘాలకు, అనాథ బాలల ఆశ్రమాలు, కుష్టు నివారణ సంఘం జంతు హింసా నివారణ సమితి వంటి సంస్థలతో పనిచేసి, వాటికి ఉదారంగా ధన సహాయం చేశారు. ఈ క్రమంలోనే 1933లో రెడ్డి బాలికల హాస్టల్ (నారాయణ గూడ), 1954లో రెడ్డి మహిళా కళాశాల (నారాయణగూడ) లను ప్రారంభించారు. పింగళి సేవలకు గుర్తింపుగా నిజాం రాజు జన్మదినోత్సవం సందర్భంగా 1921 లో "రాజా బహద్దూర్" అనే గౌరవం ఇచ్చారు. బ్రిటిష్ ప్రభుత్వం 1931లో ఆయనకు "ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్" గౌరవం ప్రదానం చేశారు. వెంకట రామారెడ్డి కాంస్య విగ్రహం హైదరాబాదులో నారాయణగూడ చౌరస్తాలో ప్రతిష్ఠించారు. వెంకట రామారెడ్డి పేరుతో హైదరాబాద్‌లో ఒక మహిళా కళాశాల స్థాపితమైంది. ఆయన పేరు మీద ట్రస్టును ఏర్పాటుచేసి, ఆ ట్రస్ట్ ద్వారా హైదరాబాద్, సైబరాబాద్ మూడు కమిషనరేట్ల పరిధిలో పనిచేస్తున్న పోలీస్ అధికారులు విధుల్లో ప్రతిభ కనబర్చిన వారికి రాజాబహద్దూర్ వెంకట రామారెడ్డి అవార్డును అందజేస్తున్నారు. పద్నాలుగు సంవత్సరాలు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా పనిచేసి, గ్రామీణ విద్యార్థుల చదువు కోసం రెడ్డి హాస్టల్ స్థాపించి, ఎందరో తెలుగువారు వెలుగులోకి రావడానికి కారకుడైన మహానుభావుడు కొత్వాల్ వెంకటరామారెడ్డి జనవరి 25 తేదీన 1953 సంవత్సరంలో పరమ పదించారు. లోయర్ ట్యాంక్ బండ్ లోని దోమలగుడ ప్రాంతంలో ఆయన సమాధి ఉంది.

## ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు

స్వతంత్ర భారతంలో తొలి సాధారణ ఎన్నికలు 1951–52లో నిర్వహించడంతో భారత ప్రజాస్వామ్య ప్రయాణం ప్రారంభం అయ్యింది. భారత రాజ్యాంగంలో అధికరణ 326 ప్రకారం 18 ఏండ్లు నిండిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించబడింది. గతంలో 21 ఏండ్ల వయస్సును 61వ రాజ్యాంగ సవరణ ద్వారా 1988లోనచేసిన చట్టం ప్రకారం 18 ఏండ్లకు కుదించబడింది. నియోజక వర్గ పౌరుడిగా రిజిస్టర్డ్ ఓటరు నమోదును పూర్తి చేసుకొని మానసిక ఆరోగ్యంతో ఉన్న 18 ఏండ్లు దాటిన పౌరులందరికీ ఓటు హక్కు అనివార్యంగా కల్పించబడుతుంది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం వర్ధిల్లుతున్న భారత దేశంలో ఎన్నికలు సజావుగా జరగడం, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునే సదవకాశాన్ని కల్పించడంతో మన దేశం ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తూ, మార్గనిర్దేశనం చేస్తుండడం హర్షదాయకం. ప్రజాస్వామ్యానికి పునాది ఓటింగ్ ప్రక్రియ. పౌరులు తమ ఓటు హక్కును నిర్భయంగా, నిష్పక్షపాతంగా, దేశాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని వినియోగించుకోవడం ద్వారా తమ మెచ్చిన నాయకులను ఎన్నుకోవడం, దేశ సమ్మిళిత అభివృద్ధిలో ప్రతి ఒక్కరు తమ పాత్రను నిర్వహించడం జరగాలి. ఓటు హక్కు సద్వినియోగం, యువ ఓటర్ల నమోదు, నిష్పాక్షికంగా విధిగా ఓటు వేయడం, ప్రభుత్వ ఏర్పాటులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావడం లాంటి లక్ష్యాలను అవగాహన పరచడానికి ప్రతి ఏట 25 జనవరి రోజున దేశవ్యాప్తంగా "జాతీయ ఓటర్ల దినోత్సవం" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. జాతీయ ఓటర్ల దినోత్సవం–2026 ఇతివృత్తంగా "నా ఓటు, నా భారత్ (మై ఓట్, మై ఇండియా)" అనే అంశాన్ని తీసుకొని విస్తృత ప్రచారం చేయడం జరుగుతున్నది. 25 జనవరి 1950న భారత ప్రభుత్వం "భారత ఎన్నికల కమిషన్(ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, ఈసిఐ)"ని ఏర్పాటు చేసిన అంశానికి గుర్తుగా ప్రతి ఏట 25 జనవరిన జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించడం కొనసాగుతున్నది. భారత దేశంలో నేడు "ఎన్నికలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్(ఈవిఎం)" లేదా బ్యాలెట్ పేపర్ పద్దతిలో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. పట్టణ ఓటర్ల నిరాసక్తతను తట్టి లేపడం, ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించడం, ఎన్నికల్లో ప్రలోభాలకు అడ్డుకట్ట వేయడం, ధన ప్రవాహాన్ని అదుపు చేయడం, ఎన్నికల నేరాలను తీవ్రంగా తీసుకోవడం లాంటివి ఈసిఐ కనీస బాధ్యతగా తీసుకోబడుతున్నాయి. ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకోవడం, ఓటింగ్ శాతాన్ని పెంచడం లాంటి కార్యక్రమాల కోసం ఎపిక్ కార్డుల జారీ, ఓటరు ఐడీల వితరణ, ఈ–ఎపిక్, స్వీప్, ఓటరు అవగాహన, ఓటరు అవగాహన క్లబ్బుల ఏర్పాటు లాంటి చొరవను ఈసిఐ నిర్వహిస్తున్నది. ఓటు హక్కు ఒక పౌరసత్వం లాంటిది. ఓటు వేయని వారు దేశ పౌరుగానే భావించరాదు. ఓటు వేయని పౌరులకు ప్రశ్నించే హక్కు ఉండదని ప్రచారం చేయాలి. ఓటు హక్కు వినియోగించుకోవడం తప్పనిసరి ప్రతి ఒక్కరు భావించిన నాడు మాత్రమే అసలైన సుస్థిరాభివృద్ధిని కాంక్షించే ప్రజా ప్రభుత్వాలు ఏర్పడి, ప్రజలకు ప్రయోజనకర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగడం, ప్రభుత్వ నిధుల సద్వినియోగం, అక్రమాలకు అడ్డుకట్ట లాంటివి సుసాధ్యం అవుతాయని గమనించాలి. 18 ఏండ్లు నిండిన వెంటనే యువత మన ఓటరు నమోదు పూర్తి చేసుకొని, బాధ్యతగల ఓటరుగా ప్రవర్తించాలి. దేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు గొడుగు పట్టిన మహానుభావులను స్మరించుకోవడం, మన ఓటు మన స్వరం అని నినదించడం నిరంతరం జరగాలి. బాధ్యతగల ఓటరుగా గర్వపడుతూ, ఓటు హక్కు వినియో గంతో మనదైన ప్రభుత్వాన్ని ఏర్పరచుకొని దేశ సమగ్రాభివృద్ధికి గట్టి పునాదులు వేయాలని ఆశిద్దాం. భవ్య భారత సౌధానికి ఇటుకలు ఓటర్లని భావించి ఓటును సద్వినియోగం చేసుకుందాం.

ధర్మఘంట

# కుటుంబ బంధాలే దేశానికి పునాది

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) చేపట్టిన 'ఇయర్ ఆఫ్ ది ఫ్యామిలీ' కార్యక్రమాన్ని ప్రశంసించారు. ఇది భారతీయ కుటుంబ విలువలకు అద్దం పడుతోందని, కుటుంబ బంధాలను బలోపేతం చేసే గొప్ప చొరవ అని కొనియాడారు. తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా కుటుంబ వ్యవస్థలకు లభిస్తున్న గౌరవాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా ప్రధాని గుజరాత్‌లోని చందంకి గ్రామంలో ఉన్న ఓ ప్రత్యేక సంప్రదాయాన్ని ఉదహరించారు. ఆ గ్రామంలోని ప్రజలు, ముఖ్యంగా పెద్దవారు తమ ఇళ్లలో వంట చేయరని, గ్రామంలోని సామూహిక వంటశాల (కమ్యూనిటీ కిచెన్) ద్వారా అందరూ కలిసి భోజనం చేస్తారని వివరించారు. ఈ విధానం ప్రజల మధ్య ఐక్యతను, కుటుంబ భావనను పెంపొందిస్తోందని మోదీ అన్నారు. ఇటీవల భారత పర్యటనకు వచ్చిన యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయద్ అల్ నహ్యాన్‌తో జరిగిన సంభాషణను ప్రధాని గుర్తు చేసుకున్నారు. 2026వ సంవత్సరాన్ని యూఏఈ 'ఇయర్ ఆఫ్ ది ఫ్యామిలీ'గా ప్రకటించిందని ఆయన తనతో చెప్పినట్లు మోదీ తెలిపారు. ప్రజల మధ్య సామరస్యం, సామాజిక ఐక్యతను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని యూఏఈ అధ్యక్షుడు వివరించినట్లు పేర్కొన్నారు.

యూఏఈ చేపట్టిన ఈ కార్యక్రమం నిజంగా ప్రశంసనీయమని మోదీ పేర్కొన్నారు. ఇటువంటి సామాజిక, సాంస్కృతిక విలువలపై ఇరు దేశాల మధ్య చర్చలు జరగడం భారత్-యూఏఈ బలమైన సంబంధాలకు నిదర్శనమని



ఆయన అభిప్రాయపడ్డారు.

**2026ను 'కుటుంబ సంవత్సరం'గా ప్రకటించిన యూఏఈ.. కుటుంబ బంధాలే దేశానికి పునాది**

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2026 సంవత్సరాన్ని 'కుటుంబ సంవత్సరం' (ఇయర్ ఆఫ్ ది ఫ్యామిలీ)గా పాటిస్తున్నట్లు యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయద్ అల్ నహ్యాన్ ప్రకటించారు. అబుదాబిలో జరిగిన 2025 వార్షిక ప్రభుత్వ సమావేశాల సందర్భంగా ఈ ప్రకటన వెలువడింది. దేశ భవిష్యత్తు, సుస్థిరతకు కుటుంబ వ్యవస్థే పునాది అని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తోందని ఈ ప్రకటన స్పష్టం చేస్తోంది. ఎమిరేటీ కుటుంబాల శ్రేయస్సు, స్థిరత్వం, బలోపేతమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అధ్యక్షుడు స్పష్టం చేశారు. బలమైన, సుస్థిరమైన కుటుంబాలే దేశ దీర్ఘకాలిక ప్రగతికి ఆధారం అని, కుటుంబ వృద్ధి జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశమని ఆయన పేర్కొన్నారు. దేశ జాతీయ గుర్తింపు, భద్రత, సమృద్ధిలో కుటుంబ శ్రేయస్సు అంతర్భాగమని నొక్కిచెప్పారు. ఐక్యత, సహకారం, సానుభూతి వంటి విలువలను ప్రోత్సహించి, వాటిని భవిష్యత్ తరాలకు అందించడం కూడా ఈ కార్యక్రమ లక్ష్యాల్లో ఒకటి.

**'మన్ కీ బాత్' లో అనంతపురం గురించి ప్రస్తావించిన ప్రధాని మోదీ**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా ప్రజల కృషిని ప్రత్యేకంగా అభినందించారు. తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నప్పటికీ, అక్కడి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జల సంరక్షణలో చూపిస్తున్న చొరవ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కరవుకు చిరునామాగా మారిన ప్రాంతంలో సామూహిక కృషితో మార్పు తీసుకువస్తూ దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. 2026 సంవత్సరంలో తొలిసారిగా జరిగిన 130వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో ప్రధాని మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా చాలా కాలంగా వర్షాభావ పరిస్థితులతో, నీటి కొరతతో అల్లాడుతోందని గుర్తుచేశారు. ఈ క్లిష్ట పరిస్థితులను అధిగమించడానికి స్థానిక ప్రజలు ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూడకుండా, స్వయంగా 'చేతను' అనే కార్యక్రమం ద్వారా జలాశయాల పునరుద్ధరణకు నడుం బిగించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఇప్పటివరకు 10కి పైగా చెరువులు, కుంటలను పునరుద్ధరించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా 7 వేలకు పైగా మొక్కలను నాటారని మోదీ వివరించారు. కరవు సీమలో పచ్చదనం నింపేందుకు, భూగర్భ జలాలను పెంచేందుకు వారు చేస్తున్న ఈ సామూహిక కృషి దేశానికే ఆదర్శమని ప్రశంసించారు.

## రాజ్యాంగమే జాతీయ స్ఫూర్తి, దేశ ఐక్యతకు పునాది



రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగ నిబంధనల ద్వారా జాతీయ స్ఫూర్తికి, దేశ ఐక్యతకు బలమైన పునాదిని వేశారని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. దేశ ప్రజలమైన మనం స్వదేశంలో, విదేశాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకోబోతున్నామని స్పష్టం చేశారు. సోమవారం దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోనున్న నేపథ్యంలో ద్రౌపదీ ముర్ము ఆదివారం జాతినుద్దేశించి ప్రసంగించారు. మేడ్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ మిషన్, డిజిటల్ చెల్లింపులు, వ్యాక్సిన్ల ఉత్పత్తి, స్టార్టప్‌లకు మద్దతు, యూపీఐ విప్లవం, నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ వంటి అంశాలనూ రిపబ్లిక్ డే పరేడ్‌లో హైలైట్ కానున్నాయి. ఈ సందర్భంగా 2,500 మందికిపైగా కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలివ్వనున్నారు. మొత్తం 30 శకటాలు పరేడ్‌లో పాల్గొనగా, అందులో 17 శకటాలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందినవి. మిగతా 13 శకటాలు కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందినవి. ఈసారి భారత గణతంత్ర దినోత్సవానికి యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు.

## 2026 పోల్స్ కేవలం ఎన్నికలు కాదు



తమిళనాడులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు కేవలం పోటీగా కాకుండా అత్యంత కీలకమైన ప్రజాస్వామ్య యుద్ధంగా అభివర్ణించారు టీవీకే విజయ్. ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని, దేనికీ రాజీపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. అన్నాడీఎంకే ప్రత్యక్షంగా, డీఎంకే పరోక్షంగా బీజేపీకి సరెండర్ అయ్యాయని విమర్శించారు. తమిళనాడులో అవినీతి అంతానికి సమయం ఆసన్నమైందని చెప్పారు. డీఎంకే ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చిందని అన్నారు. ఆదివారం మహాబలిపురంలో నిర్వహించిన సభలో విజయ్ మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'ఇప్పుడు జరగబోయయేది కేవలం ఎన్నిక కాదు. ఒక ప్రజాస్వామ్య యుద్ధం. దీనికి నాయకత్వం వహించబోయే సేనాపతులు మీరే. ప్రస్తుతం అధికారంలో ఉన్న దుష్టశక్తిని, గతంలో రాష్ట్రాన్ని పాలించిన అవినీతి శక్తిని ఎదుర్కొనే ధైర్యం, దృఢ సంకల్పం కేవలం టీవీకేకు మాత్రమే ఉంది. ఏ దుష్ట లేదా అవినీతి శక్తి రెండు తమిళనాడును పాలించకూడదు. అలాంటి పార్టీలను నిజంగా ధైర్యంగా వ్యతిరేకించే ధైర్యం, ధృఢ సంకల్పం కేవలం మాకు మాత్రమే ఉంది. ప్రజలను రక్షించడానికి, హాని తలపెట్టే వారి నుంచి ఈ నేలను కాపాడానికి మేం ఇక్కడ ఉన్నాం. అంతేకాకుండా రాజకీయ నిజాయితీకి కట్టుబడి ఉంటాం. మేం ఎవరి కోసమో లేదా దేనికోసమో ఎప్పటికీ రాజీ పడం' అని విజయ్ అన్నారు. ఎన్నికలు, పొత్తుల గురించి చాలా అంచనాలు వేస్తున్నారని, తనని కూడా తక్కువ చేసి మాట్లాడతున్నారని విజయ్ తెలిపారు. 'మా కోసం ఎవరూ నిలబడరని చెబుతున్నారు. ఇది మాకు కొత్త కాదు. గత 30 సంవత్సరాలుగా ఈ పార్టీలు మమ్మల్ని తక్కువ చేసి మాట్లాడుతున్నారు. కానీ ప్రజలు మమ్మల్ని స్పష్టంగా, నిర్ణయాత్మకంగా అంచనా వేశారు. దేశం దీనిని గమనిస్తోంది. ప్రజలు నాపైనే కాకుండా, నా చుట్టూ ఉన్నవారిపై కూడా నమ్మకం ఉంచాలి. ఈ నమ్మకం లేదని నేను చెప్పడం లేదు, కానీ మనం ఆ దిశగా ప్రవర్తించాలి, పని చేయాలి. ఎవరి కోసమో రాజీ పడకూడదు. మనం ఐక్యంగా ఉండాలి. మీలో ప్రతి ఒక్కరూ నాకు ముఖ్యమైనవారే. మీరే ముందుండి పోరాడే యోధులు' అని విజయ్ పేర్కొన్నారు.

**అధికార, ప్రతిపక్షంపై విజయ్ విమర్శలు**

అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకేలను విజయ్ తీవ్రంగా విమర్శించారు. ఈ రెండు పార్టీ తమ వైఖరితో రాజీపడ్డాయని ఆరోపించారు. తమిళనాడులో గతంలో, ఇప్పుడు పాలిస్తున్న వారు బీజేపీకి బానిసలని విజయ్ విమర్శించారు. వారు తమ వేషధారణ కోల్పోకుండా ఆకర్షణీయమైన ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. అన్నాండీఎంకే ప్రత్యక్షంగా, డీఎంకే పరోక్షంగా పొత్తు పెట్టుకుందని అన్నారు. ఇదే ప్రజల్లో నిరాశను సృష్టించిందని అన్నారు. కానీ ప్రజలు టీవీకే విశ్వాసం చూపించారని, పార్టీకి హృదయపూర్వకంగా స్పందించారని తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో టీవీకే స్థానాన్ని ప్రజలు సరిగ్గా అర్థం చేసుకున్నారని అన్నారు. భారత ఎన్నికల సంఘం టీవీకే పార్టీకి 'విజిల్' గుర్తు కేటాయించింది. దీన్ని ఆయన ఇక్కడ ఆవిష్కరించారు. ఆ సమయంలో వేదికపై విజిల్‌ను ఊదాడు. 2019లో వచ్చిన తన చిత్రం విజిల్‌లో సినిమాలోని కప్పు ముఖ్యం బిగిల్ అని డైలాగ్ కూడా చెప్పారు.

# దిల్లీలో 77వ రిపబ్లిక్ డే పరేడ్‌కు సర్వం సిద్ధం

రాజ్యాంగం ప్రకారం భారత రిపబ్లిక్ స్వయం పాలనను ఆరంభించిన శుభ తరుణాన్ని గుర్తు చేసే ప్రత్యేక ఘట్టమే గణతంత్ర దినోత్సవం. 1950 జనవరి 26 నుంచి మన దేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. సార్వభౌమ, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా భారత్ అవతరించింది. రిపబ్లిక్ అంటే గణతంత్రం. ప్రజలు లేదా ప్రజాప్రతినిధుల ద్వారా ఎంపికయ్యే వ్యక్తే రిపబ్లిక్‌ను పరిపాలిస్తారు. రాజ్యాంగంలోని విశాల భావనలు మన దేశాన్ని గణతంత్ర దేశంగా మార్చాయి. అందుకే రిపబ్లిక్ డే అనేది భారత ప్రజాస్వామ్యానికి ఒక పండుగ రోజు లాంటిది.

**రాజ్యాంగ ఆదర్శాలను ప్రజల్లోకి తీసుకెళ్లే తరుణం**

"గణతంత్ర దినోత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రోగ్రామ్స్ జరుగుతాయి. ఇవి భారత రాజ్యాంగ ఆదర్శాలను దేశ ప్రజల్లోకి తీసుకెళ్తాయి. రాజ్యాంగంలోని విలువలు, సూత్రాలను అందరికీ గుర్తుచేస్తాయి. జనవరి 26న దిల్లీలోని కర్తవ్య పథ్ వేదికగా 150 వసంతాల వందేమాతరం థీమ్‌తో 77వ రిపబ్లిక్ డే పరేడ్ జరుగుతుంది. ఈ వేడుకలు జనవరి 29న ముగుస్తాయి. చివరి రోజున కర్తవ్య పథ్ మార్గంలోని విజయ్ చౌక్ వద్ద బీటింగ్ ది రిట్రీట్ ఉత్సవం జరుగుతుంది. ఇదొక ప్రాచీన సైనిక సంప్రదాయం. దీనికి శతాబ్దాల చరిత్ర ఉంది. యుద్ధం ఆగిపోయాక క్యాంపునకు తిరిగొచ్చిన సైనికులు సూర్యాస్తమయం వేళ బీటింగ్ ది రిట్రీట్ చేసేవాళ్లని చరిత్ర చెబుతోంది" అని ప్రముఖ వార్తా సంస్థ పీఐబీ తెలిపింది.

**తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్**

"ఈసారి భారత గణతంత్ర దినోత్సవానికి యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. ఈసారి పరేడ్‌లో తొలిసారిగా భారత ఆర్మీ బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో సత్తా చాటనుంది. ఇందులో భాగంగా నిఘా యూనిట్లు, భారీ సాయుధ వాహనాలు, క్షిపణి వ్యవస్థలను దశలవారీగా ప్రదర్శిస్తారు. భైరవ్ లైట్ కమాండో బెటాలియన్, రోబోటిక్ కుక్కలు, డ్రోన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయి. మెకనైజ్డ్ దళాలు, వైమానిక మద్దతు, నిఘా డ్రోన్ల మధ్య సమన్వయాన్ని పరేడ్‌లో చూపించనున్నారు. ఈ ప్రదర్శన ఆత్మనిర్భర్ భారత్‌ను ప్రతిబింబిస్తూ, సాంకేతికంగా అభివృద్ధి చెందిన భారత సైన్య శక్తిని చూపుతుంది" అని పీఐబీ పేర్కొంది.

**పరేడ్‌లోని కీలక ఈవెంట్లు**

మొత్తం 30 శకటాలను రిపబ్లిక్ డే పరేడ్‌లో ప్రదర్శిస్తారు. ఇవన్నీ వందేమాతరం, ఆత్మనిర్భర్ భారత్ థీమ్‌లను





ప్రతిబింబిస్తాయి.

పరేడ్‌లో పాల్గొనే శకటాలు ప్రాంతీయ సంస్కృతి, జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఇతివృత్తాలను హైలైట్ చేస్తాయి.

వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో 2500 మంది కళాకారులు ప్రదర్శనలిస్తారు.

దాదాపు 10వేల మందిని పరేడ్‌కు ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించారు. వీరిలో రైతులు, కళాకారులు, సైంటిస్టులు, ఆవిష్కర్తలు, మహిళా వ్యాపారవేత్తలు, విద్యార్థులు, క్రీడాకారులు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, ఫ్రంట్ లైన్ వర్కర్లు ఉంటారు.

పరేడ్ సందర్భంగా దేశం కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల కుటుంబ సభ్యులను గౌరవిస్తారు. ధైర్యసాహసాలు చూపిన సైనిక సిబ్బంది, పౌరులకు అవార్డులను ప్రదానం చేస్తారు.

భారత ఆర్మీ మోటార్ సైకిల్ ప్రదర్శన, వాయుసేన ఫ్లై పాస్ట్ తర్వాత జనవరి 26న పరేడ్ ముగుస్తుంది.

జాతీయ స్థాయి పోటీలు

ఈసారి గణతంత్ర దినోత్సవం సందర్భంగా మై గవ్(జీఓవీ), మై భారత్ అనే ప్రభుత్వ పోర్టల్స్ ద్వారా కేంద్ర ప్రభుత్వం పలు జాతీయ స్థాయి పోటీలను నిర్వహించింది. వందేమాతరం, ఆత్మ నిర్భర్ భారత్ థీమ్‌లపై వ్యాస రచన పోటీలు, పెయింటింగ్ పోటీలు, పాట పోటీలు, క్విజ్ కాంపిటీషన్లు నిర్వహించారని పీఐబీ వెల్లడించింది.

**పూర్ణ స్వరాజ్ నుంచి గణతంత్ర భారత్ దాకా**

1929లో భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో తొలిసారిగా పూర్ణ స్వరాజ్ (సంపూర్ణ స్వాతంత్ర్యం)పై తీర్మానాన్ని ఆమోదించారు. 1930 నుంచి ఏటా జనవరి 26న పూర్ణ స్వరాజ్ దినంగా జరపాలని తీర్మానంలో ప్రస్తావించారు. నాటి నుంచి దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సాధించాలనే భావన, బ్రిటీషర్ల నుంచి విముక్తి పొందాలనే ఆలోచన బలంగా ప్రజల్లోకి వెళ్లింది.

భారత రాజ్యాంగ సభ తొలిసారిగా 1946 డిసెంబర్ 9న పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో సమావేశమైంది. అది భారతదేశ రాజ్యాంగ రచనా ప్రక్రియకు అధికారికంగా శ్రీకారం చుట్టింది.

భారతదేశం కోసం రాజ్యాంగాన్ని రచించడానికి రెండు సంవత్సరాల, పదకొండు నెలల, పదిహేడు రోజుల సమయం పట్టింది. ఈ క్రమంలో భారత రాజ్యాంగ సభ 11 సుదీర్ఘ సమావేశాలను 165 రోజుల పాటు నిర్వహించింది. భారత రాజ్యాంగ ముసాయిదాపై 114 రోజుల పాటు రాజ్యాంగ సభలో కూలంకష చర్చ జరిగింది.

రాచరిక సంస్థానాల ప్రతినిధులతో పాటు ప్రాంతీయ శాసనసభలు పరోక్షంగా ఎన్నుకున్న నేతలను రాజ్యాంగ సభ సభ్యులుగా నియమించారు.

1947 ఆగస్టు 15న భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందింది.

1949 నవంబరు 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది. రాజ్యాంగ ప్రవేశికలో ఈ అంశంపై స్పష్టమైన ప్రస్తావన ఉంది.

1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమలులోకి వచ్చింది.

# 'ఓటర్ల దినోత్సవమే నాటకం

జాతీయ ఓటర్ల దినోత్సవం వేళ ఎన్నికల కమిషన్ తీరుపై బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలను బుల్డోజ్ చేస్తూ, భారత ప్రజాస్వామ్యానికి పునాదులే ధ్వంసం చేస్తున్న సంస్థగా ఎన్నికల కమిషన్ మారిందని ఆమె ఆరోపించారు. ఈ వ్యవహారమంతా బీజేపీ ప్రయోజనాల కోసమే జరుగుతోందని మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను 'దారుణమైన నాటకంగా అభివర్ణించిన ఆమె, ఈ సందర్భంలోనే ఎక్స్ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. "బీజేపీ అనే తమ మాస్టర్ తరఫున ప్రతిపక్షాలను నలిపేస్తూ, భారత ప్రజాస్వామ్యానికి పునాదులే కూల్చేస్తున్న ఎన్నికల కమిషన్, ఇంకా ఓటర్ల దినోత్సవం జరుపుకోవడానికి ధైర్యం చేస్తోందా?" అంటూ ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ ప్రస్తుతం హిస్ మాస్టర్స్ వాయిస్‌లా వ్యవహరిస్తోందని, ప్రజల ఓటు హక్కులను లాక్కునే పనిలో బిజీగా ఉందని మమతా ఆరోపించారు. "ప్రజల ఓటు హక్కులను హరిస్తూనే, ఓటర్ల దినోత్సవం అంటూ వేడుకలు జరపడం నిజంగా బాధాకరం. ఈ సంస్థ ప్రవర్తన నాకు తీవ్రంగా కలిచివేస్తోంది" అని ఆమె పేర్కొన్నారు.

**ప్రజలను వేధిస్తున్నారు!**

ప్రత్యేకంగా బంగాల్‌లో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల జాబితాల సవరణను అత్యంత తొందరపాటు చర్యగా చేపడుతున్నారని, దీని వెనుక రాజకీయ ఉద్దేశాలున్నాయని మమతా ఆరోపించారు. ప్రజల పేర్లు తొలగించడం, అనవసరమైన సాంకేతిక కారణాలు చూపిస్తూ ఓటు హక్కును నిరాకరించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. "లోపాల పేరుతో కొత్త కొత్త కారణాలు వెతుక్కుంటూ ప్రజలను వేధిస్తున్నారు. వారి ఎన్నికల హక్కులను హరించడమే లక్ష్యంగా ఈ చర్యలు సాగుతున్నాయి" అని ఆమె ఎక్స్‌లో చేసిన పోస్టులో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో అత్యంత పవిత్రమైన ఓటు హక్కును కాపాడాల్సిన సంస్థే, అదే హక్కును కాలరాస్తోందని ఆమె విమర్శించారు. ఇటీవల కాలంలో ఎన్నికల కమిషన్ నిర్ణయాలపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా బెంగాల్‌లో ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియపై అధికార పార్టీతో పాటు ప్రతిపక్షాల మధ్య తీవ్ర రాజకీయ దుమారం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మమతా చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల కమిషన్ స్వతంత్ర సంస్థగా పనిచేయాల్సిన అవసరం ఉందని, కానీ ప్రస్తుతం అది కేంద్రంలోని అధికార పార్టీ ప్రభావానికి లోనైందన్న ఆరోపణలను మమతా మరింత బలంగా వినిపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసేలా కమిషన్ వ్యవహరిస్తోందని ఆమె అభిప్రాయపడ్డారు.

**ఓటు హక్కులను కాలరాస్తున్న సంస్థగా ఎన్నికల కమిషన్!**

జాతీయ ఓటర్ల దినోత్సవం అనేది ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన పెంచేందుకు, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడానికి నిర్వహించే కార్యక్రమమని గుర్తు చేశారు. అలాంటి రోజునే ఓటు హక్కులను కాలరాస్తున్న సంస్థగా ఎన్నికల కమిషన్ మారిందని ఆమె



వ్యాఖ్యానించారు. మమతా వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ నుంచి ఇప్పటివరకు అధికారిక స్పందన రాలేదు. అయితే ఈ వ్యవహారం రాజకీయంగా మరింత వేడెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్, అలాగే ప్రతిపక్షాల మధ్య ఈ అంశంపై వాదనలు కొనసాగనున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఒకవైపు దేశవ్యాప్తంగా ఎన్నికల ఏర్పాట్లపై దృష్టి పెట్టాల్సిన సమయంలో, ఎన్నికల కమిషన్ నిష్పాక్షికతపై ప్రశ్నలు లేవనెత్తడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మమతా చేసిన ఆరోపణలు రాబోయే ఎన్నికల ముందు రాజకీయ వాతావరణాన్ని మరింత ఉద్రిక్తం చేసే అవకాశం ఉందని అంటున్నారు.

# నోటిఫికేషన్‌కు ముందే పోరు

-మొదటిపేజీ తరువాయి

చేస్తున్నాయి. ప్రధానంగా లోక్‌సభ నియోజకవర్గాల వారీగా ఇన్‌ఛార్జులుగా నియమితులైన మంత్రులు తమ పరిధిలోని మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి సారించారు.

అభ్యర్థుల గుర్తింపు బాధ్యతలని అప్పగించడంతో క్షేత్రస్థాయిలో అధ్యయనం ప్రారంభించారు. ప్రతి వార్డుకు 5 నుంచి ఆరుగురు అభ్యర్థులను ఎంపిక చేయాలని పీసీసీ సూచించింది. పార్టీలో కొత్త, పాత నేతల మధ్య సమన్వయం కుదర్చడమే పెద్ద సవాలుగా భావిస్తుంది. రాష్ట్రంలో త్వరలో జరిగే ఎన్నికలను రెఫరెండంగా భావిస్తున్నట్లు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. సచివాలయంలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.



రూ. 170 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనుల : మున్సిపల్ ఎన్నికలను రిఫరెండంగా భావిస్తున్నట్లు చెప్పారు. ప్రజలను ఓట్లడిగే హక్కు ఒక్క కాంగ్రెస్‌కే ఉందని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడలో జరిగిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. గత 10 ఏళ్లలో చేయని అభివృద్ధిని 2 సంవత్సరాల్లోనే చేసి చూపించామని పునరుద్ఘాటించారు. కేసముద్రం, మహబూబాబాద్ మున్సిపాలిటీలలో 170 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు మంత్రులు సీతక్క, వాకిటి శ్రీహతితో కలిసి కలిసి మంత్రి పొన్నం శంకుస్థాపన చేశారు.

" నేటి బీఆర్‌ఎస్, ఎమ్మెల్యే తర్వాత స్థానిక ఎన్నికలు ఓడిపోయింది. అలాంటి పార్టీ ఇవాళ ఈ ప్రభుత్వాన్ని విమర్శిస్తోంది. రాజకీయం అంటే విమర్శలు, ప్రతి విమర్శలు మామూలే. కానీ, ఏది మంచి ఏది చెడు అనే ఆలోచన చేసే శక్తి మీకు ఉంది. రేవంత్ రెడ్డి ఈనాటి వరకు ఏమేమి పనులు చెప్పారో అన్ని పనులు చేసే ప్రభుత్వాన్ని నిండు మనస్సుతో ఆశీర్వదించండి. " – పొన్నం ప్రభాకర్, రవాణాశాఖ మంత్రి

"బడి కడితే తిడతారు. బస్టాండ్ కడితే తిడతారు. ఇలా ఇతరులపై బురద జల్లడం మానుకొండి. వాస్తవాల్లోకి వచ్చి, ఒక నిర్మాణాత్మకమైన ప్రతిపక్షంలా మాట్లాడండి." – సీతక్క, మహిళ,శిశు అభివృద్ధి శాఖ మంత్రి

గెలుపే లక్ష్యంగా బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు : పురపాలక ఎన్నికల కోసం బీఆర్‌ఎస్ ఇన్‌ఛార్జులను నియమించింది. ఎన్నికలు జరగనున్న కార్పొరేషన్లు, మున్సిపాల్టీల వారీగా సమన్వయ కర్తల జాబితాను పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్‌కి సీనియర్ నాయకుడికి ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగించారు. ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదు : జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. కొత్తగా ఏర్పడిన ఈ మున్సిపాలిటీ పరిధిలో 18 వార్డులను గెలిచి అధినాయకుడు కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ బెదిరింపు ధోరణిలో వ్యవహరిస్తుందని ఎవరు భయపడాల్సిన అవసరం లేదని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాలు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

**ప్రతిపక్ష నేతలు విమర్శలు**

గత పదేళ్లలో పరుగులు పెట్టిన కరీంనగర్ అభివృద్ధిని కాంగ్రెస్ సర్కార్ పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆరోపించారు. రాంనగర్‌లోని మున్నూరు కాపు సంక్షేమ సంఘ భవనాన్ని ప్రారంభించిన మాజీమంత్రి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. తాము చేస్తున్న సంక్షేమ పథకాల వల్లే ప్రజలు తమను ఆశీర్వదిస్తున్నారని అధికారంలో ఉన్న కాంగ్రెస్ నేతలు చెబుతుండగా, ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలు అసంతతృప్తితో ఉన్నారంటూ ప్రతిపక్ష నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. "మీ ముందు పెరిగిన బిడ్డను ఆదరించండి. ఈ బిడ్డలు ఎప్పుడు మీ వెంటే ఉంటారు. అంతే కానీ రాజకీయ స్వార్థం కోసం వచ్చిన వారు కాదు. వీరిని గెలిపిస్తే నన్ను గెలిపించినట్లే. " – గంగుల కమలాకర్, కరీంనగర్ ఎమ్మెల్యే

# సింగరేణి స్కామ్‌లో సీఎం రేవంత్ సూత్రధారి

-మొదటిపేజీ తరువాయి

కంటే 7 శాతం తక్కువకు ఖరారైన భూపాలపల్లి పనుల టెండర్లను, మూడు నెలల్లోనే మే 2025లో కొత్త నిబంధనలతో ఎందుకు జారీ చేశారని హరీశ్ రావు ప్రశ్నించారు. ఈ మార్పుల వల్ల పోటీ తగ్గి, సీఎం బంధువుకు చెందిన కంపెనీకి అంచనా కంటే ఎక్కువ ధరకు పనులు అప్పగించారని ఆరోపించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానంతో మొదటి లబ్ధి పొందింది సృజన్ రెడ్డికి చెందిన 'శోధా కన్‌స్ట్రక్షన్స్' అని ఆయన పేర్కొన్నారు. అవినీతిపై సూటిగా సమాధానం చెప్పకుండా, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంబంధం లేని పత్రాలు చూపి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని హరీశ్ రావు విమర్శించారు. కుంభకోణానికి బాధ్యులెవరు, ఎంత నష్టం వాటిల్లింది, ఎవరు లబ్ధి పొందారనే మూడు ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. సింగరేణికి వచ్చిన సుమారు రూ. 6,900 కోట్ల లాభాలను కాంగ్రెస్ ప్రభుత్వం దాచిపెట్టి, కార్మికుల బోనస్‌ను తగ్గించిందని కూడా ఆయన ఆరోపించారు. సింగరేణిలో 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం ఈ అవినీతిపై మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోందని,




సింగరేణిని ప్రైవేటీకరించేందుకు కాంగ్రెస్, బీజేపీలు కలిసి పనిచేస్తున్నాయని విమర్శించారు.

**సైట్ విజిట్ రూల్ పెట్టిన టెండర్లన్నీ రద్దు చేయాలి: హరీశ్ రావు**

బొగ్గు గనుల టెండర్లలో అక్రమాలను తాము బయటపెట్టడంతో ప్రభుత్వం నైనీ టెండర్లను రద్దు చేసిందని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత హరీశ్ రావు ఆరోపించారు. అయితే, ఈ బొగ్గు కుంభకోణం బయటపెట్టినందుకు తమపై కక్షగట్టి కాంగ్రెస్ ప్రభుత్వం బురద జల్లుతోందని ఆయన ఆరోపించారు. 2018 నుంచే టెండర్ల ఖరారుకు సైట్ విజిట్ నిబంధన ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గత బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని నిందించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. భట్టి విక్రమార్క తన నలభై ఏళ్ల రాజకీయ అనుభవాన్ని ఉపయోగించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బొగ్గు స్కామ్ నుంచి రేవంత్ రెడ్డిని బయటపడేసేందుకు ప్రయత్నించారని విమర్శించారు. నిజానికి 2025 మేలో సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధన వచ్చిందని హరీశ్ రావు చెప్పారు. ఈ నిబంధన వల్ల లబ్ధి పొందిన మొదటి వ్యక్తి సృజన్ రెడ్డి అని చెప్పారు. సృజన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ బంధువు కావడంతో టెండర్లలో ఎలాంటి స్కామ్ జరగలేదంటూ భట్టి విక్రమార్క ప్రజలను నమ్మించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఎలాంటి స్కాం జరగనప్పుడు నైనీ టెండర్లు ఎందుకు రద్దు చేశారని హరీశ్ రావు ప్రభుత్వాన్ని నిలదీశారు. నైనీ టెండర్లు మాత్రమే కాదు.. సైట్ విజిట్ విధానం అమలు చేసిన టెండర్లన్నీ రద్దు చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# చిన్నారుల అశ్లీల వీడియోలు చూశారంటూ బెదిరింపులు


**హైదరాబాద్:** 'చిన్నారుల అశ్లీల వీడియోలు చూశారు.. మీపైన ఫిర్యాదు వచ్చింది. మీ ఫోన్ నంబర్, ఐపీ అడ్రస్‌లు మా వద్ద ఉన్నాయి. మేము చెప్పినట్టుగా డబ్బులు పంపకపోతే మీపై కేసులు నమోదు చేస్తాం'అని బెదిరింపు ఈమెయిల్స్‌తో కూడిన లేఖలను సైబర్ నేరగాళ్లు పంపుతున్నారు. కేంద్ర హోంశాఖకు చెందిన ఐ4సీ (ఇండియన్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్) పేరిట దేశవ్యాప్తంగా వేలాది మందికి ఈ తరహా ఈమెయిల్స్ వస్తున్నాయని తెలిసింది. ఈ తరహా మెయిల్స్‌లో అధికారుల పేర్లు, వారి హోదాలు చట్టంలోని సెక్షన్లను కూడా జత చేస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు. అమాయకులను మరింత బురిడి కొట్టించేలా పలు దర్యాప్తు సంస్థల లోగోలను పైభాగంలో వాడి నిజమైన నోటీసుల మాదిరిగా వాటిని రూపొందిస్తున్నారని తెలిపారు. అయితే ఐ4సీ, ఇంటెలిజెన్స్ బ్యూరో, కస్టమ్స్‌తో పాటు ఇతర దర్యాప్తు సంస్థల పేరిట వచ్చే ఈ తరహా ఈమెయిల్స్ నమ్మి మోసపోవద్దని అధికారులు హెచ్చరించారు. ఏ ప్రభుత్వ ఏజెన్సీ ఇలాంటి ఈమెయిల్స్ పంపదని పేర్కొన్నారు. ఇలాంటి అనుమానాస్పద ఈమెయిల్స్‌తోపాటు వాటిలోని లింక్‌లపై ఎట్టిపరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దని సూచించారు. ఇలాంటి అనుమానాస్పద ఈమెయిల్స్‌కు సంబంధించిన సమాచారాన్ని సైబర్ క్రైం పోలీసులకు తెలియజేయాలన్నారు.



## విగ్రహాలు ఉండవు.. గంటలూ మోగవు..

# సమ్మక్క, సారలమ్మ కంటే ఆమెకే తొలి పూజ..

**వరంగల్ :** దట్టమైన అడవి.. పక్కనే చిలకలగుట్ట.. చెంతనే జంపన్న వాగు.. అలాంటి చోట వెలిశారు సమ్మక్క, సారలమ్మ, జంపన్న, పగిడిద్దరాజు.. తాము వెలసిన ప్రాంతానికి మేడారం అని పేరు పెట్టుకున్నారు. ఏ ముహూర్తంలో అయితే ఆదివాసి దేవతామూర్తులు తమ ప్రాంతానికి మేడారం అని పేరు పెట్టుకున్నారో.. అప్పటినుంచి ఆ ప్రాంతం భక్తజనం గుడారంగా మారిపోయింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే జాతర కన్నుల పండువగా సాగుతూ ఉంటుంది. లక్షల మంది భక్తులు ఈ జాతరకు వస్తూ ఉంటారు. తద్వారా ఈ జాతర ఆసియాలోనే అతిపెద్ద గిరిజన ఉత్సవంగా పేరు తెచ్చుకుంది.మేడారంలో సమ్మక్క, సారలమ్మ కు ప్రత్యేకంగా విగ్రహాలు ఉండవు. అక్కడ గంటలు కూడా మోగవు. వేదమంత్రాలు మచ్చుకు కూడా వినిపించవు. అక్కడ ఉన్నది కేవలం ప్రకృతి మాత్రమే. అ ప్రకృతిలోనే ఆ ఆదివాసి దేవతామూర్తులు కొలువై ఉన్నారు. వాస్తవానికి మేడారాన్ని చాలామంది ఒక జాతరలాగా భావిస్తుంటారు. ఉత్సవం లాగా పేర్కొంటారు. కానీ అక్కడ జరిగేది అంతకుమించి. ఒక రకంగా చెప్పాలంటే లక్షల మంది భక్తుల హృదయాలను కదిలిస్తుంది మేడారం. వారిలో ఆధ్యాత్మిక శక్తిని పెంపొందిస్తుంది ఆ ఉత్సవం. అందువల్లే సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకోవడానికి ఎంతో దూరం నుంచి భక్తులు వస్తుంటారు. గద్దెల వద్ద బంగారాన్ని సమర్పించి తమ మొక్కులు. తీర్చుకుంటారు. మేడారంలో ధీర వనితలుగా సమ్మక్క, సారలమ్మ రూపాంతరం చెందడం వెనుక అనేక కథలు ఉన్నాయి. ముఖ్యంగా కాకతీయ సేనలను ఎదిరించడంలో సమ్మక్క వీరత్వాన్ని ప్రదర్శించింది. తమ జాతి కోసం పోరాటాన్ని చేసింది. అందువల్లే ఆదివాసీలు సమ్మక్కను తమ ఇంటి ఆడబిడ్డగా కొలుస్తూ ఉంటారు. వీరత్వానికి సారలమ్మను ప్రతీకగా భావిస్తుంటారు. కాకతీయ సేనలకు వ్యతిరేకంగా సమ్మక్క కత్తి దూసింది. తమ ప్రాంత ప్రజలను కాపాడేందుకు వీర వనితగా అవతరించింది. కొలిచి మొక్కితే కోరికలు తీర్చే తల్లిగా సారలమ్మ రూపాంతరం చెందింది. ఇక



సమ్మక్క సోదరి నాగులమ్మ కూడా ఇక్కడ విశేషమైన పూజలు అందుకుంటుంది. సమ్మక్క సోదరి నాగులమ్మ పగిడిద్దరాజును వివాహం చేసుకున్నట్టు ఇక్కడ గిరిజనులు చెబుతుంటారు. కాకతీయులతో నాడు జరిగిన పోరాటంలో నాగులమ్మ వీరోచితంగా పోరాడింది. ఆ తర్వాత సంపెంగ వాగు (ఇప్పుడు జంపన్న వాగు) లో ఆమె వీరమరణం పొందారు. ఆమె జ్ఞాపకార్థం అక్కడ గద్దె నిర్మించారు. మేడారం జాతర సందర్భంగా తొలి పూజలను నాగులమ్మకే చేస్తారు. నాగులమ్మ గద్దె వద్ద పూజలు చేసిన వారికి సంతాన ప్రాప్తి కలుగుతుందని నమ్ముతుంటారు. అందువల్లే సంతానం లేని వాళ్ళు ఆ గద్దె వద్ద విశిష్టమైన పూజలు చేస్తారు. జంపన్న వాగులో పుణ్య స్నానాలు చేసి.. సమ్మక్క, సారలమ్మకు మొక్కులు చెల్లించుకుంటారు.

## జన సంద్రంగా మేడారం

-మొదటిపేజీ తరువాయి

చేసుకుంటున్నారు. అటవీ ప్రాంతంలో స్వచ్ఛమైన ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ సంతోషంగా కుటుంబాలతో సేద తీరుతున్నారు. భక్తులు బస్సులు, కార్లు, డీసీఎంలు ఇలా ప్రైవేటు వాహనాల్లో ఒకేసారి రావడంతో తాడ్వాయి–మేడారం దారిలో ట్రాఫిక్ ఏర్పడి నెమ్మదిగా కదులుతున్నాయి. నీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ : మరో రెండు రోజుల్లో వనదేవతల మహాజాతర వైభవంగా ప్రారంభం కానుంది. జాతరకు ముందే భక్తుల రద్దీ యధావిధిగా కొనసాగుతూనే ఉంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారి గద్దెలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ రేయింబవళ్లు అక్కడే ఉండి ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. క్యూలైన్లలో భక్తులు ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు చేపట్టారు. జాతరకు వచ్చే బాలింతలు పిల్లలకు పాలిచ్చేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేశారు. జంపన్నవాగు పొడువునా వాటర్ ట్యాపులు, మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేశారు. వాగులో జలాలు కలుషితం కాకుండా నిరంతరం క్లోరినేషన్ చేపడుతున్నారు.

ఇక మేడారంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్టాండ్‌ను మంత్రి సీతక్కతో కలిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. మహా జాతరకు భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో 4 వేల స్పెషల్ బస్సులను రాష్ట్ర నలుమూలల నుంచీ నడుపుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అవసరాన్ని బట్టి బస్సులు సంఖ్యను పెంచేందుకు రవాణా శాఖ సిద్ధంగా ఉందని వెల్లడించారు. మహాజాతరకు వచ్చే మహిళలు ఉచిత బస్సులను వినియోగించుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. మహాజాతరకు మరో రెండు రోజులే సమయం ఉండడంతో అధికారులు తుది ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పారిశుధ్య నిర్వహణ నుంచి నిరంతర నీటి సరఫరా వరకూ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.

మేడారం జాతరలో చిన్నారులు, వృద్ధులు తప్పిపోకుండా పోలీసు శాఖ వినూత్నంగా చేపట్టిన మేడారం 2.0లో భాగంగా టీజీ క్వెస్ట్ విధానాన్ని అమలు చేస్తోంది. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత డ్రోన్ల వ్యవస్థ సహకారంతో దారి తప్పిపోయిన వారిని గుర్తించి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చడం కోసం చిల్డ్రన్ ట్రాకింగ్ మానిటరింగ్ సిస్టమ్ (సీటీఎంఎస్) రూపొందించారు. రాష్ట్రం నలుమూలల నుంచి మేడారం వచ్చే మార్గాల్లోనే రిస్ట్ బ్యాండ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాటిలో పిల్లలు, వృద్ధుల పేరు, సంరక్షకుడి పేరు, ఫోన్ నంబర్ నమోదు చేసుకొని క్యూఆర్ కోడ్ ముద్రించిన రిస్ట్ బ్యాండ్‌ను చేతికి వేస్తున్నారు. జాతరలో తప్పిపోతే దాన్ని స్కాన్ చేసి సులువుగా చిరునామా తెలియడంతో కుటుంబ సభ్యులకు అప్పగించే ప్రక్రియ చేపడతారు.

**రిస్ట్ బ్యాండ్ వేసే కేంద్రాలు ఇవే :** హనుమకొండలోని హయగ్రీవాచారి మైదానం, వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లు, ఉప్పల్, హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, కరీంనగర్, పరకాల, పెద్దపల్లి, మంథని, ఏటూరునాగారం, కాటారం బస్టాండ్లు.

## జాగృతి పార్టీలో చేరండి..



**హైదరాబాద్ :** టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక సూచన చేశారు. మహేశ్ కుమార్ గౌడ్‌ను జాగృతి పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జాగృతిలో చేరితే ఆయనకు మంచి పోస్ట్ ఇస్తానంటూ ఆఫర్ చేశారు. ఆదివారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియాతో కవిత మాట్లాడారు.

**కాంగ్రెస్ ఓడిపోయే పార్టీ..**

తనను కాంగ్రెస్‌లో చేర్చుకోమని టీపీసీసీ అధ్యక్షుడు అంటున్నారని కవిత అన్నారు. అసలు తానేందుకు కాంగ్రెస్‌లో చేరతాను..? అంటూ ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయే పార్టీ అని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో జాగృతి గెలువబోతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తనను బద్నాం చేసే పనిలో మహేశ్ గౌడ్ ఉన్నారని ఆరోపించారు. తాను కాంగ్రెస్‌లో చేరతానని మహేశ్ కుమార్ గౌడ్‌కు కల వచ్చిందా..? అని ఎద్దేవా చేశారు. ఆయన మానసిక పరిస్థితి చెక్ చేసుకోవాలని హితవు పలికారు. బలమైన రాజకీయ పార్టీగా జాగృతిని మార్చే ప్రయత్నం చేస్తున్నానని కవిత పేర్కొన్నారు.

**సృజన్‌రెడ్డికి కాంట్రాక్ట్‌లు ఇప్పించిందే హరీశ్‌రావు...**

మాజీ మంత్రి హరీశ్‌రావు టార్గెట్‌గా కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. 'సృజన్ రెడ్డికి కాంట్రాక్టులు ఇప్పించింది హరీశ్‌రావే. సృజన్‌రెడ్డి పెద్ద తిమింగలంగా మారటానికి ఆయనే కారణం. సృజన్‌రెడ్డి.. రేవంత్‌రెడ్డి బావమరిది అని హరీశ్‌రావుకు అప్పుడు తెలియదా..?. ఆయన తవ్విన గుంతలో మాజీ మంత్రి కేటీఆర్ పడటం బాధాకరం. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాయనని హరీశ్‌రావు అనటం దళిత ఉప ముఖ్యమంత్రిని అవమానించటమే. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి మాత్రమే లేఖ రాస్తానని హరీశ్‌రావు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అడగకుండా రాష్ట్రానికి సీబీఐ ఎలా వస్తుంది..?. సీనియర్ అయిన హరీశ్‌రావుకు ఈవిషయం తెలియదా?. 2014 నుంచి జరిగిన సింగరేణి టెండర్లపై విచారణ జరపాలని ఆయన అంటున్నారు. అంటే కేసీఆర్ పాలనపైనా హరీశ్‌రావు విచారణ కోరుతున్నట్లే కదా..?' అని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు.

**హరీశ్‌రావు బాధ కమీషన్ల కోసమే..**


'హరీశ్‌రావు లేఖ రాయగానే కిషన్‌రెడ్డి మీటింగ్ పెడుతున్నారు. హరీశ్‌రావు బాధ అంతా ఆయన కమీషన్ల కోసమే. ఆయనకు చెందిన కంపెనీకి సింగరేణి టెండర్ ఎలా వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న బొగ్గు గనులను తెలంగాణకు కేటాయించటానికి కిషన్‌రెడ్డి చొరవ తీసుకోవాలి. బీఆర్‌ఎస్ కాంట్రాక్టర్ల పక్షాన మాట్లాడటం బాధాకరం. జీతాలు ఇవ్వటానికి కూడా సింగరేణి వద్ద నిధులు లేవు. జాగృతి రెండేళ్లుగా సింగరేణి టెండర్‌లపై మాట్లాడుతుంటే భట్టి విక్రమార్క కనీసం స్పందించలేదు. సింగరేణికి చెందిన 25టెండర్లలో ఎక్కువ బీఆర్‌ఎస్ నేతలకు చెందిన కంపెనీలకే దక్కాయి. ఓబీ వర్క్‌కు సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం తీసుకురావడం కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు. సింగరేణి కార్మికుల కోసం జాగృతి పోరాటం చేస్తుంది' అని కవిత స్పష్టం చేశారు.

## కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని దోచుకున్నారు



**కొత్తగూడెం (సింగరేణి):** మాజీ సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని దోచుకున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన భాజపా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. "దోచుకున్నది పంచుకోవడంలో ఏర్పడిన విభేదాల కారణంగానే కేసీఆర్ కుటంబం విచ్ఛిన్నమైంది. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లు రెండూ డూప్ ఫైట్లు నిర్వహించుకుంటున్నాయి. సింగరేణి సంస్థను గతంలో బీఆర్‌ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటోంది. డబ్బు కోసం పార్టీలు మారుస్తూ రాజ్యాంగానికి తూట్లు పట్టిస్తున్న కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు మున్సిపాలిటీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని" అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో భాజపా అభ్యర్థులు పోటీ చేయాలని ఆ పార్టీ నిర్ణయించిందన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి కాషాయం జెండాను ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# ప్రతి విషయాన్ని మర్చిపోతున్నారా?



మారుతున్న లైఫ్‌స్టైల్, పని ఒత్తిడి కారణంగా ప్రస్తుతం చాలా మంది అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. వాటిలో మతిమరుపు, మెదడుపనితీరు నెమ్మదించడం. ఈ సమస్యను పరిష్కరించుకోవడానికి చాలా మంది అనేక హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతుంటారు. కానీ దీని వల్ల పూర్తి పరిష్కారాన్ని పొందలేరు. అయితే మన రోజువారి జీవనశైలిలో కొన్ని అలవాట్లు అలవర్చుకోవడం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చు డాక్టర్ బిప్లాబ్ దాస్ చెబుతున్నారు.వ్యాయామం: ఈ కొన్ని చిన్న చిన్న అలవాట్ల కారణంగానే నా జీవితంలో మెదడు పనితీరును మెరుగుపర్చుకున్నానని డాక్టర్ చెబుతున్నారు. అందులో మొదటి వ్యాయామం. వర్కౌట్స్ చేయడం అనేది కేవలం కండరాల పెరుగుదలకు, బరువు తగ్గడమే కాకుండా మెదడుకు రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. దీని వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతంది. అలాగే కొత్త నాడీ కనెక్షన్‌లను పెంచడంలో సహాయపడుతుంది. కాబట్టి క్రమం తప్పకుండా వ్యాయామం, రన్నింగ్, ద్యానం, యోగా వంటి సాధనాలతో మీ మెదడు పనితీరుతో పాటు దాని వృద్యాప్యాన్ని కూడా తగ్గించుకోవచ్చు. సరైన నిద్ర: నిద్ర అనేది కేవలం సోమరితనం కాదని.. ఇది మెదడు పనితీరును మెరుగుపర్చడంలో అద్భుతంగా పనిచేస్తుందని ఆయన చెబుతున్నారు. మనం నిద్రపోయేప్పుడు మన మనస్సులోని చెడు ఆలోచనలను మెదడు తొలగిస్తుందని..జ్ఞాపకాలను ఏకీకృతం చేస్తుంది. భావోద్వేగ నియంత్రణను రీసెట్ చేస్తుందన్నారు. దీని వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుందననారు. అందుకే రోజుకూ 7-8గంటల సరైన నిద్ర అవసరమని చెబుతున్నారు. కొత్త విషయాలను తెలుసుకోవడం: చాలా మంది ఏదైనా క్లిష్టమైన విషయాన్ని నేర్చుకోవడానికి వెనకాడుతారు. కానీ అలాంటి వాటిని సాధించేందుకు శ్రమించడం,కొత్త నైపుణ్యం, కొత్త భాష, తెలియని అంశాలు నేర్చుకోవడం ద్వారా మెదడు పనితీరు మెరుగుపడుతుందని ఆయన చెబుతున్నారు. అలాగే మీరు రోజుచేసే పనుల్లో కూడా కొత్త దనాన్ని వెతుక్కోవడం వల్ల మీరు మెదడు పనితీరును మెరుగుపర్చుకోవచ్చు. సరైన ఆహారం: మనం తీసుకునే ఆహారం మన మొత్తం ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపుతుంది. కాబట్టి మనం సరైన ఆహారం తీసుకోవచ్చడం చాలా ముఖ్యం. ముఖ్యంగా మెదడు పనితీరుకు మెరుపర్చడంలో కీలక పాత్ర పోషించే కూరగాయలు, పండ్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, గింజలు, చేపలు, నీరు తీసుకోవడం మంచింది. అలాగే ఎక్కువ ప్రాసెస్ చేసి ఆహారాలకు దూరంగా ఉండాలి. పోషకాలు ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవడం వల్ల మీ మెదడుకు పోషకాలు అంది అది యాక్టీవ్‌గా పనిచేస్తుంది. మనఃశాంతి: ప్రస్తుతం రోజులో ప్రతి ఒక్కరికి పని ఒత్తడి పెరిగింది. దీర్ఘకాలిక ఒత్తిడి అనేది అన్నింటికంటే వేగంగా మొదడు పనితీరును దెబ్బతీస్తుంది. కాబట్టి మీరు వీలైనంత వరకు మానసికంగా ఆనందంగా ఉండేందుకు ప్రయత్నించండి. ఒత్తిడి తగ్గించే అలవాట్లను అవర్చుకోండి. అంటే మ్యూజిక్ వినడం, వ్యాయామం, యోగా, దాన్యం, ఒంటరిగా చిన్న నడకలు చేయడం వంటివి నా నాడీ వ్యవస్థను ప్రశాంతపరుస్తాయి. ప్రశాంతమైన మెదడు ఆరోగ్యకరమైన మెదడు, వృద్ధాప్యం విషయానికి వస్తే భావోద్వేగ నియంత్రణ జ్ఞాపకశక్తి వలె అంతే ముఖ్యమైనది. ఈ అలవాట్లను మీ జీవనశైలిలో చేర్చుకోవడం ద్వారా మీ మెదడు పనితీరును మెరుగుపర్చుకోవచ్చు.



## కాళ్లకు నల్ల దారం కట్టేటప్పుడు
# ఈ నియమాలు పాటించాల్సిందే

సాధారణంగా చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు చాలామంది దిష్టి తగలకుండా ఉండాలని కాళ్లకు నల్ల దారం కట్టుకుంటారు. అయితే, ఈ దారం కట్టే విషయంలో కొన్ని శాస్త్రోక్తమైన నియమాలు పాటించినప్పుడే పూర్తి ఫలితం ఉంటుందని పండితులు చెబుతున్నారు.నల్ల దారం కేవలం అందం కోసం కాకుండా, ప్రతికూల శక్తుల నుంచి మనల్ని కాపాడే ఒక రక్షణ కవచంలా పనిచేస్తుందని ఆధ్యాత్మిక నిపుణుల నమ్మకం. అందుకే దీనిని ధరించే సమ యంలో సరైన పద్ధతులను అనుసరించడం ఎంతో ముఖ్యం.ఈ నల్ల దారాన్ని ధరించడానికి వారంలో అన్ని రోజులు అనుకూలం కావు. ముఖ్యంగా మంగళవారం లేదా శనివారం రోజున ఈ దారాన్ని ధరించడం అత్యంత శుభకరమని వేద పండితులు సూచిస్తున్నారు. ఈ రెండు రోజులు హనుమంతుడు మరియు శని దేవుడికి ప్రీతికరమైనవి కావడంతో, ఆ సమయంలో దారం కట్టుకోవడం వల్ల గ్రహ దోషాలు తొలగిపోతాయి. దుష్ట శక్తుల ప్రభావం మనపై పడకుండా ఉండాలంటే ఈ నిర్ణీత రోజుల్లోనే దారాన్ని ధరించడం శ్రేయస్కరం.స్త్రీ పురుషులు ఈ దారాన్ని ధరించే విధానంలో కూడా స్పష్టమైన భేదాలు ఉన్నాయి. పురుషులు తమ కుడి కాలికి నల్ల దారాన్ని కట్టుకోవాలని, అలాగే స్త్రీలు ఎడమ కాలికి ధరించాలని శాస్త్రం చెబుతోంది. ఇలా చేయడం వల్ల శరీరంలోని శక్తి కేంద్రాలు ఉత్తేజితమై సానుకూల ఫలితాలు వస్తాయని భావిస్తారు. అలాగే, దారం కట్టే సమయంలో దానికి తొమ్మిది ముడులు వేయడం అత్యంత ప్రధానమైన విషయం. ఈ తొమ్మిది ముడులు నవగ్రహాలకు సంకేతంగా పరిగణించబడతాయి. నల్ల దారం విషయంలో మరో ముఖ్యమైన జాగ్రత్త ఏమిటంటే, అది పూర్తిగా నలుపు రంగులోనే ఉండాలి. ఆ దారంలో వేరే ఏ ఇతర రంగులు కలిసి ఉండకూడదు. కేవలం శుద్ధమైన నలుపు రంగు మాత్రమే దిష్టిని పీల్చుకునే శక్తిని కలిగి ఉంటుంది.

# ఈ చిట్కాలు పాటించారంటే.. పెద్ద దుప్పటి ఉతకడం చాలా ఈజీ..



శీతాకాలం ప్రారంభంలో, మనం ఇంట్లో ఉన్న పెద్ద దుప్పట్లు, ఉన్ని బట్టలు,స్వెటర్లన్నింటినీ ఉతికి పారవేస్తాము. చలి వాతావరణం మొదలైన తర్వాత, వాటిని ఉతకడం కొంచెం ఇబ్బందిగా ఉంటుంది. వాటిని ఎండబెట్టడం, స్టోర్ చేయడం మరింత ఇబ్బందికరంగా ఉంటుంది. ఇంట్లో దుప్పట్లు ఎత్తి ఉతకడానికి చాలా పెద్దవిగా, బరువుగా ఉన్నాయా? మీ చేతులు, కాళ్ళు అన్నీ తడిసిపోయాయా? ఈ చిన్న చిట్కాలను అనుసరించండి. ఎంత పెద్ద దుప్పటి అయినా, మీరు దానిని సులభంగా ఉతకవచ్చు. దుప్పట్లను ఎన్నిసార్లు ఉతకాలి?: మనం వేసుకునే దుస్తులను రోజుకు ఒకటి లేదా రెండుసార్లు ఉతుకుతాము, కానీ మనం ప్రతిరోజూ ఉపయోగించే తువ్వాళ్లు, దుప్పట్లను అప్పుడప్పుడు మాత్రమే ఉతుకుతాము, ఇది చాలా చాలా తప్పు పని. బెడ్ షీట్లను కనీసం వారానికి ఒకసారి ఉతకాలి, ఇతర బెడ్ షీట్లను మార్చాలి, దిండు కవర్లను కూడా వారానికి ఒకసారి ఉతకాలి. దుప్పట్లను కనీసం నెలకు ఒకసారి ఉతికి, ఎండలో బాగా ఆరబెట్టి, తరువాత ఉపయోగించాలి. బరువైన దుప్పట్లు, స్వెటర్లను ఉతకడం: మనం సన్నని పరుపులను సులభంగా ఉతకగలం, కానీ బరువైన దుప్పట్లు, స్వెటర్లను ఉతకడం చాలా పెద్ద పని. మీరు ఎంత ప్రయత్నించినా, దుమ్ము, ధూళి పూర్తిగా తొలగించబడకపోవచ్చు లేదా ఉతికిన తర్వాత దానిలో మిగిలి ఉన్న నీటిని పిండడం పెద్ద సవాలుగా ఉండవచ్చు. ఈ సమస్యలన్నింటికీ మేము ఒక పరిష్కారాన్ని చూద్దాం. బరువైన దుప్పట్లను సులభమైన మార్గంలో ఎలా ఉతకాలి: దీని కోసం ఒక పెద్ద, వెడల్పు గల టబ్, మరిగించిన నీళ్లు, డిటర్జెంట్ పౌడర్ - అవసరమైన పరిమాణం,షాంపూ ప్యాకెట్ - 5 కావాలి. ఈ నాలుగు వస్తువులు మాత్రమే సరిపోతాయి. మీరు ఎటువంటి మానవీయ జోక్యం లేకుండా ఏ పెద్ద దుప్పటినైనా సులభంగా ఉతకవచ్చు. కొంచెం మురికి కూడా ఉండదు. అది కొత్త దుప్పటిలా మెరుస్తుంది. మొదటి దశ - నానబెట్టడం: ఒక పెద్ద డబుల్ డిటర్జెంట్ పౌడర్, షాంపూ తీసుకొని వాటిలో మరిగించిన నీళ్లు, కలపండి. తరువాత ఉతకాల్సిన బట్టలు, దుప్పటి, బెడ్ షీట్ సెట్ వంటివి అందులో వేసి బాగా నానబెట్టండి. కనీసం 2 నుండి 3 గంటలు నానబెట్టడం మంచిది. బ్రష్ తో స్క్రబ్ చేయండి: మూడు గంటల తర్వాత తడిసిన దుప్పట్లను బయటకు తీస్తే, నీళ్ళు, మురికి అన్నీ బయటకు వస్తాయి. దుప్పటి కొంతవరకు శుభ్రంగా ఉంటుంది. అక్కడక్కడ మరకలు ఉంటాయి. మురికి ఉందని మీరు అనుకుంటే, లాండ్రీ బ్రష్‌తో మురికిగా ఉన్న ప్రాంతాలను తేలికగా రుద్దండి. ఎలా పిండి ఆరబెట్టాలి: దుప్పటిలోని మురికిని తొలగించినట్లే, దుప్పటిని కడిగి, పిండడం అతిపెద్ద పని. మీరు పెద్ద దుప్పట్లను చేతితో పిండలేరు, ఎందుకంటే అది మీ చేతులకు చాలా బాధ కలిగిస్తుంది. కాబట్టి, దానిని నీటిలో బాగా కడిగి, బాత్రూంలో ఒక పెద్ద గోడ లేదా పైపుపై వేలాడదీయండి. ఒక గంటలో, దుప్పటిలోని అదనపు నీరు పూర్తిగా పోతుంది. దాని బరువు కూడా కొంచెం తగ్గుతుంది. ఆ తర్వాత, మీరు దానిని సాధారణ డ్రైయింగ్ రాక్‌పై ఆరబెట్టి స్టోర్ చేయవచ్చు.

# చలికాలంలో చర్మం మెరిసిపోవాలా?



చలికాలంలో చర్మం పొడిబారిపోవడం, పగుళ్లు రావడం సర్వసాధారణం. దాని నుంచి బయటపడడానికి మార్కెట్‌లో దొరికే మాయిశ్చరైజర్లు, రకరకాల వాజిలైన్లు వాడేస్తుంటాం. అవి చర్మాన్ని పొడిబారకుండా కొంత సమయం కాపాడుతాయి. అయితే మన వంటింట్లో ఉండే ఒక అద్భుతమైన నూనె ఈ సమస్యలన్నింటికీ చెక్ పెడుతుంది. చలికాలం రాగానే చర్మం సహజమైన తేమను కోల్పోతుంది. లోషన్లు, క్రీములు ఎన్ని రాసినా కొద్దిసేపటికే మళ్ళీ చర్మం పొడిబారిపోతుంటుంది. ఇలాంటి సమయంలో మన పూర్వీకులు వాడిన ఒక సహజ సిద్ధమైన చిట్కా అద్భుతంగా పనిచేస్తుంది. అదే 'ఆవనూనె'. ఘాటైన వాసన ఉన్నప్పటికీ, చర్మ సంరక్షణలో దీనికి సాటిలేదు. నేచురల్ మాయిశ్చరైజర్: ఆవనూనెలో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఇది చర్మం లోపలి పొరల వరకు వెళ్లి తేమను అందిస్తుంది, తద్వారా చర్మం మృదువుగా మారుతుంది. టాన్ తొలగిస్తుంది: ఎండ వల్ల కలిగే నలుపును (ఇజీని) తొలగించడంలో ఇది మొనగాడు. ఆవనూనెను శనగపిండి, పెరుగుతో కలిపి ప్యాక్‌లా వేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. యాంటీ బాక్టీరియల్ గుణాలు: ఇందులో ఉండే యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు చర్మంపై వచ్చే ఇన్ఫెక్షన్లను, దద్దుర్లను నివారిస్తాయి. వృద్ధాప్య ఛాయలను అడ్డుకుంటుంది: క్రమం తప్పకుండా ఆవనూనెతో మసాజ్ చేయడం వల్ల చర్మంపై ముడతలు తగ్గి, వయసు పైబడిన లక్షణాలు త్వరగా రావు. చర్మ రంధ్రాల శుభ్రత: చర్మంపై పేరుకుపోయిన మురికిని, వ్యర్థాలను తొలగించి రంధ్రాలను శుభ్రపరుస్తుంది. రక్త ప్రసరణ మెరుగు: ఆవనూనెతో మసాజ్ చేయడం వల్ల శరీరంలో రక్త ప్రసరణ పెరిగి, చర్మం సహజమైన కాంతిని సంతరించుకుంటుంది. పగిలిన పెదవులకు పరిష్కారం: రాత్రి పడుకునే ముందు నాభి (బొడ్డు) లో రెండు చుక్కల ఆవనూనె వేసుకుంటే, పెదవుల పగుళ్లు తగ్గి ఎర్రగా మారుతాయి. సన్ స్క్రీన్‌లా పనిచేస్తుంది: బయటకు వెళ్ళే ముందు స్వల్పంగా రాసుకుంటే ఇది సూర్యుడి నుంచి వచ్చే హానికరమైన అతి?నీలలోహిత కిరణాల నుండి చర్మాన్ని కాపాడుతుంది. డార్క్ స్పాట్స్ మాయం: ముఖంపై ఉండే నల్లటి మచ్చలను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. నొప్పుల నుండి ఉపశమనం: చలికాలంలో చర్మంతో పాటు కండరాల నొప్పులు కూడా వేధిస్తాయి. గోరువెచ్చని ఆవనూనె మసాజ్ బాడీ పెయిన్స్ నుండి రిలీఫ్ ఇస్తుంది. మరి ఇంకెందుకు ఆలస్యం? ఈ చలికాలం ఖరీదైన కాస్మెటిక్స్ కంటే మన ఆవనూనెను నమ్మి చూడండి. ఫలితం మీకే కనిపిస్తుంది. అయితే సెన్సిటివ్ స్కిన్ ఉన్నవారు ఒకసారి ప్యాచ్ టెస్ట్ చేసుకుని వాడటం మంచిది.

# దిగుబడిన కష్టాలు

**జిల్లాలో మిర్చి తోటలపై 'నల్లి' తెగులు**
**దిగుబడులపై తీవ్ర ప్రభావం**
**నష్టాల ఊబిలో రైతన్నలు**
**క్వింటా రూ.21 వేలు దాటినా దిగాలే**
**ఏటా తగ్గుతున్న సాగు విస్తీర్ణం**



**ఎటపాక:** ఎర్ర బంగారమైన మిర్చికి 'ధర'హారం వచ్చింది.. అంచనాలకు మించి రేటు పెరిగింది.. ప్రస్తుతం ఈ సాగులో నల్లి తెగులు దిగుబడులపై ప్రభావం చూపుతోంది.. ఫలితంగా ధర బాగున్నా రైతులకు కష్టమే మిగులుతోంది.. ఐదేళ్ల నుంచి అనేక ఒడుదొడుకులు ఎదుర్కొంటూ మిర్చి తోటలు సాగు చేస్తున్నా ఫలితం లేకుండా పోతుంది. ఎంతో ఆశతో సాగు చేస్తున్న వాణిజ్య పంట మిర్చి ఈ ఏడాదీ కంటనీరు పెట్టించింది. జిల్లాలో ప్రధానంగా చింతూరు, వీఆర్‌పురం, కూనవరం, ఎటపాక మండలాలు, పోలవరం ముంపు భూములతో సహా సుమారు 6 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగు చేస్తున్నారు. అయితే ఉద్యాన శాఖ లెక్కల ప్రకారం 2,300 ఎకరాల్లో మిర్చి సాగు చేస్తున్నట్లు గుర్తించారు. ఐదేళ్ల కిందట సుమారు 10 వేల ఎకరాల్లో సాగు చేసేవారు. రాను రాను సగం వరకూ విస్తీర్ణం తగ్గిపోయింది. నల్లి ప్రభావంతో ఈ ఏడాది కూడా మిర్చి సాగులో దిగుబడులు తగ్గుతున్నాయి. ఎకరా మిర్చి సాగుకు సుమారు రూ.1.20 లక్షల వరకూ పెట్టుబడి పెట్టారు. అయితే ప్రస్తుతం ఎర్ర, నల్ల నల్లి తెగుళ్లు మిర్చి తోటలను ఆశించాయి. వీటి ప్రభావం నుంచి పంటను కాపాడుకునేందుకు ఎన్ని పురుగు మందులు పిచికారీ చేసినా ఫలితం లేదని రైతులు అంటున్నారు. ఈ తెగులు కారణంగా మిర్చి పూత, పిందె, ఆకుల్లోని రసాన్ని పీల్చివేయడంతో తోటలు నల్లగా మాడిపోతున్నాయి. ఈ ఏడాది సుమారు నెల రోజులు ఆలస్యంగా నల్లి ప్రభావం కనపడడంతో ముందుగా వచ్చిన పంటే కొందరు రైతులకు చేతికి అందింది. ఎకరాకు 25 నుంచి 30 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా, ఈ తెగులు కారణంగా కేవలం పది క్వింటాళ్ల లోపు మాత్రమే దిగుబడి వస్తుందని రైతులు అంటున్నారు. గోదావరికి జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో వరదల ఉధృతి అధికంగా ఉండడంతో మిర్చి సాగు ఆలస్యమైంది.

**సాగు విస్తీర్ణం తగ్గింది**

ఎర్ర, నల్ల నల్లి తెగులు ప్రభావంతో మిర్చి దిగుబడులు తగ్గిపోతున్నాయి. దీనివల్ల ఏడాది సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. కొంత ఆలస్యంగా వేసిన మిర్చి తోటలను ఈ ఏడాది నల్లి ఆశించింది. దీని ప్రభావం మళ్లీ దిగుబడులపై పడింది. పురుగు మందులు, ఎరువులు అధికంగా వాడటం, పంట మార్పిడి చేయకపోవడంతోనే ఈ నల్లి తీవ్రత పెరుగుతోంది.

**ఖిప్రతి ఏటా నష్టాలే..**

సాగు చేసిన ఎకరం మిర్చి తోట ఈ ఏడాది కూడా నల్లి ప్రభావంతో దెబ్బతింది. దిగుబడి బాగుంటే, ఈ ఏడాదైనా అప్పుల నుంచి బయటపడే వాడిని. ధర చూసి ఆనంద పడాలో, దిగుబడి లేదని బాధపడాలో అర్థం కావడం లేదు. ప్రతి ఏటా నష్టాలు తప్పడం లేదు.

**ఎన్ని మందులు వాడినా..**

ఎర్ర, నల్ల నల్లి నివారణకు ఎన్ని పురుగు మందులు పిచికారీ చేసినా ఫలితం కనపడడం లేదు. గోదావరి వరదల ముంపు భూముల్లో సాగు చేసిన మిర్చి తోటల్లో అధికంగా ఈ నల్లి ప్రభావం ఉంటుంది. ఈ ఏడాది దిగుబడులు అంతంత మాత్రమే.

**ఎక్కడెక్కడ.. ఎంతెంత**

చింతూరు మండలం ఏజీకోడేరు, ముకునూరు, కల్లేరు, చూటూరు, కూటూరు, ఈడిపల్లి, ఎటపాక మండలం నందిగామ, మురుమూరు, గౌరిదేవిపేట, గన్నవరం, నెల్లిపాక, తోటపల్లి, పిచుకలపాడు, రాయనపేట, గన్నవరం పరిసరాల్లో మిర్చి సాగు అధికంగా ఉంది. వీఆర్ పురం, కూనవరం మండలాల్లో సాగు తక్కువగా చేస్తున్నారు. ఎటపాక మండలంలోనే అధికంగా 60 శాతం సాగు చేసిన్నట్లు అధికారులు చెబుతున్నారు. నల్లి తెగులు ప్రభావంతో మిర్చి సాగు విస్తీర్ణం ప్రతి ఏడాది తగ్గిపోతుంది. దిగుబడులు తగ్గడంతో పంటలు వేయడానికి రైతులు వెనకాడుతున్నారు.

**ధరలు పెరిగినా..**

ఈ ఏడాది బహిరంగ మార్కెట్‌లో క్వింటా మిర్చి రూ.21 వేలపైనే పలుకుతుంది. లావు రకం మిర్చి క్వింటా రూ.27 వేలపైనే ఉంది. ఐదేళ్ల కిందట రూ.10 వేల వరకూ మాత్రమే ధర వచ్చేది. అయితే వరుసగా నష్టాలు వస్తుండటంతో రైతులు సాగు విస్తీర్ణం తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు వేస్తున్నారు. ప్రస్తుతం మిర్చి సాగు చేస్తున్న రైతులు ఆశించిన స్థాయిలో దిగుబడులు వస్తే ఈ ఏడాదైనా అప్పులు తీరుతాయని భావించారు. కానీ ఆలస్యంగా సాగు ప్రారంభించిన రైతులకు ఈ ఏడాది కాలం కలిసి రావడం లేదు. నల్లి ప్రభావంతో దిగుబడులు తగ్గి పెట్టుబడులకు చేసిన అప్పులు కూడా తీరవని ఆందోళన చెందుతున్నారు.

## యాసంగికి 'నంది' ద్వారా నారాయణపూర్
# రిజర్వాయర్‌కు నీటి ఎత్తిపోతలు షురూ

**ఒకే పైపు ద్వారా 247 క్యూసెక్కుల చొప్పున పంపింగ్**
**28 నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మొదలుకానున్న ఎత్తిపోతలు**
**మార్చి చివరి వరకు పంటలకు సాగునీరు**



**ధర్మారం :** కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుబంధంగా ఉన్న పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామం లోని నంది రిజర్వాయర్ నుంచి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ కు అనుబంధంగా ఉన్న ఎగువ ప్రాంతాల్లో సాగు చేసిన యాసంగి పంటలకు సాగునీటిని అందించే ప్రక్రియ మొదలైంది. ఈ క్రమంలో నారాయణపూర్ రిజర్వాయర్ ఎగువ ప్రాంతంలో సాగు చేసిన యాసంగి పంటలకు సాగునీటిని సరఫరా చేయాలని నీటిపారుదల శాఖ అధికారులు నిర్ణయించారు. అయితే నారాయణపూర్ రిజర్వాయర్ కు ఎల్లంపల్లి ప్రాజెక్టు కు అనుబంధంగా ఉన్న వేంనూరు ఎల్లంపల్లి పంప్ హౌస్ నుంచి మోటార్లు ఆన్ చేసి నంది రిజర్వాయర్ లోకి నీటిని నంది రిజర్వాయర్ కు పంపింగ్ చేసి ఇక్కడి నుంచి నారాయణపూర్ రిజర్వాయర్‌కు పైప్ లైన్ ద్వారా ఎత్తి పోయాల్సి ఉండేది. కానీ మొదట నంది రిజర్వాయర్ నుంచి నారాయణపూర్ రిజర్వాయర్ కు నీటిని తరలించాలని అధికారులు నిశ్చయించారు. అయితే ఈనెల 8, 9,10 తేదీలలో వరద కాలువ కింద సాగు చేసిన పంటల కోసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటిని నంది రిజర్వాయర్ నుంచి నీటిని ఎత్తిపోసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నంది రిజర్వాయర్ లో ప్రస్తుత నీటిమట్టం 228.65 మీటర్ల వరకు నీరు నిల్వ ఉండడంతో నారాయణపూర్ రిజర్వాయర్ ఎగువ ప్రాంతంలో సాగు చేసిన యాసంగి పంటలకు సాగునీటిని సరఫరా చేయాలని నీటిపారుదల నిర్ణయించారు. దీంతో ఆ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం మధ్యాహ్నం 12.20 గంటల నుంచి నంది రిజర్వాయర్ కు అనుబంధంగా ఉన్న ఎల్లంపల్లి పంప్ హౌస్ లో ఒక మోటర్ ను అధికారులు ఆన్ చేశారు. దీంతో కుడి వైపు పైపులైన్ ద్వారా 247 క్యూసెక్కుల చొప్పున నీరు నంది రిజర్వాయర్ నుంచి నారాయణపూర్ రిజర్వాయర్ కు పంపింగ్ చేస్తున్నారు. నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి ఎగువ ప్రాంతంలో ఉన్న కొడిమ్యాల, పోతారం, రుద్రంగి మండలాలకు సాగునీటి సరఫరా కానుంది. కాగా ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా ఈనెల 28 నుంచి ఎల్లంపల్లి పైప్ లైన్ ద్వారా నంది రిజర్వాయర్ లోకి పంపింగ్ చేసే ప్రక్రియను చేపట్టి యాసంగి పంటలు ముగిసేదాకా మార్చి నెలాఖరు వరకు నీటిని తరలిస్తామని ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

## 'ఎల్లంపల్లి' నీటి తరలింపు



**ధర్మారం(ధర్మపురి):** నందిమేడారం రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన ఎల్లంపల్లి విద్యుత్ మోటారును ఇంజినీరింగ్ అధికారులు శనివారం సాయంత్రం ప్రారంభించారు. రిజర్వాయర్ వద్ద పేజ్ 1వ విద్యుత్ మోటార్‌ను ఆన్ చేయగా.. పైప్‌లైన్ ద్వారా 247 క్యూసెక్కులు గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్‌లోకి తరలివెళ్తోంది. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు అనుబంధంగా ఉన్న వేంనూరు పంప్‌హౌస్ నుంచి రెండు రోజులపాటు నందిమేడారం రిజర్వాయర్‌లోకి నీటిని తరలించనున్నట్లు అధికారులు తెలిపారు.

**ఓటుహక్కుపై అవగాహన**

పెద్దపల్లిరూరల్: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుహక్కు ఎంతో విలువైనదని, ఎన్నికల్లో బ్రహ్మాస్త్రంగా ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఆర్డీవో గంగయ్య అన్నారు. ఆర్డీవో ఆఫీసులో ఉద్యోగులు, సిబ్బంది తదితరులతో శనివారం ప్రతిజ్ఞ చేయించారు. ఓటరుగా నమోదై ఉన్నవారు.. తాము ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటుహక్కు వినియోగించుకుంటామని అన్నారు.

## మావోయిస్టు మాజీ నేత పుల్లూరి ప్రసాద్ రావుకు స్వగ్రామంలో ఆత్మీయ సన్మానం



**జూలపల్లి :** ఇటీవల పోలీసులకు లొంగిపోయిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమీటి సభ్యుడు పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ చంద్రన్న, శంకరన్నకు పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం వడ్కాపూర్‌లో ఆదివారం గ్రామస్తులు ఆత్మీయంగా గజమాలతో సన్మానం చేశారు. ఆయన దాదాపు 45 ఏండ్ల తర్వాత అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. ప్రసాద్ రావు తన సొంతింటికి వెళ్లి మురిసి పోయారు. తాను చదువుకున్న బడిలో అప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. చిన్ననాటి మిత్రులు, బంధువులను కలిశారు. గ్రామస్తులను ఆత్మీయంగా పలకరిస్తూ మంచి చెడులు తెల్లుకున్నారు. కార్యక్రమంలో పుల్లూరి ప్రశాంతి, ఏఎంసీ మాజీ చైర్మన్ కంది చొక్కా రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, నాయకులు మాంకాలి తిరుపతి, మొగురం రాజేశం, ఎర్రోళ్ల రాములు, అడప లక్ష్మణ్, ఆకుల రాజయ్య, చెన్నమనేని విద్యాసాగర్ రావు, కంది మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్‌లో ఉల్లాసంగా వెటరన్ క్రికెట్ ప్రీమియర్ లీగ్



**తాండూర్ :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా తాండూర్( ఖుఅఎబతీ ) మండలంలో సీనియర్ క్రికెట్ క్రీడాకారులు వినూత్న ఆలోచనతో పోటీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని మాదారం పోలీస్ స్టేషన్ మైదానంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. దాదాపుగా 20ఏళ్ల క్రితం వరకు క్రికెట్ ఆడిన మండలంలోని క్రీడాకారులందరూ కలిసి వెటరన్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ పేరుతో పోటీలు నిర్వహించారు. 40 ఏళ్లు దాటిన ఆటగాళ్లు సుమారు 60 మంది 4 జట్లుగా వీడిపోయి పోటీ పడ్డారు. సోమవారం ఫైనల్ పోరు నిర్వహించనున్నారు. లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ఈ పోటీలను ప్రత్యక్ష ప్రసారం కూడా చేస్తున్నారు. మండలంలోని పలువురు సీనియర్ క్రికెట్ అభిమానుల ఆలోచనతో పూర్వ క్రికెట్ ఆటగాళ్లను కలిపేలా టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల్లో ఉంటున్న అప్పటి ఆటగాళ్లు వచ్చి పోటీల్లో ఉల్లాసంగా పాల్గొన్నారు .

## విహార యాత్రలో 'విశ్వభారతి' విద్యార్థులు.. చారిత్రక కర్ణాటక, తమిళనాడు సందర్శన



**జ్యోతినగర్ :** చారిత్రక గుర్తింపు కలిగిన ప్రదేశాల సందర్శనతో విద్యార్థులకు విజ్ఞానం, నైపుణ్యతను పెంపొందించవచ్చని విశ్వభారతి విద్యాసంస్థల యాజమాన్యం ఎన్టీపీసీలోని విశ్వభారతి స్కూల్ విద్యార్థులను సౌత్ ఇండియాలో చారత్రక ప్రదేశాలు కర్ణాటక, తమిళనాడు స్టడీ విహారయాత్రకు తీసుకువెళ్లారు. అక్కడ విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సహంగా అహ్లాదకరమైన వాతావరణంలో గుర్తింపు కలిగి ప్రదేశాలను ప్రత్యేక్షంగా చూసి వాటి చరిత్రను అవగాహన చేసుకుంటున్నారు. బెంగళూర్, మైసూర్ లో విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజీ మ్యూజియం, మైసూర్ ప్యాలెస్, ఊటిలో బొటానికల్ గార్డెన్, టీ చాక్లెట్ ఫ్యాక్టరీ, దొడ్డబెట్ట శిఖరం, అధ్యాత్మిక ప్రదేశాలు ఇస్కాన్ టెంపుల్, శ్రావణ బెళగొళ, హళేబీడు, బేలూర్ చేన్నకేశవ దేవాలయాలు, చాముండి కొండలు, బృందావన్ గార్డెన్ సందర్శనతో ఆహ్లాదకరమైన వాతావరణంలో గత ఐదు రోజులుగా విద్యార్థులకు వాటి విశిష్టత, చరిత్రపై స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, హెచ్ఎం తిరుపతిగౌడ్, అధ్యాపకులు అవగాహన కల్పిస్తున్నారు.

## రొంపికుంటలో నిరుపేద కుటుంబానికి సహాయం




**కమాన్ పూర్ :** పెద్దపల్లి జిల్లాలోని కమాన్ పూర్ మండలంలో గల రొంపికుంట గ్రామంలోని ఓ నిరుపేద కుటుంబానికి చెందిన తాటికొండ సత్తయ్య, విమల దంపతుల ఇంటికి ఆదివారం సుందరం పౌండేషన్ వ్యవస్థాపాక అధ్యక్షుడు బోనాల వెంకటస్వామి వెళ్లి వారి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులుతో పాటు రూ.వెయ్యి ఆర్థిక సాయంగా అందజేశారు. రొంపికుంట గ్రామానికి చెందిన గన్నెవరపు నర్సయ్య నిరుపేద కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలపడంతోనే ఆ కుటుంబ పరిస్థితి తెలుసుకుని తమ వంతుగా సహకారం అందించినట్లు వెల్లడించారు. కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలకు తమ సుందరం పౌండేషన్ అండగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సభ్యులు చెన్నోజు చంద్రశేఖర్, దాసరి రమేష్, సిద్ధు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## మవోయిస్ట్ మాజీ నేత 'పుల్లూరి'కి స్వగ్రామంలో ఆత్మీయ సన్మానం



**జూలపల్లి :** ఇటీవల పోలీసులకు లొంగిపోయిన మవోయిస్ట్ పార్టీ కేంద్ర కమీటి సభ్యుడు పుల్లూరి ప్రసాద్ రావు ఎలియాస్ చంద్రన్న, శంకరన్నకు పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం వడ్కాపూర్‌లో ఆదివారం గ్రామస్తులు ఆత్మీయంగా గజమాలతో సన్మానం చేశారు. ఆయన దాదాపు 45 ఏండ్ల తర్వాత అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. ప్రసాద్ రావు తన సొంతింటికి వెళ్ళి మురిసి పోయారు. తాను చదువుకున్న బడిలో అప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. చిన్ననాటి మిత్రులు, బంధువులను కలిశారు. గ్రామస్తులను ఆత్మీయంగా పలకరిస్తూ మంచి చెడులు తెల్లుకున్నారు. ఇక్కడ పుల్లూరి ప్రశాంతి, ఏఎంసీ మాజీ చైర్మన్ కంది చొక్క రెడ్డి, మాజీ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, నాయకులు మాంకాలి తిరుపతి, మొగురం రాజేశం, ఎర్రోళ్ల రాములు, అడప లక్ష్మన్, ఆకుల రాజయ్య, చెన్నమనేని విద్యాసాగర్ రావు, కంది మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్మఘంట

## బిజినెస్

## జియో మంత్లీ రీచార్జ్.. ఆల్ ఇన్ వన్ ప్లాన్!




మీరు జియో సిమ్ వాడుతున్నారా? ఎక్కువ ప్రయోజనాలున్న మంచి నెలవారీ రీఛార్జ్ ప్లాన్ కోసం చూస్తున్నారా? అయితే మీ కోసమే ఈ సమాచారం. రిలయన్స్ జియో ఇటీవల 'హ్యాపీ న్యూ ఇయర్ ప్లాన్' పేరుతో రూ.500 ప్రత్యేకమైన ప్రీపెయిడ్ ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ప్లాన్‌తో డేటా, అపరిమిత కాలింగ్, అలాగే ఉచిత యూట్యూబ్ ప్రీమియం సహా అనేక ఓటీటీ (ఒటిటి) సబ్‌స్క్రిప్షన్లు లభిస్తాయి. ఈ ప్లాన్ వివరాలను ఇప్పుడు చూద్దాం.

**జియో రూ.500 ప్లాన్**

ఈ జియో రీఛార్జ్ ప్లాన్ ధర రూ .500. వ్యాలిడిటీ 28 రోజులు ఉంటుంది. ఈ ప్లాన్ మొత్తం 56 జీబీ డేటాను అందిస్తుంది. అంటే వినియోగదారులు రోజుకు 2 జీబీ హై-స్పీడ్ డేటాను పొందుతారు. అదనంగా, ఈ ప్లాన్ లో అదనపు ఛార్జీ లేకుండా ఏ నెట్ వర్క్ కైనా అపరిమిత వాయిస్ కాలింగ్ ఉంటుంది. ప్రతిరోజూ 100 ఎస్ఎంఎస్‌లు పంపుకోవచ్చు.ఈ ప్లాన్ లో అనేక ఓటీటీ యాప్స్ కు ఉచిత సబ్‌స్క్రిప్షన్ కూడా ఉంది.

**ఉచిత ఓటీటీ సబ్‌స్క్రిప్షన్‌లు ఇవే..**

యూట్యూబ్ ప్రీమియం, ప్రైమ్ వీడియో మొబైల్ ఎడిషన్, జియో హాట్ స్టార్ (టీవీ/మొబైల్), సోనీ లివ్, జీ5, లయన్స్ గేట్ ప్లే, డిస్కవరీ+, సన్ నెక్ట్స్, కంచా లంకా, ప్లానెట్ మరాఠీ, చౌపాల్, హోయిచోయ్, ఫ్యాన్ కోడ్, జియో టీవీ, జియో ఏఐ క్లౌడ్.. ఈ సబ్‌స్క్రిప్షన్‌లన్నీ ఈ ప్లాన్‌తో ఉచితంగా లభిస్తాయి. ఈ ఓటీటీలు మాత్రమే కాకుండా ఈ ప్లాన్ తో కొన్ని అదనపు ప్రయోజనాలను కూడా జియో అందిస్తోంది. జియో హోమ్ 2 నెలల ఉచిత ట్రయల్, జియో ఏఐ క్లౌడ్‌లో 50 జీబీ స్టోరేజ్ కూడా కొత్త కనెక్షన్లతో అందుబాటులో ఉన్నాయి. అదనంగా, ఈ ప్లాన్ లో 18 నెలల ఉచిత గూగుల్ జెమిని ప్రో ప్లాన్ కూడా ఉంది.

## సింగపూర్ ఐటీ కంపెనీని కొంటున్న హెచ్‌సీఎల్ టెక్

దేశీ ఐటీ దిగ్గజం హెచ్‌సీఎల్ టెక్ తాజాగా సింగపూర్‌కి చెందిన ఐటీ సర్వీసెస్, కన్సల్టింగ్ సంస్థ ఫినర్జిక్ సొల్యూషన్స్‌ని కొనుగోలు చేయనున్నట్లు తెలిపింది. ఇందుకోసం 19 మిలియన్ సింగపూర్ డాలర్లను (సుమారు రూ. 136 కోట్లు) వెచ్చించనున్నట్లు పేర్కొంది. ఆర్థిక సేవల విభాగంలో, ముఖ్యంగా కోర్ బ్యాంకింగ్, వెల్త్ మేనేజ్‌మెంట్ సేవలను మరింత పటిష్టం చేసుకునేందుకు ఈ డీల్ ఉపయోగపడుతుందని హెచ్‌సీఎల్ టెక్ తెలిపింది. ఈ ఏడాది ఏప్రిల్ 30 నాటికి ఒప్పందం పూర్తి కాగలదని వివరించింది. 2019లో ప్రారంభమైన ఫినర్జిక్‌కి భారత్, సింగపూర్, లగ్జెంబర్గ్, స్విట్జర్లాండ్‌లో కార్యకలాపాలు ఉన్నాయి. 2024లో కంపెనీ 12.6 మిలియన్ సింగపూర్ డాలర్ల ఆదాయం ఆర్జించింది. హెచ్‌సీఎల్ టెక్ ఫినర్జిక్ సొల్యూషన్స్‌ను కొనుగోలు చేయడం వ్యూహాత్మకంగా కీలకమైన నిర్ణయంగా భావిస్తున్నారు. కోర్ బ్యాంకింగ్, వెల్త్ మేనేజ్‌మెంట్ వంటి ఫైనాన్షియల్ సర్వీసెస్ విభాగాల్లో డిజిటల్ పరిష్కారాలపై డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, ఫినర్జిక్ వద్ద ఉన్న డొమైన్ నైపుణ్యం, ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం హెచ్‌సీఎల్ టెక్‌కు ఉపయోగపడనుంది. ముఖ్యంగా యూరప్, సింగపూర్ వంటి అంతర్జాతీయ మార్కెట్లలో తన ఉనికిని మరింత బలపర్చుకునే అవకాశం ఈ డీల్ ద్వారా లభించనుంది. ఈ కొనుగోలుతో హెచ్‌సీఎల్ టెక్ తన బ్యాంకింగ్ క్లయింట్లకు మరింత సమగ్ర సేవలను అందించగలదు. ఇప్పటికే ఉన్న ఖాతాదారులకు కొత్త సేవలను అందించే క్రాస్-సెల్లింగ్ అవకాశాలు పెరగడంతో పాటు, ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగంలో ఆదాయ వృద్ధికి ఇది దోహదపడనుంది.

# మెచ్యూరిటీదాకా ఆగట్లేదు..

### భారతీయ రిజర్వ్ బ్యాంక్ తాజా నివేదికలో వెల్లడి
### 37% పాలసీదారులు జీవిత బీమాకు ముందుగానే గుడ్‌బై




**న్యూఢిల్లీ :** జీవిత బీమా పాలసీదారుల్లో అత్యధి కులు వివిధ కారణాలతో తమ పాలసీలను మెచ్యూరిటీకి ముందే సరెండర్ చేస్తున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విడుదల చేసిన ఆర్థిక సుస్థిరత నివేదిక 2025లో ఈ మేరకు స్పష్టమైంది. నిజానికి భారతీయ బీమా రంగ రెగ్యులేటర్ ఐఆర్‌డీఏఐ కూడా ఎన్నో ఏండ్ల నుంచి దీనిపట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నది. ఇటీవలి తమ వార్షిక నివేదికలోనూ పునరుద్ఘాటించింది. అయితే ఈ నివేదికను మించి తాజా ఆర్బీఐ రిపోర్టులో జీవిత బీమా రంగంలోని నిర్మాణాత్మక సమస్యలు బయటపడటం గమనార్హం.

**ఇదీ సంగతి..**

ఆర్బీఐ వివరాల ప్రకారం.. జీవిత బీమా పాలసీల్లో చెల్లింపులు గత కొన్నేండ్లుగా బాగా పెరిగాయని తేలింది. అయితే మెచ్యూరిటీకి ముందే పాలసీదారులు తమ పాలసీలను సరెండర్ చేయడం, ఉపసంహరించుకోవడమే ఇందుకు కారణమని రుజువైంది. పాలసీ తీసుకునేటప్పుడు ఆశించిన రాబడులు లేకపోవడం కొన్నిసార్లు పాలసీదారులను ఇన్సూరెన్స్ సరెండర్‌వైపునకు తీసుకెళ్తుండగా, మరికొన్నిసార్లు పాలసీ ప్రీమియం చెల్లింపులు భారంగా మారడం, తీసుకున్న పాలసీలు తమ అవసరాలకు సరిపోవని పాలసీదారులు ఓ నిర్ణయానికి రావడం వంటివి మెచ్యూరిటీకి ముందే ఎగ్జిట్‌కు దారితీస్తున్నాయి.

**ఆరోగ్య బీమాలో..**

జీవిత బీమా రంగంలో లబ్ధి పొందలేకపోతున్న పాలసీదారులు.. ఆరోగ్య బీమాలోనూ నష్టపోతున్నారు. క్లెయిమ్‌ల సెటిల్మెంట్ ప్రక్రియ పేలవంగా సాగుతున్నదని నివేదికలు చెప్తున్నాయి మరి. దీంతో పాలసీదారులు ఆరోగ్య బీమా పాలసీలపట్ల ఎంతో అసంతృప్తిగా ఉంటున్నారు. ఈ క్రమంలో బీమా కంపెనీల తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారని ఇండస్ట్రీ పరిశీలకులు చెప్తున్నారు. కొన్ని కంపెనీలు క్లెయిమ్ లను తప్పించుకోవడానికి అనేక నిబంధనల్ని చూపిస్తున్నా యని, ఆ ఖర్చులు.. ఈ ఖర్చులు పాలసీలో వర్తించవని కొర్రీ లు పెడుతున్నాయని, చివరకు జేబులో నుంచి చెల్లింపులు జరుపాల్సి వస్తున్నదని పాలసీదారులూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఉద్యోగుల కరెంటు బిల్లులు అడుగుతున్న ఇన్ఫోసిస్..




హైబ్రిడ్ వర్క్ మోడల్‌లో పనిచేస్తున్న తమ ఉద్యోగుల విద్యుత్ వినియోగాన్ని అంచనా వేసే ప్రయత్నాల్లో భాగంగా, ఇన్ఫోసిస్ వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగులను వారి ఇంటి విద్యుత్ వినియోగ వివరాలను పంచుకోవాలని కోరుతోంది. ఈ మేరకు ఇన్ఫోసిస్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జయేష్ సంఘరాజ్కా నుంచి ఉద్యోగులకు ఒక అంతర్గత ఈమెయిల్ వెళ్లింది. అందులో కొన్ని నిమిషాల్లో పూర్తయ్యే విద్యుత్ వినియోగ సర్వేను పరిచయం చేసినట్లు ఎకనామిక్ టైమ్స్ నివేదించింది. ఈ సర్వే హైబ్రిడ్ విధానంలో పనిచేసే ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తుందని, ఇంటి నుంచి పని చేసేటప్పుడు ఉపయోగించే పరికరాల వల్ల కలిగే పర్యావరణ ప్రభావాన్ని అంచనా వేసేందుకే ఈ ప్రయత్నమని ఆ ఈమెయిల్‌లో పేర్కొన్నారు. "హైబ్రిడ్ పని విధానం మన కార్యకలాపాల్లో భాగమవడంతో, మన పర్యావరణ ప్రభావం ఇక కేవలం క్యాంపస్‌లకే పరిమితం కాదు. అది ఉద్యోగుల ఇళ్ల వరకూ విస్తరించింది. ఇంటి నుంచి పని చేసే సమయంలో వినియోగించే విద్యుత్తు కూడా ఇన్ఫోసిస్ గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలకు కారణమవుతుంది. మన నివేదికలను మరింత ఖచ్చితంగా రూపొందించేందుకు, ప్రస్తుత వర్క్ ఫ్రమ్ హోమ్ విద్యుత్ వినియోగంపై సరైన డేటా అవసరం" అని సంఘరాజ్కా వివరించారు.

ప్రపంచవ్యాప్తంగా సుమారు 3 లక్షల మంది ఉద్యోగులున్న ఇన్ఫోసిస్‌లో, ఎక్కువ మంది హైబ్రిడ్ మోడల్‌లో పనిచేస్తున్నారు. ఈ విధానం ప్రకారం, ఉద్యోగులు నెలకు కనీసం 10 రోజులు కార్యాలయానికి హాజరుకావాలి. గత 15 సంవత్సరాలుగా సంస్థ తన స్థిరత్వ ఫ్రేమ్‌వర్క్‌ను నిర్మించుకుంటూ వస్తూ, పర్యావరణ లక్ష్యాలను సాధించడంపై దృష్టి సారిస్తోంది.

**పరికరాల వివరాలూ ఇవ్వాలి**

ఈ సర్వేలో ఉద్యోగులను కేవలం విద్యుత్ వినియోగ వివరాలే కాకుండా, ఇంటి నుంచి పని చేసేటప్పుడు ఉపయోగించే కంప్యూటర్లు, లైటింగ్, ఎయిర్ కండిషనర్లు వంటి పరికరాల వివరాలు కూడా ఇవ్వాలని కోరుతోంది. అలాగే లైట్ల వాటేజీ, ఇంట్లో సౌర విద్యుత్ వినియోగం ఉందా లేదా వంటి అంశాలపై కూడా సమాచారం అందించాలని సూచించింది. ఇన్ఫోసిస్ తన ఉద్యోగులు ఇళ్లలో శక్తి సమర్థవంతమైన చర్యలను అనుసరించాలని ప్రోత్సహిస్తోంది.

# ఐసీసీ ఆహ్వానాన్ని స్వాగతిస్తున్నాం.. భారత్‌లో ఆడేందుకు ఎదురుచూస్తున్నాం!




ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్‌లోకి స్కాట్లాండ్ అనూహ్యంగా వచ్చేసింది. మొన్నటివరకూ ద్వైపాక్షిక సిరీస్‌లకు సన్నద్ధమైన ఆ జట్టు ఇప్పుడు వరల్డ్‌కప్ బరిలోకి దిగనుంది. బంగ్లాదేశ్ స్థానంలో ర్యాంకింగ్స్ ఆధారంగా బెర్తు సాధించిన స్కాట్లాండ్.. తమకు అవకాశం కల్పించినందుకు అంతర్జాతీయ క్రికెట్ మండలి కి కృతజ్ఞతలు తెలిపింది. ఆ దేశ క్రికెట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ట్రుడీ లిండ్‌బ్లేడ్ ఐసీసీ ఆహ్వానాన్ని స్వాగతిస్తున్నామని చెప్పాడు. భారత్‌లో వరల్డ్‌కప్ ఆడబోమన పతంపట్టిన బంగ్లాదేశ్‌కు షాకిస్తూ.. యూరప్ దేశమైన స్కాట్లాండ్‌కు అవకాశమిచ్చింది ఐసీసీ. బంగ్లాదేశ్ బోర్డు డిమాండ్లు ఐసీసీ నిబంధనలకు లోబడిలేనందున.. షెడ్యూల్ మార్చే ప్రసక్తే లేదని సీఈవో సనోజ్ గుప్తా శనివారం ఐసీసీకి లేఖ రాశాడు. దాంతో.. అధికారికంగా ప్రపంచకప్ బరిలోని 20 జట్ల జాబితాలోంచి బంగ్లాను తప్పించి.. స్కాట్లాండ్‌కు చోటు కల్పించారు. ప్రపంచకప్ బెర్తు ఆడలేకపోయామనే దిగులుతో ఉన్న స్కాట్లాండ్ క్రికెట్, ఆటగాళ్లు ఐసీసీ ఆహ్వానంతో ఎగిరి గంతేశారు. 'శనివారం ఐసీసీ నుంచి మాకు ఆహ్వానం అందింది. పురుషుల టీ20 ప్రపంచకప్ కోసం మీ జట్టును పంపిస్తారా? అని ఐసీసీ మమ్మల్ని అడిగింది. అత్యున్నత క్రికెట్ బోర్డు ప్రతిపాదనను మేము స్వాగతించామ'ని ట్రుడీ లిండ్‌బ్లేడ్ వెల్లడించాడు. 'స్కాట్లాండ్‌కు వరల్డ్‌కప్ ఆడే అవకాశమిచ్చిన ఐసీసీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఐసీసీ అధ్యక్షుడు జై షా నిర్ణయాన్ని మా జట్టు తరఫున స్వాగతిస్తున్నాం. విశ్వవేదికపై.. లక్షలాదిమంది అభిమానుల మధ్య ఆడడం స్కాట్లాండ్ ఆటగాళ్లకు దక్కిన మహాద్భుత అవకాశం ఇది. ఊహించని పరిణామాలతో మాకు వరల్డ్‌కప్ బెర్తు దక్కిందనే విషయం మాకు తెలుసు. ఇప్పటివరకూ మా జట్టు విదేశీ పర్యటనలకు సిద్ధమవుతోంది. ఇప్పుడు భారత్‌లో ప్రపంచకప్ కోసం సన్నద్ధం కానుంది' అని క్రికెట్ స్కాట్లాండ్ చైర్మన్ విల్ఫ్ వాల్ష్ పేర్కొన్నాడు. త్వరలోనే స్క్వాడ్‌ను ప్రకటిస్తామని ఆయన తెలిపాడు. భారత్, శ్రీలంక వేదికగా ఫిబ్రవరి 7 నుంచి టీ20 ప్రపంచకప్ షురూ కానుంది. గ్రూప్ సీలో బంగ్లాదేశ్ స్థానాన్ని భర్తీ చేసిన స్కాట్లాడ్ కోల్‌కతాలో ఆరంభం రోజున కోల్‌కతాలో వెస్టిండీస్‌తో తలపడనుంది. ఇప్పటివరకూ తొలి ఎడిషన్‌తో కలిపి ఐదుసార్లు (2007, 2009, 2016, 2021 ఖఅం 2022) ఈ మెగా ఈవెంట్లో ఆడిన స్కాట్లాండ్ ఈసారి అత్యుత్తమ ప్రదర్శన చేయాలనే పట్టుదలతో ఉంది.

## చరిత్ర సృష్టించిన జో రూట్



ఇంగ్లండ్ స్టార్ ఆటగాడు జో రూట్ కెరీర్‌లో మరో ఘనతను సొంతం చేసుకున్నాడు. నిన్న (జనవరి 24) శ్రీలంకతో జరిగిన వన్డే మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో (2.3-0-13-2, ఓ క్యాచ్, (90 బంతుల్లో 72; 5 ఫోర్లు)) ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ (ఎంవీ) అవార్డు గెలుచుకున్న అతడు.. ఇంగ్లండ్ తరఫున అత్యధిక ఎంవీ అవార్డులు (383 మ్యాచ్‌ల్లో 27) సాధించిన ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. ఈ క్రమంలో కెవిన్ పీటర్సన్ (277 మ్యాచ్‌ల్లో 26) రికార్డును అధిగమించాడు. ఈ జాబితాలో రూట్, కేపీ తర్వాత జోస్ బట్లర్ (24), ఇయాన్ మోర్గాన్ (23) ఉన్నారు. మ్యాచ్ విషయానికొస్తే.. రూట్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో చెలరేగడంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జరిగిన రెండో వన్డేలో ఇంగ్లండ్ 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తద్వారా సిరీస్‌లో 1-1తో సమంగా ఉంది. నిర్ణయాత్మక మూడో వన్డే జనవరి 27న కొలంబో వేదికగానే జరగనుంది. అనంతరం ఇరు జట్ల మధ్య పల్లెకెలె వేదికగా మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరుగనుంది. ఈ సిరీస్ తర్వాత శ్రీలంకతో పాటు భారత్‌లో ప్రపంచకప్ మొదలవుతుంది.

**ఎనిమిది మందితో ప్రయోగం**

టాస్ ఓడి తొలుత బౌలింగ్ చేసిన ఇంగ్లండ్ ఎనిమిది మంది బౌలర్లను ప్రయోగించింది. తలో చేయి వేయడంతో శ్రీలంక 49.3 ఓవర్లలో 219 పరుగులకే ఆలౌటైంది. ఓవర్టన్, ఆదిల్ రషీద్, రూట్ తలో 2 వికెట్లు తీయగా.. డాసన్, జాక్స్, రెహాన్ అహ్మద్ తలో వికెట్ పడగొట్టారు. లంక ఇన్నింగ్స్‌లో ధనంజయ డిసిల్వ (40), అసలంక (45) ఓ మోస్తరు స్కోర్లు చేశారు.

**రాణించిన రూట్**

అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ కూడా పరుగులు చేసేందుకు ఇబ్బంది పడినప్పటికీ.. రూట్ (75), బ్రూక్ (42), డకెట్ (39), బట్లర్ (33 నాటౌట్) బాధ్యతాయుతంగా ఆడి తమ జట్టును గెలిపించారు. లంక బౌలర్లలో ధనంజయ డిసిల్వ, వాండర్సే తలో 2, అషిత ఫెర్నాండో ఓ వికెట్ పడగొట్టారు.

## స్పోర్ట్స్

## ఆసక్తికరంగా ప్లే ఆఫ్స్ రేసు.. ఢిల్లీ, ముంబై, గుజరాత్ మధ్యే పోటీ..!



మహిళల ప్రీమియర్ లీగ్‌లో ప్లే ఆఫ్స్ సమీకరణాలు ఆసక్తి రేపుతున్నాయి. వరుసగా ఐదు విజయాలతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నాకౌట్‌కు అర్హత సాధించిన తొలి జట్టుగా నిలిచింది. కానీ, మిగతా మూడు బెర్తులకు మాత్ర గట్టి పోటీ నెలకొంది. చావోరేవో మ్యాచ్‌లో ఆర్సీబీని ఓడించిన ఢిల్లీ క్యాపిటల్స్ పోటీలోకి వచ్చింది. మూడు విజయాలతో గుజరాత్ జెయింట్స్ బరిలో ఉండగా.. రెండు విజయాలకే పరిమితమైన ముంబై ఇండియన్స్ యూపీ వారియర్స్ గెలిస్తేనే ముందంజ వేసే అవకాశముంది. ఈ నేపథ్యంలో.. ఏ జట్లకు ప్లేఆఫ్స్ అవకాశాలు ఉన్నాయో చూద్దాం. డబ్ల్యూపీఎల్ రెండో సీజన్‌లో ఛాంపియన్‌గా అవతరించిన ఆర్సీబీ ఈసారి కప్ కొట్టేలా కనిపిస్తోంది. వరుసగా ఐదుకు ఐదు మ్యాచుల్లో జయభేరి మోగించిన స్మృతి మంధాన బృందం దర్జాగా ప్లే ఆఫ్స్ చేరుకుంది. బ్యాటింగ్ యూనిట్‌లో అందరూ రాణిస్తుండడం.. లారెన్ బెల్, సయాలీ సత్ఘరేలు బంతితో చెలరేగుతుండడం ఆ జట్టును ప్రమాదకరంగా మార్చేశాయి. శనివారం ఢిల్లీ క్యాపిటల్స్‌పై గెలిచి ఉంటే అత్యధిక పాయింట్లతో ఆర్సీబీ ఫైనల్‌కు దూసుకెళ్లేది. కానీ, ఆల్‌రౌండ్ షోతో మంధాన టీమ్‌కు షాకిచ్చిన ఢిల్లీ.. అవకాశాల్ని మెరుగుపరచుకుంది. లీగ్ దశలో జనవరి 26న ముంబై ఇండియన్స్‌తో, జనవరి 29న యూపీ వారియర్స్‌తో బెంగళూరు తలపడనుంది. ఈ రెండింటిలో ఒక్కటి గెలిచినా చాలు ఆర్సీబీ ఫైనల్ చేరడం ఖాయం. ఒకవేళ రెండింటా ఓడినా కూడా రన్ రేటు(+1.236)మెరుగ్గా ఉండడం ఆ జట్టుకు కలిసిరానుంది.

**అంచనాలు అందుకోలేక**

రెండుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ ఈసారి అంచనాలు అందుకోలేకపోతోంది. కీలక ప్లేయర్లకు గాయాలు, టాపార్డర్ వైఫల్యం ముంబైని ముంచుతున్నాయి. తొలి పోరులో ఆఖరిదాకా పోరాడినప్పటికీ ఆర్సీబీచేతిలో కంగుతిన్నది ముంబై. రెండో మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించి ఖాతా తెరిచింది. కానీ, యూపీ వారియర్స్‌తో రెండు మ్యాచుల్లోనూ హర్మన్‌ప్రీత్ సేన ఓడింది. గుజరాత్ జెయింట్స్‌పై కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అర్థ శతకంతో చెలరేగడంతో ప్లే ఆఫ్స్ రేసులోకి వచ్చింది ముంబై. కానీ, ఢిల్లీ అదిరే విజయంతో ముంబైకి ఝలక్ ఇచ్చింది. ప్రస్తుతం 4 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్న మాజీ ఛాంపియన్.. తదుపరి రెండు మ్యాచుల్లో గెలిస్తేనే ముందంజ వేసే అవకాశముంది. జనవరి 26న ఆర్సీబీతో, జనవరి 30న గుజరాత్‌తో ముంబై ఢీకొననుంది. ఒకవేళ వీటిలో ఒక్కదాంట్లో ఓడితే 6 పాయింట్లతో రేసులోనే ఉంటుంది ముంబై. అయితే.. యూపీ, గుజరాత్ జట్లు తర్వాతి మ్యాచ్‌లో ఢిల్లీని ఓడించాలి. అప్పటికీ ఢిల్లీ కంటే ముంబై రన్‌రైటు మెరుగ్గా ఉంటేనే ప్లే ఆఫ్స్ ఛాన్సుంది. ఆరంభంలో భారీ స్కోర్లతో రెండు విజయాలు నమోదు చేసిన గుజరాత్ జెయింట్స్ ఆ తర్వాత చతికిలపడింది. ఓపెనర్లు బేత్ మూనీ, సోఫీ డెవినెలు నిలకడలేమి.. బౌలర్లు తేలిపోతుండడం ఆ జట్టు ప్లే ఆఫ్స్ అవకాశాల్ని దెబ్బతీస్తోంది. గురువారం యూపీ వారియర్స్‌పై 45 పరుగులతో గెలుపొందడం అష్లీ గార్డ్‌నర్ టీమ్‌కు ప్లస్ అయింది.

## ‘శంబాల’తోనే మంచి గుర్తింపు వచ్చిందంటున్న శివకార్తీక్

ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా యాక్టర్‌గా సిల్వర్ స్క్రీన్‌పై కనిపించాలంటే చాలా కష్టాలు పడాలి. ఎన్ని కష్టాలు పడ్డా ఒక్కోసారి అవకాశం దొరుకుతుందనే భరోసా కూడా ఉండదు. సినీ ఇండస్ట్రీలో అవకాశాలు రావడం, వచ్చిన అవకాశాన్ని నిలబెట్టుకోవడం అంత సులభమైన విషయమేం కాదు. ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్తూ వచ్చిన అవకాశాలను వినియోగించుకుంటూ నటుడిగా తనను తాను నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్న వ్యక్తుల్లో ఒకడు శివ కార్తీక్. ఈ నటుడు కెరీర్‌లో చాలా సినిమాలు చేసినప్పటికీ ఆదిసాయికుమార్‌తో కలిసి నంటించిన శంబాల తనకు మంచి గుర్తింపునిచ్చిందని అంటున్నాడు.



## కొత్త సినిమా ప్రకటించిన నితిన్.. దర్శకుడు ఎవరంటే?



కొంతకాలంగా ట్రాక్ తప్పిన హీరో నితిన్ కొత్త సినిమా ప్రకటించాడు. దర్శకుడు విఐ ఆనంద్‌తో సినిమా చేస్తున్నట్లు ప్రకటించాడు. ఇది నితిన్ కెరీర్‌లో 36వ సినిమాగా రాబోతోంది. ఈ మేరకు ఓ ఫోటో షేర్ చేశాడు. నో బాడీ నో రూల్స్.. వాస్తవ నిబంధనలు ఇప్పుడే మారిపోయాయి. నా సోదరులు దర్శకుడు ఆనంద్, నిర్మాత శ్రీనివాస్‌గారితో ప్రయాణం చేయడానికి ఆతృతగా ఎదురుచూస్తున్నాను అని రాసుకొచ్చాడు.

ఎల్లమ్మ చేజారె..

పోస్టర్‌లో నితిన్ సిగరెట్ తాగుతున్నట్లుగా చూపించారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ఈ మూవీ నిర్మించనున్నాడు. నిజానికి నితిన్ బలగం వేణుతో ఎల్లమ్మ సినిమా చేయాల్సింది. కానీ, ఆ ప్రాజెక్టు అతడి నుంచి చేజారి దేవిశ్రీప్రసాద్‌ను వరించింది. ఏదేమైనా ఆనంద్ డైరెక్షన్‌లో నితిన్ హిట్టు కొడతాడేమో చూడాలి! వీఐ ఆనంద్.. హృదయం ఎక్కడున్నాది, టైగర్, ఎక్కడికి పోతావు చిన్నవాడ, ఒక్క క్షణం, డిస్కోరాజా, ఊరు పేర భైరవకోన వంటి సినిమాలు తెరకెక్కించాడు.



## వైట్ డ్రెస్‌లో క్యూట్ లుక్స్.. అందాలతో గత్తర లేపుతున్న రకుల్..

అందాల చిన్నది రకుల్ పెళ్లి తర్వాత గ్లామర్ డోస్ మరింత పెంచింది. సినిమాల పరంగా దూకుడుగా లేకపోయినప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ తన అంద చందాలతో అభిమానుల మనసు దోచుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ వైట్ డ్రెస్‌లో క్యూట్ లుక్స్‌తో ప్రతి ఒక్కరి మనసు దోచేస్తుంది. ఇక ఈ బ్యూటీకి ఈ మూవీ తర్వాత విపరీతమైన పాపులారిటీ రావడంతో వరసగా టాలీవుడ్ స్టార్ హీరోల సరసన అవకాశాలు అందుకొని, స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటింది. తెలుగులో చాలా మంది స్టార్ హీరోల సరసన నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో తెలుగు అభిమానుల మనసు దోచుకొని, తన కంటూ ఓ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. ప్రతి ఒక్కరినీ తన గ్లామర్‌తో కట్టి పడేసింది. కానీ అనుకోకుండా తెలుగు ఇండస్ట్రీకి దూరమైంది అనే చెప్పాలి ఈ బ్యూటీ. కెరీర్ మంచి స్టేజ్‌లో ఉండగానే బాలీవుడ్ చెక్కేసింది ఈ బ్యూటీ. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గాయి. అక్కడ కొన్ని రోజుల పాటు వరసగా సినిమాలు చేసి మంచి గుర్తింపు సంపాదించుకుంది ఈ చిన్నది. తర్వాత బాలీవుడ్ నిర్మాతను ప్రేమించి, గోవాలో ఘనంగా వివాహం చేసుకుంది. ఇక ఈ ముద్దుగుమ్మకు వివాహం తర్వాత ఎక్కువగా అవకాశాలు రాకపోవడంతో, బిజినెస్‌లపై ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ చిన్న దానికి బ్యాడ్ టైం నడుస్తోంది. వరస సినిమాలతో హిట్స్ ఇచ్చినప్పటికీ, ప్రస్తుతం చేతిలో అవకాశాలు లేకపోయాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా వైట్ కలర్ డ్రెస్‌లో ఉన్న ఫొటోస్ షేర్ చేసింది. ఇవ అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి.

## మాస్ రాజా ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్ రిపబ్లిక్ డే రోజున ఆర్77 సర్ ప్రైజ్!




మాస్ మహారాజా రవితేజ, క్లాస్ సినిమాల దర్శకుడు శివ నిర్వాణ క్రేజీ కాంబినేషన్‌లో సరికొత్త చిత్రం పట్టాలెక్కడానికి సిద్ధమైంది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ డ్రామాకు ఆర్77 అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు మేకర్స్. రిపబ్లిక్ డే కానుకగా సోమవారం ఉదయం 10 గంటలకు ఈ సినిమా అధికారిక టైటిల్ మరియు ఫస్ట్ లుక్‌ను చిత్ర యూనిట్ ఘనంగా విడుదల చేయనుంది. ప్రస్తుతం ఈ చిత్రానికి ‘ఇరుముడి’ అనే టైటిల్‌ను ఖరారు చేసే ఆలోచనలో ఉన్నట్లు టాలీవుడ్ సమాచారం. సాధారణంగా శివ నిర్వాణ సినిమాల్లో ఉండే సున్నితమైన ప్రేమకథల కంటే భిన్నంగా, ఇది ఒక పవర్‌ఫుల్ యాక్షన్ రివెంజ్ డ్రామాగా తెరకెక్కుతోంది. తన కూతురిని కాపాడుకోవడం కోసం ఒక తండ్రి చేసే పోరాటం, అతని విముక్తి ప్రయాణం చుట్టూ ఈ కథ నడవనుంది. ఇందులో రవితేజ సరసన హీరోయిన్‌గా ప్రియా భవాని శంకర్ నటిస్తుండగా, తమిళ సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ స్వరాలు సమకూరుస్తున్నారు. ‘నిన్ను కోరి’, ‘మజిలీ’ వంటి విజయాల తర్వాత ‘ఖుషి’తో మిశ్రమ ఫలితాన్ని అందుకున్న శివ నిర్వాణ, ఈ సినిమాతో ఎలాగైనా భారీ హిట్ కొట్టాలనే పట్టుదలతో ఉన్నారు. సంక్రాంతికి ‘భర్త మహాశయులకు విజ్ఞప్తి’ సినిమాతో సందడి చేసిన రవితేజ, ఇప్పుడు ఈ సరికొత్త మాస్ అండ్ ఎమోషనల్ సబ్జెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు.



## పద్మ పురస్కారాలు.. నటకిరీటి రాజేంద్రప్రసాద్‌కు పద్మశ్రీ

కేంద్రప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించింది. కేంద్రం ఐదుగురిని పద్మవిభూషణ్, 13 మందిని పద్మ భూషణ్, 113 మందిని పద్మశ్రీకి ఎంపిక చేసింది. తెలుగు రాష్ట్రాల నుంచి 11 మందికి పద్మ పురస్కారాలున్నాయి. ఏపీకి చెందిన నలుగురు, తెలంగాణకు చెందిన ఏడుగురిని కేంద్రం పద్మ పురస్కారాలకు ఎంపిక చేసింది. సినీ రంగం నుంచి నటకిరీటీ రాజేంద్రప్రసాద్, మమ్ముట్టి, దివంగత బాలీవుడ్ యాక్టర్ ధర్మేంద్ర, మురళీమోహన్ పద్మ పురస్కారాలకు ఎంపికైన వారిలో ఉన్నారు.

కళా విభాగంలో పద్మపురస్కారాలు ఇలా..

నటకిరీటి రాజేంద్రప్రసాద్‌కు (ఏపీ) -పద్మశ్రీ దీపికారెడ్డి (తెలంగాణ)- పద్మశ్రీ (కళారంగం)

మాగంటి మురళీమోహన్ (ఏపీ)-పద్మశ్రీ మలయాళ నటుడు మమ్ముట్టికి పద్మభూషణ్

దివంగత బాలీవుడ్ యాక్టర్ ధర్మేంద్ర -పద్మ విభూషణ్ తమిళ నటుడు ఆర్ మాధవన్- పద్మశ్రీ

Printed, Published, Owned by & Editor: MEDE SHANTHI KUMAR, Printed at SPOORTHI PRINTERS, Published From SPOORTHI PUBLICATIONS,
# : 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Telangana - 508001, # : F-7, Cherukuri Mini Towers, Road No.4, Jadges colony, Vanasthalipuram, Hyderabad-500070.
epaper.dharmaganta.com, www.dharmaganta.com, dharmagantasp@gmail.com, +919440994108, +919885826108, +919440828108

ధర్మఘంట

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత






**బచ్చనబోయిన నాగేష్**

**ధర్మగంట నాంపల్లి జనవరి 25,**

నల్గొండ జిల్లా నాంపల్లి మండలంలోని నేరళ్లపల్లి గ్రామంలో పొగాకు నగేష్ పూరి గుడిసె విద్యుత్ షాక్ కు గురై పూర్తిగా దగ్ధమైన విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బచ్చనబోయిన నగేష్ సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు 5000 నగదు తక్షణ సాయం కింద అందించడం జరిగింది. కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని అదేవిధంగా అధికారులు స్పందించి వారికి ఆర్థికంగా చేయూతను అందించాలని ఆయన అన్నారు, అనంతరం దామెర గ్రామానికి చెందిన బచ్చనబోయిన మల్లమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందింది ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బచ్చనబోయిన నగేష్ మృతుని కుటుంబ సభ్యులనుపరామర్శించి మనోధైర్యం కల్పించారు అనంతరం కుటుంబ సభ్యులకు 10000 ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దామెర యాదగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీ ఎన్ చారి, బచ్చనబోయిన రవి రమేష్ పూదరి మదార్ బత్తుల వెంకటయ్య కడారి పెద్దులు వార్డు సభ్యులు పూదరి సైదులు దామెర చంటి రాఖీ, పోలే నర్సింహ గడగోని వెంకటేష్ బచ్చనబోయిన నగేష్ నక్క శ్రీను దాసరి ముత్తయ్య అంజయ్యా కడారి సాయిదయ్య చలపతి రెడ్డి అనిల్,ఉఘపల్లీ అంజయ్యా, సురిగి స్వామి మద్ది స్వామి సిపిఐ నాయకులు దామెర రమేశ్ కోరే సాయిలు కడారి శ్రీకాంత్ ఉగ్గపల్లి చంద్రయ్యా కొనిరెడ్డి యాదయ్య యాదవ సంఘం పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు



**నీల కంటేశ్వర ఆలయం లో పూజలు జరిపిన ఎమ్మెల్యే ధన్‌పాల్**

**ధర్మ ఘంట నిజామాబాద్ జనవరి 25:**

రథసప్తమి హిందూ సంప్రదాయంలో అత్యంత ముఖ్యమైన పర్వదినం. దీనిని 'మాఘ సప్తమి' లేదా 'సూర్య జయంతి' అని కూడా పిలుస్తారు. పురాణాల ప్రకారం, ఈ రోజే సూర్యభగవానుడు అదితి, కశ్యప దంపతులకు జన్మించాడనీ అందుకే దీనిని సూర్యుని పుట్టినరోజుగా జరుపుకుంటారు.నిజామాబద్ నీల కంటేశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడింది.అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రత్యేక పూజలు జరిపారు.నిజామాబాద్ నగరంలో వెలసిన నీలకంఠేశ్వర ఆలయం అత్యంత పురాతనమైనది చారిత్రక ప్రాధాన్యత కలిగినది. ఈ ఆలయాన్ని కళ్యాణి చాళుక్యులు సుమారు 10వ శతాబ్దంలో నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. అయితే, కాలక్రమేణా ఇది వివిధ రాజవంశాల ప్రభావానికి లోనైంది. ప్రధానంగా జైన మతం ఈ ప్రాంతంలో ఉన్నప్పుడు ఇది జైన ఆలయంగా ఉండేదని, తర్వాతి కాలంలో శైవ క్షేత్రంగా మారిందని కూడా ఒక కథనం ప్రాచుర్యంలో ఉందనీ చారిత్రక నేపథ్యం ఉంది.ఈ ఆలయం ఉత్తర భారత దేశంలోని శిల్పకళా రీతిని నగర శైలి పోలి ఉంటుంది. ఆలయంపై ఉన్న గోపురం ఎంతో కళాత్మకంగా ఉంటుంది. సముద్ర మథనం సమయంలో హాలాహలాన్ని మింగి, గొంతులో నిలిపినందుకు శివుడిని 'నీలకంఠుడు' అని పిలుస్తారు. ఇక్కడ శివుడు ఆ రూపంలోనే పూజలందుకుంటాడు. ఈ ఆలయంలో ప్రతి ఏటా రథ సప్తమి రోజున జరిగే బ్రహ్మోత్సవాలు ఎంతో ప్రసిద్ధి. ఆ సమయంలో సూర్య కిరణాలు నేరుగా గర్భాలయంలోని శివలింగంపై పడటం ఇక్కడి ప్రత్యేకత. ఈ ఆలయం ఆధ్యాత్మికంగానే కాకుండా, నిజామాబాద్ నగరానికి ఒక సాంస్కృతిక చిహ్నంగా నిలుస్తోంది. ఆలయానికి భక్తులు పోటెత్తారు ఇంతటి విశిష్టమైన ఆలయానికి వచ్చిన భక్తుల అభిప్రాయాలను తెలిపారు.ఉత్తరాయణ పుణ్యకాలంలో సూర్యుడు తన రథాన్ని ఉత్తర దిశగా మళ్ళించి, ప్రయాణాన్ని వేగవంతం చేసే రోజుగా దీనిని భావిస్తారు. "ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్" అని అంటారు. అంటే ఆరోగ్యాన్ని ప్రసాదించేవాడు సూర్యుడు. రథసప్తమి నాడు సూర్యారాధన చేయడం వల్ల చర్మ వ్యాధులు తొలగి, సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని నమ్మకం.ఆలయం నుండి మొదలైన రథోత్సవం 150 మీటర్ల దూరం లో ఉన్న తల్లి గోరి వరకు చేరుకొని తిరుగు పయనం అవుతుంది.భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా ఆలయ పాలక మండలి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఆలయ ప్రాంగం మొత్తం సందడి నెలకొంది.ఆట వస్తుల విక్రయ దుకాణాలు వెలిశాయి.త్రినేత్రున్ని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు.వరుస క్రమం లో బోలా శంకరున్నీ దర్శించుకున్నారు.భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల వసతుల ఏర్పాటు చేశామని ఆలయ కమిటీ చైర్మెన్ తిరుపతి తెలిపారు.ప్రతి సంవత్సరం మాదిరి ఈ సంవత్సరం సైతం రథ సప్తమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్టు చైర్మెన్ తిరుపతి తెలిపారు.

## ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య వైద్య చికిత్సల కోసం రూ. 10 లక్షలు మంజూరు

**కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి**

**ధర్మ ఘంట నిజామాబాద్ జనవరి 25 :**

విధి నిర్వహణలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తులు కారుతో ఢీకొట్టిన సంఘటనలో తీవ్రంగా గాయపడిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యకు వైద్య చికిత్సల కోసం ప్రభుత్వం రూ.10 లక్షలు తక్షణ సహాయం కింద మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. కానిస్టేబుల్ సౌమ్య ప్రస్తుతం హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, ఆమెకు మరింత మెరుగైన వైద్య సేవల కోసం అవసరమైన తోడ్పాటును అందించేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. సౌమ్య ఆరోగ్య పరిస్థితి గురించి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఎప్పటికప్పుడు వాకబు చేస్తూ సమాచారం తెలుసుకుంటున్నారని, మెరుగైన వైద్యం అందించాల్సిందిగా నిమ్స్ ఆసుపత్రి వర్గాలను ఆదేశించారని అన్నారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వ యంత్రాంగం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని కలెక్టర్ భరోసా కల్పించారు.



## సింగరేణిలో సైట్ విజిట్ పేరా భారీ కుంభకోణం...




**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**ధర్మఘంట, జనవరి25,రామగుండం:**

గోదావరిఖని ప్రధాన చౌరస్తా టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర మాజీ మంత్రి బిఆర్ఎస్ రామగుండం కార్పొరేషన్ ఇంచార్జ్ కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండేళ్లుగా తుగ్లక్ పాలన కొనసాగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక వాటిని ప్రతిపక్షాలు నిలదీస్తే ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు పెడుతూ అరాచక నిరంకుశ పాలన చేస్తుందని నాలుగైదు రోజులగా సింగరేణిలో సైడ్ విజిట్ పేరిట వెయ్యిల కోట్ల కుంభకోణం రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయాన బామ్మర్ది సింగరేణిలో ఆరువేల కోట్ల కుంభకోణం చేశారని తక్షణమే దీన్ని కేంద్ర ప్రభుత్వం స్పందించి సిబిఐతో లేదా సిట్టింగ్ జడ్జ్ విచారణ జరిపించాలని ఆయన వెల్లడించారు రాబోయే రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 60 స్థానాల్లో 38 నుంచి 40 స్థానాలు గెలువబోతున్నమని ఒక సర్వే వెల్లడించిందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్,పిటి స్వామి, కౌశిక హరి,మూల విజయ రెడ్డి మాజీ కార్పొరేటర్లు నాయకులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల గెలుపే లక్ష్యంగా పని చేయాలి



**కార్యకర్తలకు నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి మంత్రి ఉత్తమ్ దిశ నిర్దేశం**

**ధర్మ ఘంట నిజామాబాద్ జనవరి 25:**

నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి బాధ్యతలను మంత్రి ఉత్తమ్ కుమార్ కు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అప్పగించింది.దీంతో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలతో సమావేశం అయ్యారు.భవిష్యత్ ప్రణాళికపై సమీక్షించారు.

నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జిగా నియామకం అయిన మంత్రి ఉత్తమ్ కుమార్ జిల్లాకు చేరుకున్నారు.ఎన్నికల సందర్భంగా వ్యవహరించాల్సిన వ్యూహాల పట్ల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశం అయ్యారు.ఈ సమావేశం లో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి,షబ్బీర్ అలీ పాల్గొన్నారు.నాయకులు కార్యకర్తలనుద్దేశించి మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో విజయం మానదే అని ధీమా వ్యక్తం చేశారు. మంచి ఫలితాల కోసమే మంత్రి ఉత్తమ్ కు బాధ్యతలు అప్పగించారన్నారు. సర్వేల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక చేస్తామన్నారు. హిందూ పేరుతో అరవింద్ ఎంపీ అయ్యారన్నారు . దేవుళ్ళ పేరుతో ఓట్లు అడిగే సంస్కృతి కాంగ్రెస్ ది కాదన్నారు. కాంగ్రెస్ బీజేపీ కి ఎంత దూరమో మజ్లిస్ కు కూడా అంతే దూరం అని స్పష్టం చేశారు. బీజేపీ నేతలు అబద్ధాన్ని ప్రచారం చేసి, ఇంటింటికి విషం నింపుతున్నారనీ సూచించారు.మున్సిపల్ ఎన్నికల్లో టికెట్స్ కోసం తొందర వద్దనీ ప్రలోభాలతో టికెట్స్ రావనీ,డబ్బులు ఎవరికి ఇవ్వొద్దనీ సూచించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రెండు, మూడు రోజుల్లో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. ఫిబ్రవరిలో పోలింగ్ జరుగుతుందన్నారు.రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలను అభివృద్ధి చేస్తామాన్నారు. కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం మనకు గేమ్ చెంజర్ కాబోతుందని పేర్కొన్నారు. దీనివల్ల 85 శాతం మందికి లబ్ది చేకూరుతుందన్నారు. మరో మూడేళ్లు స్థిరమైన ప్రభుత్వం ఉంటుందనీ స్పష్టం చేశారు.రాబోయే ప్రభుత్వం కూడా మనదే అని కార్యకర్తలకు భరోసా కల్పించారు.నిజామాబాద్ లో గత ఎన్నికల్లో మన పనితీరు బాగాలేదని అందువల్లనే మున్సిపల్, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో ఓడిపోయాం అన్నారు.ఈసారి గెలిచే వారికే టికెట్లు ఇచ్చి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు.

## 100 ఫీట్ల బ్రిడ్జ్ నిర్మాణం చేయాలి: చెరుకుపల్లి మైకేల్ రాజు



**ధర్మ ఘంట జనవరి 25,సూర్యాపేట రూరల్ :**

పిల్లలమర్రిలో మూసి కాలువపై 100 ఫీట్ల బ్రిడ్జి ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త చెరుకుపల్లి మైకేల్ రాజు డిమాండ్ చేశారు. ఆదివారం నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులను బ్రిడ్జి పొడవు పెంచాలని కోరారు. గ్రామానికి ప్రధానంగా వెళ్లే బ్రిడ్జి కూలిపోయి ఐదు నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. కలెక్టరేట్, ఇరిగేషన్, మున్సిపల్ కార్యాలయాల చుట్టూ తిరిగానని చెప్పారు. చిన్న బ్రిడ్జి ఏర్పాటుతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని 100 ఫీట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు



**ధర్మ ఘంట, జనవరి 26**

మోత్కూరు ప్రధాని నరేంద్ర మోదీ 130వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని మోత్కూరు మండలంలోని నాయకులు అనాజీపురం గ్రామంలో వీక్షించారు.దేశ ప్రజలతో నేరుగా మోదీ మాట్లాడుతూ దేశ అభివృద్ధి, సమాజాభివృద్ధికి అవసరమైన అంశాలను స్పష్టంగా వివరించారని వారు తెలిపారు. మోదీ ఆలోచనలు సేవాభావాన్ని పెంపొందిస్తూ, ప్రజల కోసం మరింత బాధ్యతతో పనిచేయాలనే స్ఫూర్తిని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.రేపు జరిగే గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజుని మోదీ గుర్తుచేసిన విషయాన్ని కూడా కార్యక్రమం అనంతరం నాయకులు ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో 29వ బూత్ అధ్యక్షుడు కమ్మగాని సైదులు, మన్ కీ బాత్ మండల ఇంచార్జ్ గిరగాని యాదగిరి గౌడ్, మండల అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్, పనకబండ ఉపసర్పంచ్ రాధారపు మల్లేశం, నోముల శశికళ వెంకన్న, మండల ఉపాధ్యక్షులు లేల్లల బాల నర్సయ్య, గుంటి సతీష్, బత్తిని సతీష్, ముక్కముల గణేష్, కందికట్ల అజయ్, తొంట ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలమర్రి గ్రామం లో జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు




**ధర్మ ఘంట జనవరి 25,సూర్యాపేట రూరల్:**

జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు 2026 సందర్భంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం ఆదివారం సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం జడ్పీహెచ్ఎస్ గోరంట్ల పాఠశాలకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం సూర్యాపేట మండలం పిల్లలమర్రి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని కారు ప్రయాణికులు సీటు బెల్టు పెట్టుకుని ప్రయాణించాలని అన్నారు. వాహనదారులు అతివేగంగా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయవద్దని మైనర్ల కు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులను కోరడం జరిగింది. అదేవిధంగా మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు గంజాయి కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్న కరీంనగర్ రూరల్ పోలీసులు.

**ధర్మఘంట, జనవరి 25 కరీంనగర్:**

అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ.నిరంజన్ రెడ్డి తెలిపారు. ఆదివారం రూరల్ మండలం పరిధిలోని గ్రామాల్లో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నగునూరు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల వద్ద అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లనును పట్టుకున్నట్లు తెలిపారు.నగునూరు గ్రామానికి చెందిన ఒల్లేపు అజయ్ తండ్రి రామస్వామి,అదే గ్రామానికి చెందిన బండారి సంపత్ తండ్రి పరశురామ్ అనువారు అనుమతులు లేకుండా వాగు నుండి అక్రమంగా ఇసుకను తమ ట్రాక్టర్ల నందు కరీంనగర్ వైపుగా తరలిస్తుండగా నగునూరు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకుని నిందితులపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపినట్లు తెలిపారు.ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన, అట్టి వారిపై పి.డి యాక్ట్ నమోదు చేస్తామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

## ఇంచార్జి కలెక్టర్ కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు




**జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ నుంచి స్వీకరణ**
**పలువురి శుభాకాంక్షలు**

**ధర్మఘంట, జనవరి 25,**

రాజన్న సిరిసిల్ల: ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన కార్యక్రమాలు, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసినందుకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందజేశారు. గరిమ అగ్రవాల్ గతంలో సిద్దిపేట జిల్లా దుబ్బాక శాసనసభ నియోజకవర్గానికి ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (జు-ూా) గా పనిచేసిన సమయంలో, ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన కార్యక్రమాలు, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసినందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మై ఇండియా.. మై ఓట్ అనే థీమ్ తో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఆదివారం వేడుకలు నిర్వహించి, ఉత్తమ సేవలు అందించిన జిల్లా కలెక్టర్లు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ)లకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఈఓ సుదర్శన్ రెడ్డి నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందుకున్నారు.
ఉత్తమ సేవలు అందించి అవార్డు పొందిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు రాధాభాయ్ వివిధ శాఖల జిల్లా అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అరుదైన వైద్యంతో ప్రాణాలు కాపాడిన యశోదా ఆసుపత్రి వైద్యులు




**రోగికి విపుల్ శస్త్రచికిత్సే ఏకైక మార్గం గా గుర్తింపు**
**అభినందనలు తెలిపిన రోగి బంధువులు**

**ధర్మ ఘంట జనవరి 25,**


నల్గొండ :రోగికి విపుల్ శస్త్రచికిత్సే ఏకైక మార్గం గా గుర్తించి ఒక రోగి ప్రాణాలు కాపాడినట్లు మలక్ పేట యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శ్రీపతివెంకటేశ్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నల్గొండ జిల్లా షాపల్లెకు చెందిన కె. ఉపేందర్ ఒక వారం రోజులుగా కళ్లలో పసుపు రంగు కనిపించడంతో వైద్య పరీక్షల కోసం ఆస్పత్రికి రావడం జరిగిందన్నారు. ఇమేజింగ్‌లో, ప్యాంక్రియాస్ తల భాగంలో పెద్ద గడ్డ ఉండటం వల్ల పిత్తనాళం ఒత్తిడికి గురై పిత్తరసం ప్రవాహం ఆగిపోయినట్లు నిర్ధారణ అయిందన్నారు. దీంతో అబ్ స్ట్రక్టివ్ జాండీస్ ఏర్పడడం రోగికి టైప్-2 డయాబెటిస్, హైపర్‌టెన్షన్, శ్వాస సంబంధిత సమస్యలు కూడా ఉండటంతో కేసు మరింత క్లిష్టంగా మారిందన్నారు. రోగిని సమగ్రంగా పరిశీలించిన అనంతరం సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, ఆంకాలజీ, అనస్థీషియా, క్రిటికల్ కేర్ విభాగాల వైద్యులు కలిసి చర్చించి వ్యాధి స్వభావం, పరిమాణం వ్యాప్తిని పరిగణలోకి తీసుకుని, విపుల్ శస్త్రచికిత్సే రోగి ప్రాణాలను కాపాడగల ఏకైక మార్గం అని గుర్తించి జనరల్ అనస్థీషియా కింద విపుల్ ప్యాంక్రియాటికోడ్యూడెనెక్టమీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలో ప్యాంక్రియాస్ తల భాగంలోని గడ్డతో పాటు ప్రభావిత పిత్తనాళాన్ని తొలగించామన్నారు. ఆహార జీర్ణక్రియ సజావుగా కొనసాగేందుకు జాగ్రత్తగా పునర్నిర్మాణ శస్త్రచికిత్స చేశామని తెలిపారు. అన్ని సవాళ్లను అధిగమిస్తూ రోగి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడిందన్నారు. అనుభవజ్ఞులైన సర్జికల్ వైద్యులు, 24/7 ఐసీయూ క్రిటికల్ కేర్ సేవలు యశోదా హాస్పిటల్స్ అన్ని శాఖల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర, వాస్ కిరణ్ రెడ్డిలు తెలిపారు. అనంతరం రోగి బంధువులు డాక్టర్లకు అభినందనలు తెలిపారు.

## గోరుపై త్రివర్ణ పతాకం ఇంటర్నేషనల్ లో గుర్తింపు పొందడమే నా లక్ష్యం

**డ్రాయింగ్ టీచర్ జానయ్య**

**ధర్మ ఘంట జనవరి 25,**





నల్గొండ :తన గోరును పెంచుకొని ఏకంగా తీవర్న పతాకాన్ని చిత్రీకరించుకున్న వ్యక్తి ఆదివారం జిల్లా కేంద్రంలో ప్రత్యక్షం కావడంతో పలువురు వారిని అభినందించారు. కనగల్ మండలం బుడమర్లపల్లి గ్రామానికి చెందిన డ్రాయింగ్ టీచర్ కారింగు జానయ్య గౌడ్ కుడిచేతి బొటనవేలు గోరుపై గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని12 సెంటీమీటర్లు పొడవు, 1.8 సెంటీమీటర్ వెడల్పు ఉన్న గోరుపై చిత్రించుకున్నాడు. ఈ సందర్భంగా పలువురు వారిని ప్రశ్నించగా గతంలో కూడా వివిధ సందర్భాలలో తన బొటనవేలు గోరుపై ఎన్నో చిత్రాలను పెయింటింగ్ వేయడం జరిగిందని తెలుగు బుక్ ఆఫ్ నేషనల్ రికార్డ్, తెలంగాణ బుక్ ఆఫ్ స్టేట్ రికార్డ్ లో చోటు దక్కించుకున్నానని తెలిపారు. మహనీయుల జయంతిల సందర్భంగా ఎన్నో చిత్రాలు వేసుకోవడం జరిగిందన్నారు. కనగల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల డ్రాయింగ్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్నేషనల్ లో ఒక గుర్తింపు పొందాలి అనేది నా లక్ష్యమని తెలిపారు.

## బ్యాటరీ షాపులో అగ్ని ప్రమాదం, నాలుగు లక్షల మేర ఆస్తి నష్టం







**ధర్మ ఘంట, జనవరి 25 మోత్కూరు:**

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని భువనగిరి రోడ్డులో ఉన్న మణికంఠ బ్యాటరీ, ఎలక్ట్రికల్ వర్క్ షాపులో ఆదివారం సాయంత్రం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. బ్యాటరీలు, ఎలక్ట్రికల్ పరికరాలు ఉండే ఈ షాపులో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు ఎగసిపడ్డట్లు ప్రాథమిక విచారణలో తెలిసింది. షాపు యజమాని ఏనుగు లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, గత ఎనిమిదేళ్లుగా ఈ షాపును నిర్వహిస్తున్నారని, ఇలాంటి ఘటన మొదటిసారి ఎదురయ్యిందని తెలిపారు. సోమవారం దుకాణం మూసి ఉండగా లోపలి నుంచి దట్టమైన పొగలు బయటకు రావడం గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. బ్యాటరీలు కారణంగా మంటలు వేగంగా వ్యాపించే అవకాశం ఉండటం వల్ల ఫైర్ సిబ్బంది సుమారు అరగంట శ్రమించి షట్టర్లను ఓపెన్ చేసి, మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో షాపులో ఉన్న బ్యాటరీలు, వైర్లు, రిపేర్లకు సంబంధించిన పరికరాలు పూర్తిగా దగ్ధమై సుమారు నాలుగు లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం సంభవించి ఉండొచ్చని ఫైర్ అధికారులు భావిస్తున్నారు. అయితే పూర్తి స్థాయి కారణాలు వెలుగు చూడాల్సి ఉంది. ఈ ఘటనతో వాణిజ్య ప్రాంతంలో కొంతసేపు ఆందోళన నెలకొంది. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా షాపుల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులు, స్థానికులు అభిప్రాయపడుతున్నారు.


## హై బీమ్ వెలుగులతో పెరుగుతున్న 'బ్లైండ్ స్పాట్'మరణాలు



**ధర్మ ఘంట, జనవరి 25 మోత్కూరు:**

రాత్రి వేళల్లో రహదారి ప్రయాణం అంటేనే సాధారణ ప్రజలు వణికిపోతున్నారు. వాహనాలకు అమర్చుకుంటున్న విపరీతమైన కాంతి కలిగిన ఎల్ఈడీ హై బీమ్ లైట్లు అమాయక ప్రయాణికుల పాలిట శాపంగా మారుతున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారుల కళ్లను మిరమిట్లు గొలుపుతూ, వారిని ప్రమాదాల బారిన పడేలా చేస్తున్నాయి. ఆధునికత పేరుతో వాహన తయారీ సంస్థలు, అలంకరణ పేరుతో మరికొందరు వాడుతున్న ఈ తెల్లని వెలుగులు ఎదురుగా వచ్చే వారి పాలిట మృత్యుపాశాలుగా మారుతున్నాయి. ఘోర ప్రమాదాలకు జరిగేందుకు కారణమవుతున్నాయి. కార్లు, లారీలకు ఆర్ టి సి బస్సులకు అమర్చే హాయ్ ఓల్డ్ ఏజ్ లైట్లు వెలుతురు నేరుగా కంటి రెటీనాపై పడటంతో వాహనదారులు సుమారు 3 నుండి 5 సెకన్ల పాటు ఏమీ చూడలేని స్థితికి చేరుకుంటున్నారు. దీనినే వైద్య పరిభాషలో 'టెంపరరీ బ్లైండ్‌నెస్'గా పేర్కొంటారు. ఈ స్వల్ప కాలంలోనే రహదారిపై ఏర్పడే 'బ్లైండ్ స్పాట్' కారణంగా రోడ్డుపై ఉన్న గుంతలు, మలుపులు, చివరికి ఎదురుగా వచ్చే వాహనాలు కూడా కనిపించక వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. సెకను కాలంలోనే ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా, ఈ 'ఎల్ఈడి కిరణాల'పై ఎటువంటి నియంత్రణ లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. రహదారి భద్రతా నిబంధనల ప్రకారం పట్టణ ప్రాంతాల్లో మరియు ఎదురుగా వాహనాలు వస్తున్నప్పుడు కచ్చితంగా లో బీమ్ వాడాలనే నిబంధన ఉన్నా, దానిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. చాలామంది వాహనదారులు కంపెనీ ఇచ్చే సాధారణ లైట్లను తొలగించి, మార్కెట్లో లభించే ఎల్ఈడీ బార్లను, హై ఫోకస్ లైట్లను అదనంగా అమర్చుకుంటున్నారు. ఇవి ఎదురుగా వచ్చే వారికి ప్రాణసంకటంగా పరిణమిస్తున్నాయి. విచారకరమైన విషయం ఏమిటంటే, ఈ అడ్డగోలు లైట్ల వాడకంపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ పూర్తిగా వదిలేశారు. ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్లు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాల తనిఖీపై చూపే శ్రద్ధలో పదో వంతు కూడా ఈ ప్రాణాంతక లైట్లపై చూపడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాత్రి వేళల్లో రోడ్లపై కాంతి తీవ్రతను కొలిచే 'లక్స్ మీటర్లు' తనిఖీ వ్యవస్థలో భాగం కావాల్సి ఉన్నా, అవి కేవలం రికార్డులకే పరిమితమవుతున్నాయి. తనిఖీల సమయంలో అదనపు లైట్లు ఉన్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవడంలో, ఆ లైట్లను అక్కడికక్కడే తొలగించడంలో అధికారులు చూపుతున్న నిర్లక్ష్యం సామాన్యుల ప్రాణాలకు ముప్పుగా మారింది. కేవలం జరిమానాలతో ఈ సమస్య పరిష్కారం కాదని, క్షేత్రస్థాయిలో కఠినమైన చర్యలు అవసరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించే వాహనదారుల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు, విడిభాగాల మార్కెట్లో లభించే అనధికారిక ఎల్ఈడీ బల్బుల అమ్మకాలను కూడా నియంత్రించాల్సి ఉంది. అలాగే హైవేలపై డివైడర్ల మధ్య మొక్కలు పెంచడం, యాంటీ గ్లేర్ స్క్రీన్లను ఏర్పాటు చేయడం వంటి చర్యల ద్వారా ఎదురుగా వచ్చే కాంతి తీవ్రతను తగ్గించవచ్చు. రహదారి భద్రత అనేది వ్యవస్థలతో పాటు వ్యక్తిగత బాధ్యత కూడా. మన వాహనం నుంచి వచ్చే అతి కాంతి మరొకరి ఇంటి దీపాన్ని ఆర్పేయకూడదనే కనీస స్పృహ ప్రతి వాహనదారుడిలో కలగాలి. అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండి, వాహనదారుల్లో చైతన్యం వచ్చినప్పుడే రహదారులపై ఈ 'బ్లైండ్ స్పాట్' మరణాలకు చెక్ పెట్టడం సాధ్యమవుతుంది.


## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి



**ధర్మ ఘంట జనవరి 25,సూర్యాపేట జిల్లా ప్రతినిధి :**

ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూర్యాపేట డీఎంహెచ్ఓగా డాక్టర్ పెండెం వెంకటరమణ, ఐఎంఏ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో వినూత్న హాస్పిటల్ లో గుండె సంబంధిత వైద్య సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రస్తుత సమాజంలో చాలామంది బిజీ అయిపోయి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం లేదని అన్నారు. ఫలితంగా తక్కువ వయసులో గుండె జబ్బుల బారిన పడుతున్నారని అన్నారు. గుండెపోటు వస్తే వంద మందిలో 50 మంది హాస్పటల్ కు చేరుకునే లోపే చనిపోతున్నారని అన్నారు. ఎక్కడో హైదరాబాద్, విజయవాడ, ఖమ్మం వంటి మహా నగరాలకు వెళ్లకుండా మన సూర్యాపేటలో వినూత్న హాస్పిటల్ లో గుండెకు సంబంధించిన చికిత్సలను అందించడం అభినందనీయమని అన్నారు. సూర్యాపేట ను ఆరోగ్యవంతమైన సూర్యాపేట గా మార్చాలని అన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ట్రస్ట్ ప్రెసిడెంట్ ఆనంద్ ధండ్గే, సెక్రటరీ ఎల్ రమేష్, డాక్టర్ ఉదయ్, డాక్టర్ మీలా సందీప్, డాక్టర్ వరప్రసాద్, మేనేజ్మెంట్ మల్లారెడ్డి, కమలాకర్, రాజు, వేణుమాధవ్, నగేష్, మధుకర్, నవీన్, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ఆర్టిస్టులు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి




**ధర్మ ఘంట జనవరి 25,సూర్యాపేట జిల్లా ప్రతినిధి :**

ఆర్టిస్టులు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవడంతో పాటు సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు శనగాని రాంబాబుగౌడ్, సీనియర్ ఆర్టిస్టులు ఖదీర్, మన్సూర్, వాసులు అన్నారు. ఆదివారం స్థానిక ఎంజడ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సూర్యాపేట పట్టణ ఆర్టిస్టు అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆర్టిస్ట్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా గోవర్ధన్ ఆర్ట్స్, ఉపాధ్యక్షులుగా నవ్య ఆర్ట్, భాను ఆర్ట్స్, శేఖర్ ఆర్ట్స్, హమ్మద్ ఆర్ట్స్, ప్రధాన కార్యదర్శిగా భవాని ఆర్ట్స్, ప్రచార కార్యదర్శిగా ఉప్పి ఆర్ట్స్, నరేష్ ఆర్ట్స్, కోశాధికారిగా మనో ఆర్ట్స్, సంయుక్త కార్యదర్శిగా అనీష్ ఆర్ట్స్, కార్యవర్గ సభ్యులుగా జయక్రిష్ణ, రవి, హరి, ప్రసాద్, శ్రీను, నందు, నజీర్, బాలాజీలు ప్రమాణస్వీకారం చేశారు. అంతకు ముందు ఇటీవల మరణించిన ఆర్టిస్టులకు నివాళులర్పించారు. సత్యం ఆర్ట్స్, పవన్ ఆర్ట్స్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు సాజిత్ ఖాన్, మద్ది శ్రీనివాస్, మధు, సీనియర్ ఆర్టిస్టులు వాసు, రాజా, రాజు, చైతన్య, పవన్, బారిశెట్టి శ్రీను, చిన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో స్వామివారిని దర్శించుకున్న మంత్రి పొన్నం..



**ధర్మఘంట, జనవరి 25,కరీంనగర్**

మార్కెట్ రోడ్డు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆదివారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి ప్రత్యేక పూజల్లో మంత్రి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సూర్యప్రభ వాహనంలో స్వామివారు విహరించగా ఈ వేడుకల్లో మంత్రి, సుడా చైర్మన్ పాల్గొన్నారు. అనంతరం మంత్రికి అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మున్సిపల్ కమిషనర్ ప్రపుల్



ధర్మఘంట

# భారత గణతంత్రం యొక్క ఉద్దేశ్యం నెరవేరిందా...?



నేడు జనవరి 2026 గణతంత్ర దినోత్సవం.భారతదేశం తన 77వ,గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోనుంది. 1950లో ఈ రోజున భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భాన్ని జ్ఞాపకం చేసుకుంటూ,దేశవ్యాప్తంగా పరేడ్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు,జాతీయ గీతాలు మారుమోగుతాయి.అయితే,ఈ వేడుకల మధ్య గణతంత్రం యొక్క మూల ఉద్దేశ్యమైన" న్యాయం,స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం" నేటికి నెరవేరిందా? అనే ఒక ముఖ్యమైన ప్రశ్న ఉద్భవిస్తుంది.భారతదేశం గత 76 సంవత్సరాల ప్రయాణాన్ని పరిశీలిస్తే,విజయాలు మరియు సవాళ్లు రెండూ కనిపిస్తాయి. భారత రాజ్యాంగం డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ నాయకత్వంలో రూపొందించబడింది.ఒక వైవిధ్యమైన,పేదరికంతో కూడిన దేశానికి ప్రజాస్వామ్య పాలన, సమానత్వం మరియు సామాజిక-ఆర్థిక న్యాయాన్ని వాగ్దానం చేసింది.1949లో అంబేడ్కర్ మాట్లాడుతూ... "సామాజిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం ఎక్కువ కాలం నిలబడదు" అని హెచ్చరించారు. భారతదేశం మొదటి నుంచి సార్వత్రిక వయోజన ఓటు హక్కును అమలు చేసింది.ఇది పోస్ట్-కాలనీ దేశాలలో అసమానమైనది.

గణతంత్ర విజయాలు ప్రగతి మరియు స్థిరత్వం

భారతదేశం తన గణతంత్ర ప్రయాణంలో అనేక మైలురాళ్లను సాధించింది. 1991లో ఆర్థిక సంస్కరణల తర్వాత, భారతదేశం ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారింది.తీవ్ర పేదరికం 1990లలో 45% నుంచి 10% కంటే తక్కువకు తగ్గింది.అక్షరాస్యత రేటు 77% పైగా పెరిగింది.ఆయుర్దాయం రెట్టింపు అయింది మరియు విస్తృత మధ్యతరగతి ఏర్పడింది.ఆధార్ మరియు డిజిటల్ చెల్లింపుల వంటి డిజిటల్ మౌలిక సదుపాయాలు సేవల డెలివరీని మెరుగుపరిచాయి.ప్రజాస్వామ్య సంస్థలు,ఎన్నికల కమిషన్, స్వతంత్ర న్యాయవ్యవస్థ, పార్లమెంట్ బలమైనవిగా నిలిచాయి.ఎన్నికలలో అధిక భాగస్వామ్యం,అనుకూల చర్యల ద్వారా అణగారిన వర్గాల ప్రాతినిధ్యం పెరిగింది.ప్రపంచ స్థాయిలో భారతదేశం గ్లోబల్ సౌత్ గొంతుకగా ఉద్భవిస్తోంది.

గణతంత్ర సవాళ్లు అసమానతలు మరియు ఒత్తిళ్లు

గణతంత్ర విజయాల మధ్య సవాళ్లు కూడా ఉన్నాయి.ఆర్థిక ప్రగతి ఉన్నప్పటికీ,సంపద ఏకాగ్రత పెరుగుతోంది.నిత్యం అసమానతలు కొనసాగుతున్నాయి.రాజకీయ ధ్రువీకరణ,సివిల్ లిబర్టీల హరణం,ఫెడరలిజంపై ఒత్తిడి వంటివి ప్రజాస్వామ్య తనిఖీలను ప్రశ్నిస్తున్నాయి. అంబేడ్కర్ హెచ్చరించినట్లుగా కుల,మత,లింగ ఆధారిత అసమానతలు సామాజిక ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నాయి.1975 ఎమర్జెన్సీ తర్వాత హక్కుల పునరుద్ధరణ వంటి స్వయం- సరిదిద్దుకోలు ద్వారా భారతదేశం తన రిపబ్లిక్‌ను రక్షించుకుంది.కానీ,ప్రస్తుత కాలంలో పాపులిజం మరియు సంస్థాగత అవిశ్వాసం వంటి సమస్యలు ఉన్నాయి.నిరంతర ప్రయాణంగా సాగుతున్న గణతంత్ర దినోత్సవం కేవలం వేడుక కాదు,ఆత్మపరిశీలన సమయం.భారతదేశం తన రాజ్యాంగ ఆదర్శాల వైపు ప్రగతి సాధించింది కానీ,పూర్తిగా నెరవేరలేదు.నిరంతరం మన దేశం గణతంత్రం విజయాలను జరుపుకుంటూ,సవాళ్లను ఎదుర్కోవాలి.ఈ 77వ గణతంత్ర దినోత్సవం మనందరినీ మరింత సమానమైన,న్యాయమైన భారతదేశాన్ని నిర్మించడానికి ప్రేరేపించాలి.

**గంట సోమన్న,సీనియర్ జర్నలిస్ట్.**


## అవినీతికి అడ్డుకట్ట పడుతుందనే 'విబిజి రాంజీ' చట్టంపై కాంగ్రెస్ అక్కసు

## బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు

**బస్వా లక్ష్మీనరసయ్య.**

**ధర్మఘంట, జనవరి 25 :**

రాజన్న సిరిసిల్ల, "నూతన వి బి జి రాంజీ చట్టంతో కాంగ్రెస్ పాలకుల కమీషన్ల దందాకు కేంద్రం చెక్ పెట్టిందని.. అందుకే విబిజి రాంజీ చట్టంపై ఆ పార్టీ నేతలు విషం గక్కుతున్నారు" అని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బసవపురం లక్ష్మీనరసయ్య నిప్పులు చెరిగారు. సిరిసిల్లలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో నూతన చట్టం పైనిర్వహించిన కార్యశాల కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన కాంగ్రెస్ వైఖరిని ఎండగట్టారు. డిజిటల్ హాజరు, జియో ట్యాగింగ్‌తో కూలీల సొమ్ము నేరుగా వారి ఖాతాల్లోకే చేరుతోందని మధ్యలో నొక్కేయడానికి వీల్లేకపోవడంతోనే కాంగ్రెస్ ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ 'దివాలాకోరు' రాజకీయాలు చేస్తోందని, పనిదినాలను 125 రోజులకు పెంచడమే కాకుండా, పని కల్పించలేకపోతే నష్టపరిహారం చెల్లించాలనే నిబంధన కూలీలకు వరప్రదయనిగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు.80% అదనపు బడ్జెట్‌తో గ్రామాల రూపురేఖలు మార్చేందుకు మోదీ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని గ్రామాల్లో గిడ్డంగులు, రోడ్లు, ఆసుపత్రుల నిర్మాణంతో గ్రామాలు వికసించడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదా? అని ఆయన ప్రశ్నించారు. రఫేల్ నుంచి రామమందిరం వరకు దేశానికి ఏ మంచి జరిగినా అడ్డుకోవడమే అజెండాగా పెట్టుకున్న ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, నేడు ప్రజల దృష్టిలో 'యాంటీ నేషనల్ కాంగ్రెస్'గా ముద్ర పడిందని ధ్వజమెత్తారు.వ్యవసాయ పని దినాల్లో 60 రోజుల పాటు పనులకు విరామం కల్పించడం తో అటు కూలీలకు అదనంగా వ్యవసాయ పనులు చేసుకునే అవకాశం కలగడం తో పాటు రైతులకు కూలీల లభ్యత పెరుగుతుందని ఆయన వివరించారు.పని ప్రదేశాల్లోనే 'విబిజి రాంజీ' చట్టం గొప్పతనాన్ని కూలీలకు వివరించి, కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని, మండల జిల్లా కేంద్రాల్లో వివిధ వర్గాల ప్రజలతో సభలు సమావేశాలు నిర్వహించాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి శంకర్, మట్ట వెంకటేశ్వర రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి పల్లి గోపాల్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షురాలు, లక్ష్మి అన్నాడి జలపతి రెడ్డి బిజెపి మండల అధ్యక్షులు మరియు కిసాన్ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు



## 30వ డివిజన్ లో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం



శిబిరాన్ని ప్రారంభించిన ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్

**ధర్మఘంట జనవరి 25:**కరీంనగర్ నగరంలోని 30వ డివిజన్ ఖాన్ పుర, కిసాన్ నగర్, గాంధీ రోడ్ ప్రజల సౌకర్యార్థం, శ్రీసాయి లైఫ్ లైన్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ చిట్టుమల్ల ప్రదీప్ కుమార్ సౌజన్యంతో 30వ డివిజన్ ఎంఐఎం కార్పొరేటర్ అభ్యర్థి కొమ్ముల రామేశ్వరీ ఆధ్వర్యంలో మదర్సా ఫైజుల్ ఖురాన్ లో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ప్రారంభించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ డివిజన్ వాసులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దాదాపు ఈ వైద్య శిబిరంలో 1000మందికి పైగా బిపి, షుగర్, హార్ట్, వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. రాబోయే రోజుల్లో కొమ్ముల రామేశ్వరిని కార్పొరేటర్ గా గెలిపిస్తే.. డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండి మరింత మెరుగైన సేవలు అందిస్తారాని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ కు, సాజిద్, గాలి రాజు, గాలి ప్రశాంత్, గాలి వెంకటేష్ తో.. పాటు మాజీ కార్పొరేటర్ అరిఫ్ అహ్మద్, సలీం, ఖాజా మజారోద్దీన్ తదితర డివిజన్ పెద్దలు ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైఫ్ లైన్ హాస్పిటల్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ఆకాంక్ష, సూపర్వైజర్ రాజు, ఎంఐఎం నాయకులు కొమ్ముల కరుణాకర్, బెజ్జంకి సుధాకర్, అజయ్, హరీష్, వెంకటస్వామి, ప్రభాకర్, అంజయ్య, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా 'వార్షిక డీ-మొబిలైజేషన్ పరేడ్'






**ముఖ్య అతిథిగా హాజరైన సిపి గౌష్ ఆలం.**

**ధర్మఘంట, జనవరి 25,కరీంనగర్ :**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించిన వార్షిక డీ-మొబిలైజేషన్ పరేడ్ కార్యక్రమం ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరై, సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించి పరేడ్‌ను పర్యవేక్షించారు. అనంతరం పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి పోలీసు కమిషనర్ ప్రసంగిస్తూ ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ అన్యువల్ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా సిబ్బందికి వృత్తిపరమైన శిక్షణను పునరుద్ధరించడం జరుగుతుందని తెలిపారు. బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ పూర్తయిన తర్వాత, ఇలాంటి వార్షిక శిక్షణా తరగతులు పోలీసుల్లో మరింత నైపుణ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని, దీనివల్ల ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. గత నాలుగు వారాలుగా జరిగిన ఈ శిక్షణా కాలంలో సిబ్బందికి క్షేత్రస్థాయి విధులకు సంబంధించిన పలు కీలక అంశాలపై తర్ఫీదు ఇచ్చారన్నారు. వివిధ రకాల తుపాకుల వినియోగం మరియు మెయింటెనెన్స్‌పై ప్రత్యేక శిక్షణ, ఖైదీలను కోర్టులకు లేదా ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లే సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాలు, భద్రతా గార్డుగా మరియు పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్ గా నిర్వహించాల్సిన బాధ్యతలు, అత్యవసర సమయాల్లో గురి తప్పకుండా ఫైరింగ్ చేసే విధానంపై ప్రాక్టికల్ శిక్షణ అందించమన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అధికారులు మరియు సిబ్బందిని సిపి ప్రత్యేకంగా అభినందించారు. క్రమశిక్షణతో కూడిన ఇటువంటి శిక్షణలు పోలీసు వ్యవస్థ పటిష్టతకు దోహదపడతాయని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఆర్.ఐ. పరిపాలన రజినీకాంత్ కమిషనరేట్ పరిధిలోని పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు మన హక్కు నిర్భయంగా వినియోగించుకోవాలి

**నాంపల్లిలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం తహసీల్దార్ దేవాసింగ్**






**ధర్మఘంట: జనవరి 25: నాంపల్లి**

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం (ఖ+దీ‌ఎ) విద్యార్థినిలు భారీ ర్యాలీ నిర్వహించి, ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మండల కేంద్రంలో విద్యార్థులు మానవహారంగా ఏర్పడి జాతీయ ఓటర్ల దినోత్సవ నినాదాలు చేశారు ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాంపల్లి తహసీల్దార్ దేవాసింగ్ విద్యార్థులచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమని కొనియాడారు. జాతి, కులం, మతం, వర్గం లేదా భాషా పరమైన ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లోనూ పౌరులు నిర్భయంగా ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటు అనేది కేవలం హక్కు మాత్రమే కాదని, అది ప్రతి పౌరుడి బాధ్యత అని తహసీల్దార్ గుర్తుచేశారు.ప్రజాస్వామ్య పరిరక్షణ: రాజ్యాంగం కల్పించిన ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవడం ద్వారానే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ విద్యార్థినిలు, ఉపాధ్యాయ బృందం, రెవెన్యూ సిబ్బంది మరియు స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ కమిషనర్‌కు ప్రత్యేక పురస్కారం




జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక విజయవంతంగా నిర్వహించినందుకు గవర్నర్ చేతుల మీదుగా ప్రదానం

జాతీయ ఓటర్ల దినోత్సవంలో

జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో డ్రోన్ సర్వైలెన్స్ సాంకేతికత వినూత్న వినియోగాన్ని ప్రత్యేకంగా ప్రశంసించిన గవర్నర్

**ధర్మఘంట. హైదరాబాద్, జనవరి 25, 2026:**

రవీంద్ర భారతి ఆడిటోరియంలో నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల సందర్భంగా, జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికను విజయవంతంగా, శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించినందుకు గాను, జీహెచ్ఎంసీ కమిషనర్ , హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్‌కు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రత్యేక పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్, జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో డ్రోన్ సర్వైలెన్స్ సాంకేతికతను వినూత్నంగా వినియోగించిన తీరును ప్రత్యేకంగా ప్రశంసించారు. ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించడంలో, భద్రతను మరింత పటిష్టం చేయడంలో ఈ సాంకేతికత కీలక పాత్ర పోషించిందని తెలిపారు. హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్ నాయకత్వంలో జిల్లా ఎన్నికల యంత్రాంగం చేపట్టిన ముందస్తు చర్యలను గవర్నర్ అభినందించారు. వీటి వల్ల పోలింగ్ ప్రక్రియ సజావుగా, భద్రంగా మరియు సమర్థవంతంగా నిర్వహించగలిగారని పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ నేతృత్వంలో జిల్లా ఎన్నికల బృందం చూపిన అద్భుత సమన్వయం, అంకితభావం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడంతో పాటు ఓటర్ల విశ్వాసాన్ని పెంపొందించిందని గవర్నర్ కొనియాడారు.

## కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు విశిష్ట గౌరవం.




ఎన్నికల నిర్వహణలో ఉత్తమ కృషికి రాష్ట్ర స్థాయి అవార్డు.

**ధర్మఘంట, జనవరి 25,కరీంనగర్ :**

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి వేడుకల్లో కరీంనగర్ జిల్లాకు మరో విశిష్ట గౌరవం దక్కింది. ఎన్నికల నిర్వహణలో, వినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలు, శిక్షణ, సామర్థ్యాభివృద్ధి రంగంలో చేసిన ఉత్తమ కృషికి గాను కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు.హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఈ అవార్డును కలెక్టర్ స్వీకరించారు. కలెక్టర్ దిశా నిర్దేశంలో ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర వహించే ఎన్నికల అధికారులు, సహాయక అధికారులు, పోలింగ్ సిబ్బంది, పరిశీలకులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.ఎన్నికల నిబంధనలు, విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించడం, సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరచడం, పారదర్శకతతో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టడం ఈ అవార్డుకు ప్రధాన కారణంగా నిలిచాయి.అలాగే, వినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజాస్వామ్యంపై ప్రజల్లో నమ్మకం పెంపొందించడంలో జిల్లా ఎన్నికల యంత్రాంగం విశేషంగా కృషి చేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, "జిల్లా యంత్రాంగం, ఎన్నికల అధికారులు, సిబ్బంది అందరి సమష్టి కృషి వల్లే ఈ అవార్డు సాధ్యమైంది" అని తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన ప్రతి ఒక్క అధికారికి అభినందనలు తెలిపారు. ఈ అవార్డు జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, సుశిక్షిత సిబ్బందితో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించగల సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోందని అధికారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# సింగరేణి లో రాజకీయ జోక్యం లేకుండా చూడాలి.

**కొత్త గనులు సింగరేణికి ఇవ్వాలి.**
**రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణికి రావలసిన 47 వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే ఇప్పించాలి.**
**కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రికి వినతి పత్రం ఇచ్చిన గుర్తింపు సంఘం ఏఐటీయూసీ.**






**ధర్మఘంట, జనవరి, 25 రామగుండం :** సింగరేణి కి కొత్త గనులు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణి కి రావాల్సిన 47 వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే ఇప్పించాలని కోరుతూ ఆదివారం కొత్తగూడెం పర్యటనకు వచ్చిన కేంద్ర బొగ్గు గని శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి కి గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సింగరేణి గుర్తింపు సంఘం, ప్రాతినిధ్యం సంఘం ప్రతినిధులు మరియు అధికారులతో ఇంటరాక్షన్ విత్ యూనియన్స్ అండ్ మేనేజ్మెంట్ అనే కార్యక్రమం ఏర్పాటు సందర్భంగా ఏఐటీయూసీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ రాజకుమార్ అనేకమైనటువంటి సమస్యలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి వివరించడం జరిగింది . ఇందులో భాగంగా సింగరేణిలో కొత్త మైన్స్ రాకపోవడం వల్ల సింగరేణి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, అదేవిధంగా 47 వేల కోట్లు గవర్నమెంట్ నుంచి త్వరగా ఇప్పించాలని కోరారు. ఇంకా కార్మికులు ఇన్కమ్ టాక్స్ సమస్యను ఎదుర్కొంటున్నారని దాని విషయంలో వర్క్ పై ఇన్కమ్ టాక్స్ రియంబర్స్మెంట్ ఇవ్వాలని కోరారు, సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువైపోయిందని దానిని తగ్గించాలని కోరారు. సింగరేణి కి శాశ్వత సి అండ్ ఎండి లేకపోవడం వల్ల ఏ ఒక్క పని కూడా జరగడం లేదని కార్మికులకు ఉపయోగపడేలా ఒక చట్టం సర్క్యులర్ జారీ చేయలేకపోతున్నారని అదేవిధంగా సింగరేణిని కాపాడుకోవాలంటే కొత్త బ్లాక్ లను సింగరేణికే కేటాయించాలని రాజకుమార్ కిషన్ రెడ్డి కి విన్నవించడం జరిగింది. కేంద్రం పరిధిలో ఉన్న కోయగూడెం -3 సత్తుపల్లి -3, పి.కె.ఓ.సి 2 డిప్ సైడ్ బ్లాకు, తాడిచర్ల-2,ఇల్లందు ఎక్సటెన్షన్ ఓసి, మరియు ఒరిస్సాలోని నైనిలో బొగ్గు రవాణా కొరకు రైల్వే సైడింగ్ ఏర్పాటు, సింగరేణి లో రాజకీయ జోక్యం ఉండరాదని, గెలిచిన యూనియన్ లకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఉత్పత్తి, ఉత్పాదకత, గ్రాట్యుటీ 20 లక్షలు, 2016 జూలై నుండి అమలు చేయాలని, అధికారులకు అమలు చేసిన విధంగా గ్రాట్యుటీ 25 లక్షల రూపాయల 2025 అక్టోబర్ నుంచి కార్మికులకు కూడా అమలు చేయాలని, తక్కువ పెన్షన్ ఉన్నవారికి మినిమం 10 వేలు చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు లాంటి అంశాలను కేంద్రమంత్రి దృష్టికి వినతి పత్రం ద్వారా తీసికెళ్లడం జరిగింది.ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు మిర్యాల రంగయ్య, కే.సారయ్య, వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కే.వీరభద్రం, వంగ వెంకట్, రాంగోపాల్, రంగు శ్రీను, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అల్గునూర్ లో బీఆర్ఎస్ కు దక్కా "గోపు" గెలుపు పక్కా

**బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ చల్లా రవీందర్ తో సహా పలువురు నేతలు**
**కాంగ్రెస్ కండువాలు కప్పిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**



**ధర్మఘంట, జనవరి 25,**
కరీంనగర్ పురపాలక సంస్థ పరిధిలోని 8వ డివిజన్ అల్గునూర్ లో బీఆర్ఎస్ పార్టీ కోలుకోలేని దక్కా తగిలింది. ఆ పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్ చల్లా రవీందర్ , నీటి సంఘం మాజీ అధ్యక్షుడు, టెంపుల్ చైర్మన్ కంది అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిందం కిష్టయ్యతోపాటు అనేక మంది గులాబీ నేతలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం అల్గునూర్ చౌరస్తాలో 6వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అల్గునూర్ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం తెగించి కొట్లాడగలిగే సత్తాగల కాంగ్రెస్ పార్టీ డివిజన్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి గెలుపు కోసం బేషరతుగా మద్దతించేందుకే బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు ఈ సందర్భంగా వారు నిర్ద్వంద్వంగా ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలప్పుడు తనను గుండెల్లో పెట్టుకొని గెలిపించిన అల్గునూర్ ప్రజలు గోపు మల్లారెడ్డిని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. తన మాదిరిగానే రాజకీయాల్లో వెన్నంటి ఉంటున్న గోపు మల్లారెడ్డిని కూడా గెలిపించి కాంగ్రెస్ పార్టీని గౌరవించాల న్నారు. అల్గునూరు గ్రామంపైన, ప్రజలపైన తనకు ఎనలేని ప్రేమ ఉందని, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని, పార్టీ నాయకులు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించే విషయంలో ఏ లోటు రానివ్వకుండా చూసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీ పథకాల గురించి, సంక్షేమం,అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. గత ఎన్నికల్లో హామీల మేరకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్లలోపు వాడకందారులకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలు అమలు చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గుర్తు చేశారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించి కార్పొరేషన్ ఎన్నికల్లో గోపు మల్లారెడ్డిని గెలిపించి ఆదరించాలని ఆయన కోరారు. గోపు మల్లారెడ్డి ఎప్పుడూ తన స్వార్థప్రయోజనాల కోసం కాకుండా ప్రజలహితం, గ్రామాభివృద్ధికి తపన పడుతుంటాడని, ఇందు కోసం పట్టుదలతో పనులు సాధించుకోగలుగుతాడని, పనుల సాధనలో గోపు మల్లారెడ్డి జగమొండిగా వ్యవహరిస్తారని ఆయన పేర్కొన్నారు.దసుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే నిరంతరం ఆరాటపడే గోపు మల్లారెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ప్రజలపైనే ఉందన్నారు. గోపు మల్లారెడ్డితో చాలా ఏళ్లుగా అనుబంధం ఉందని, ఎప్పుడూ తన కోసం కాకుండా ప్రజల కోసం గ్రామాభివృద్ధి కోసం పాటుపడుతుంటాడని పేర్కొన్నారు. ప్రజల కోసం పాటుపడే వ్యక్తిని గెలిపించుకుంటే సమస్యలు తీరుతాయన్నారు. గ్రామాభివృద్ధి కోసం తన వద్దకు గోపు మల్లారెడ్డి పలుమార్లు వచ్చారని, ఇప్పటికే 50 లక్షలకు పైగా సుడా నుంచి నిధులు మంజూరు చేసినట్టు చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి చెప్పారు. ప్రజల ఆప్యాయత, కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకుల అభిప్రాయాల మేరకు గోపు మల్లారెడ్డి గెలుపు ఖాయమైందని ఆయన పేర్కొన్నారు. 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి మాట్లాడుతూ అల్గునూరు ను మరింత అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే కార్పొరేషన్ ఎన్నికల్లో బరిలో దిగుతున్నట్టు చెప్పారు. తాను ఎప్పుడూ సొంత పనుల కోసం పాకులాడలేదని, గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతూనే ఉన్నానన్నారు. కార్పొరేటర్ గా గెలిపిస్తే మరింత అభివృద్ధిని చేసి చూపిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ నాయకులు, ఆ పార్టీకి చెందిన కుల సంఘాల నాయకులు జాప రాఘవరెడ్డి, రవీందర్ రెడ్డి, పడాల రమేశ్ గౌడ్, చిందం మల్లేశం,ప్రశాంత్ గౌడ్, జాప లక్ష్మారెడ్డి, జాప వెంకట మల్లారెడ్డి, గోపు అనిల్ రెడ్డి, ఎండీ నిరాజ్, చిల్ల రాములు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్లూ బెల్స్ పాఠశాలలో యూలో టెక్కీ రోబోటిక్స్ మరియు స్కిల్ దర్బార్ ప్రాజెక్టుల ప్రదర్శన







**ధర్మఘంట, జనవరి 25,**
కరీంనగర్ జిల్లా హనుమాన్ నగర్‌లోని బ్లూ బెల్స్ పాఠశాలలో ఆదివారం యూలో టెక్కీ, రోబోటిక్స్ మరియు స్కిల్ దర్బార్ ప్రాజెక్టుల ప్రదర్శన అత్యంత విజయవంతంగా నిర్వహించ బడింది. గత రెండు విద్యా సంవత్సరాలుగా కంప్యూటర్ సబ్జెక్టులో భాగంగా కంప్యూటర్ సైన్స్‌ను పాఠ్యాంశంగా చేర్చి, విద్యార్థులకు రోబోటిక్స్ మరియు కోడింగ్ ప్రోగ్రామ్‌లపై శిక్షణ ఇస్తున్నారు.ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఈ కార్యక్రమం ద్వారా కోడింగ్, రోబోటిక్స్‌పై ప్రాథమిక అవగాహనతో పాటు ప్రాక్టికల్ శిక్షణ అందిస్తున్నారు. ఈరోజు జరిగిన కార్యక్రమం లో దాదాపు 350 మందికి పైగా విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులను ప్రదర్శించారు. రోబోటిక్స్ విభాగంలో రోప్ కార్, లైన్ ఫాలోవర్, ఆబ్జెక్ట్ డిటెక్షన్, సర్వో స్వీప్, మాన్యువల్ బూమ్ బారియర్, ఆటోమేటిక్ నైట్ లాంప్ వంటి ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. కోడింగ్ విభాగంలో పైథాన్, ఝమీ, ఇంటర్నెట్ సేఫ్టీ, ఆటోమేటిక్ రెయిన్ షీల్డ్, క్యాలిక్యులేటర్, ఎర్త్ అరౌండ్ ది సన్, బర్త్‌డే కేక్, ఫ్లాగ్ బుక్ వంటి ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే స్కిల్ దర్బార్‌లో డిజిటల్ స్టోరీ టెల్లింగ్, ఈకో ఫ్రెండ్లీ పేపర్ బ్యాగ్ వంటి ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్వాలిటీ కోఆర్డినేటర్ కె. అశోక్ రెడ్డి , తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ రీజినల్ మేనేజర్ ఫిరోజ్ ఖాన్ , యు లిప్స్ రీజినల్ హెడ్ సుప్రియా , కుడాలి శ్రీనివాస్ , బి. సురేందర్ రెడ్డి , ప్రకాష్ , పద్మజ, అలెగ్జాండర్, షోయబ్, విజయ్, సుప్రియ హాజరయ్యారు.యూలో టెక్కీ ప్రతినిధులు మరియు పాఠశాల ప్రిన్సిపల్ జంగా సునీత మనోహర్ రెడ్డి దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లు, మొబైల్ యాప్ డెవలప్‌మెంట్, కోడింగ్ వంటి నైపుణ్యాలను విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే నేర్చుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ సునీత మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నూతన ఆలోచన శక్తి, సృజనాత్మకత మరియు లిఆవిష్కరణ సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనవిజయంగా నిర్వహించారు.

## మాజీ ఎమ్మెల్యే బొల్లం బేషరతుగా క్షమాపణ చెప్పాలి...

**జిల్లా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్ గౌడ్..**



**ధర్మఘంట కోదాడ జనవరి 25:**
ఉత్తమ్ దంపతులపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని జిల్లా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ పేర్కొన్నారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం సేవలందించిన కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పై వ్యక్తిగతంగా చేసిన వ్యాఖ్యలు రాజకీయాలలో సరికావున్నారు. అభివృద్ధి తమ శ్వాసగా, కోట్ల రూపాయల నిధులతో ఉత్తమ్ పద్మావతి రెడ్డి దంపతులు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తున్నారని అటువంటి వ్యక్తులపై చౌకబారు విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇటువంటి మాటలు రాజకీయాలలోకి రావాలనుకుంటున్న యువతపై చెడు ప్రభావాన్ని చూపిస్తాయి అన్నారు. బహిరంగ సభలో ర్యాలీలలో మాట్లాడేటప్పుడు నియంత్రణతో మాట్లాడాలని హితవు పలికారు.తక్షణమే మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## దామెర గ్రామానికి ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ 81,295 రూపాయల చెక్కును అందజేయడం జరిగింది



**తనవంతుగా పైపులైన్ మార్పిడి కోసం ఆర్థిక సాయం అందజేత**
**ధర్మఘంట :జనవరి 25 :నాంపల్లి**
నల్గొండ జిల్లా నాంపల్లి మండలం దామెర గ్రామంలో సాగర్ నీటి పైపు లైన్ పగిలి నీటి కొరత ఏర్పడడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్న విషయం దామెర గ్రామ సర్పంచ్ దామెర శోభా సహదేవ్ వారికి తెలియజేయడంతో వెంటనే స్పందించి ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ స్పందించి పైపులైన్ మార్పిడి కొంత మేరకు తనవంతుగా 81,295 రూపాయల చెక్కును అందజేశారు గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ వంతు సహాయం అందిస్తానని వారికి భరోసా ఇచ్చారు అదేవిధంగా సర్పంచ్ శోభా సహదేవ్ కి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ ఫౌండేషన్ సభ్యులు తల్లోజు ప్రవీణ్ చారి, పానుగంటి మహేష్ గౌడ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత






**బచ్చనబోయిన నాగేష్**
**ధర్మగంట నాంపల్లి జనవరి 25,**
నల్గొండ జిల్లా నాంపల్లి మండలంలోని నేరళ్లపల్లి గ్రామంలో పొగాకు నగేష్ పూరి గుడిసె విద్యుత్ షాక్ కు గురై పూర్తిగా దగ్ధమైన విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బచ్చనబోయిన నగేష్ సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు 5000 నగదు తక్షణ సాయం కింద అందించడం జరిగింది. కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని అదేవిధంగా అధికారులు స్పందించి వారికి ఆర్థికంగా చేయూతను అందించాలని ఆయన అన్నారు, అనంతరం దామెర గ్రామానికి చెందిన బచ్చనబోయిన మల్లమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందింది ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బచ్చనబోయిన నగేష్ మృతుని కుటుంబ సభ్యులనుపరామర్శించి మనోధైర్యం కల్పించారు అనంతరం కుటుంబ సభ్యులకు 10000 ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దామెర యాదగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీ ఎన్ చారి, బచ్చనబోయిన రవి రమేష్ పూదరి మదార్ బత్తుల వెంకటయ్య కడారి పెద్దులు వార్డు సభ్యులు పూదరి సైదులు దామెర చంటి రాఖీ, పోలే నర్సింహ గడగోని వెంకటేష్ బచ్చనబోయిన నగేష్ నక్క శ్రీను దాసరి ముత్తయ్య అంజయ్యా కడారి సాయిదయ్య చలపతి రెడ్డి అనిల్,ఉఘపల్లీ అంజయ్యా, సురిగి స్వామి మద్ది స్వామి సిపిఐ నాయకులు దామెర రమేశ్ కోరే సాయిలు కడారి శ్రీకాంత్ ఉగ్గపల్లి చంద్రయ్యా కొనిరెడ్డి యాదయ్య యాదవ సంఘం పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.